


న్యూస్-9®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 38 వెల : 4 మంగళవారం 21 జనవరి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

# దావోస్ చేసుకున్న సిఎం రేవంత్ బృందం

## పెట్టుబడులు లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం

హైదరాబాద్,జనవరి20 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం దావోస్ చేసుకుంది. ఆయనవెంట ఐటీశ్శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఐటి సెక్రటరీ జయేశ్ రంజన్ ఇతర ప్రతినిధులు ఉన్నారు. సింగపూర్ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని ఆదివారం రాత్రి దావోస్ పర్యటనకు బయలు దేరింది. దావోస్‌లో నాలుగు రోజుల పాటు జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొంటారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం వేదికగా తెలంగాణకు ఉన్న సానుకూలతలను చాటి చెప్పి పెట్టుబడులను తెచ్చే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి బృందం దావోస్ పర్యటనకు వెళ్లింది. పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యంగా దావోస్ లో రేవంత్ రెడ్డి పర్యటన కొనసాగుతుంది. ప్రపంచ అగ్రశ్రేణి పరిశ్రమలు, సంస్థల అధినేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీకానున్నారు. పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసేందుకు దావోస్ పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది. గత ఏడాది దావోస్ పర్యటన సందర్భంగా రాష్ట్రానికి రూ.40 వేల కోట్ల పెట్టుబడులను ప్రభుత్వం సమీకరించింది. ఈసారి అంతకు



మించి పెట్టుబడులను తేవడమే లక్ష్యంగా తమ పర్యటన కొనసాగుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల అధికారులతో సమీక్షలో వెల్లడించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులతో అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలు పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు హైదరాబాద్ అడ్డాగా మారింది. ఐటీ, ఏఐ, ఫార్మా, తయారీ రంగాలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలతోపాటు ఇటీవల ప్రకటించిన పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి విధానం (క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ)పై ప్రముఖ కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. గత ఏడాది దావోస్ పర్యటనతోపాటు అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. కాగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో మరో భారీ ఐటీ పార్కు ఏర్పాటు కానుంది. రూ.450 కోట్లతో కొత్త ఐటీ పార్కును ఏర్పాటు చేసేందుకు సింగపూర్‌కు చెందిన క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ ముందుకు వచ్చింది. సుమారు 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక సౌకర్యాలతో ఈ ఐటీ పార్కును ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. దావోస్ వేదికగా మంగళవారం నుంచి నాలుగు రోజులపాటు జరిగే 'ప్రపంచ ఆర్థిక ఫోరం' వార్షిక సదస్సులో ఈ బృందం పాల్గొననుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కంపెనీలు ఈ సదస్సుకు హాజరు కానున్న నేపథ్యంలో.. ఆ వేదికపై తెలంగాణలో కంపెనీల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను వివరించి, హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా పరిచయం చేయనున్నారు.

## శబరిమల అయ్యప్పస్వామి

# ఆలయం మూసివేత



**శబరిమల,జనవరి20 :** కేరళలోని శబరిమల అయ్యప్ప ఆలయంలో మండలపూజ, మకర విళక్కు వార్షిక పూజలు వైభవంగా ముగిశాయి. దీంతో సోమవారం ఉదయం ఆలయాన్ని మూసివేసినట్లు ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు అధికారులు వెల్లడించారు. పందలం రాజకుటుంబ ప్రతినిధి త్రికేత్తనాల్ రాజరాజ వర్మ అయ్యప్ప దర్శనం చేసుకున్న తర్వాత సోమవారం ఉదయం 6.30 గంటలకు ఆలయాన్ని మూసివేశామని పేర్కొన్నారు. ఈ సీజన్‌లో 53 లక్షల మందికిపైగా భక్తులు అయ్యప్ప స్వామివారిని దర్శించుకున్నారని తెలిపారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. రెండు నెలల పాటు జరిగే మండల-మకర విళక్కు వార్షిక పూజల కోసం నవంబర్ 15న అయ్యప్ప ఆలయాన్ని పూజారులు తెరిచారు. మండల పూజ అనంతరం డిసెంబర్ 26న గుడిని మూసివేశారు. 41 రోజులపాటు సాగిన పూజల్లో లక్షలాది మంది భక్తులు పాల్గొన్నారు. నాలుగు రోజుల విరామం తర్వాత డిసెంబర్ 30న సాయంత్రం 4 గంటలకు మళ్లీ ఆలయాన్ని తెరిచారు. ఈ సీజన్‌లో అయ్యప్ప ఆలయానికి భక్తులు పోటెత్తారు. రోజుకు లక్షలాది మంది భక్తులు అయ్యప్పను దర్శించుకున్నారు. మొత్తం 53 లక్షల మందికిపైగా భక్తులు అయ్యప్ప దర్శనం చేసుకున్నట్లు టీడీపీ తెలిపింది. సోమవారం ఉదయం 5 గంటలకు ఆలయాన్ని తెరిచి, తూర్పు మండపంలో గణపతి హోమం చేశామని. ఆ తర్వాత మేల్శాంతి అరుణ్ కుమార్ నంబూద్రి అయ్యప్ప విగ్రహానికి విభూతాభిషేకం నిర్వహించి, దానిని రుద్రాక్షలతో అలంకరించారని వెల్లడించారు.

## రాహుల్‌గాంధీకి ఊరట

# క్రిమినల్ కేసు

### విచారణను నిలిపివేసిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ,జనవరి20 :** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి భారీ ఊరట లభించింది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా, బీజేపీపై చేసిన వ్యాఖ్యలకు గానూ దాఖలైన పరువు నష్టం కేసులో ఆయనపై క్రిమినల్ విచారణను సుప్రీంకోర్టు నిలిపివేసింది. 2018 లో బెంగళూరులో జరిగిన విలేకరుల సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై రాహుల్ గాంధీ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. అమిత్ షా ఓ హత్య కేసులో నిందితుడని రాహుల్ ఆరోపించారు.

## దావోస్‌లో ఇద్దరు

# తెలుగు సిఎంల భేటీ



**హైదరాబాద్,జనవరి20:** స్విట్జర్లాండ్ లోని దావోస్ లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్తు కు తెలుగు రాష్ట్రాల నుంచి ఇద్దరు సీఎంలు మంత్రులు హాజరయ్యారు. మంత్రులతో కలిసి దావోస్ పర్యటనకు వెళ్లిన సమయంలో అరుదైన కలయిక జరిగింది. జ్యూరిచ్ చేరుకున్న ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం.. అదే ఎయిర్ పోర్టులో అప్పటికే అక్కడ ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. తెలుగు రాష్ట్రాల ఇద్దరు సీఎంలు, మంత్రులు ఒకే చోట కలిసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. చిత్రలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రులు లోకేష్, శ్రీధర్ బాబు, కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహననాయుడు ఉన్నారు. మంత్రి శ్రీధర్ బాబు భుజంపై చేతులేసి.. షేక్ హ్యాండ్ ఇస్తున్నారు సీఎం చంద్రబాబు. ఉదయం జ్యూరిచ్ ఎయిర్ పోర్టులో వీళ్ల మీటింగ్ జరిగింది.తెలుగు రాష్ట్రాలకు పెట్టుబడులపై లక్ష్యంగా.. తెలంగాణ, ఏపీ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, అధికారుల బృందం దావోస్ లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరైంది.

# కేసీఆర్ పాలనలో హ్యాపీగా కార్మికులు

## మూడుసార్లు జీతాలు పెంచిన దేవుడు కేసీఆర్

**హైదరాబాద్,జనవరి20:** ఈ రాష్ట్రంలో పని చేసే కార్మికుల అభివృద్ధి కోసం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. సఫాయి అన్న.. నీకు సలాం అన్న సీఎం ఈ దేశంలో ఎవరూ లేరు.. కేవలం కేసీఆర్ మాత్రమే అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ హమాలీలు, ఆటో డ్రైవర్ల కోసమే కాదు.. అందరి కోసం పని చేశారు. కార్మి కుల ఇబ్బందులు, చికాకులు పరిష్కరించేందుకు కేసీఆర్ ఎంతో కృషి చేశారు. జీహెచ్ఎంసీలో సఫాయి కార్మికులకు మూడు సార్లు జీతాలు పెంచారు. తెలంగాణ ఏర్పడక ముందు నాటి ప్రభుత్వాలు అంగన్‌వాడీ టీచర్లను గుర్రాలతో తొక్కించారు. కానీ కేసీఆర్



ప్రభుత్వం వారిని పెద్ద మనసుతో ఆశీర్వదించింది. అంగన్‌వాడీల జీతం రూ. 4500 ఉంటే రూ. 13650కు పెంచారు. మినీ అంగన్‌వాడీలకు రూ. 2200 ఉంటే రూ.7800 చేశారు. ఇటీవల హైదరాబాద్ నగరంలో ఆశా వర్కర్ల పట్ల పోలీసుల అసభ్యంగా ప్రవర్తించారు. సీఎం రేవంత్ రెడ్డి మాదిరిగానే పోలీసులు కూడా ప్రవర్తించారు. ఆశావర్కర్లకు జీతాలు రూ. 2500 ఉంటే రూ. 9750 దాకా తీసుకువెళ్లాం. ఉపాధి హామీలో పని చేసే ఫీల్డ్ అసిస్టెంట్లకు కూడా జీతాలు పెంచినం. అన్ని రంగాల్లో పని చేసే కార్మికులను గుండెల్లో పెట్టుకున్నామని కేటీఆర్ తెలిపారు. హోంగార్డుల విషయం బాధాకరం. మొన్న ఒక హోంగార్డు కలిసి కళ్లల్లో నీళ్లు పెట్టుకున్నడు. రూ. 9 వేలు ఉండే జీతాన్ని రూ. 25 వేలు చేసిండు కేసీఆర్.. ఆయన దేవుడు. ఎందుకు ఓడగొట్టారు. ఆయన ఉంటే మాకు ఇంకా లాభం జరిగేది. పోలీసులతో సమానంగా పే స్కేలు వచ్చేది.

# ట్రెయినీ వైద్యురాలిపై హత్యాచారం కేసు

## దోషి సంజయ్ రాయ్‌కి జీవిత ఖైదు



**కోల్‌కతా,జనవరి20:** కోల్‌కతా ఆర్‌జీకర్ మెడికల్ కాలేజీలో ట్రెయినీ వైద్యురాలిపై హత్యాచారం కేసుకు సంబంధించి దోషి సంజయ్ రాయ్ కి కోల్‌కతాలోని సిల్దా కోర్టు జీవిత ఖైదు శిక్ష వేస్తూ తీర్పు నిచ్చింది. ఈ కేసులో ఇప్పటికే విచారణను పూర్తి చేసిన కోల్‌కతాలోని సీల్దా కోర్టు.. గత శనివారం సంజయ్ రాయ్ దోషి అని తేల్చింది. ఈ కేసులో సోమవారం తీర్పును వెలువరిస్తామని చెప్పిన కోర్టు.. తాజాగా అతడికి జీవిత ఖైదు విధిస్తూ తీర్పును ఇచ్చింది. ఇక సంజయ్ రాయ్ కి ఏం శిక్ష విధిస్తారని దేశం మొత్తం తీవ్ర ఉత్కంఠగా ఎదురుచూస్తుండగా.. అతడికి జీవిత ఖైదు విధించారు. మరోవైపు ఇంత దారుణంగా హత్యాచారం చేసిన సంజయ్ రాయ్ కి ఉరిశిక్ష విధించాలనే డిమాండ్లు వెల్లువెత్తాయి. కేసులో తీర్పు ఇవ్వడానికి ముందుగా సీల్దా కోర్టు జడ్జి జస్టిస్ అనిర్బన్ దాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసు అరుదైనది అని తాను భావించడం లేదని.. అందుకే చనిపోయే వరకు జైలు శిక్ష అనుభవించాలని తీర్పును ఇస్తున్నట్లు ప్రకటించారు. ఇదే సమయంలో ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన బాధితురాలి తల్లిదండ్రులకు రూ. 17 లక్షల పరిహారం చెల్లించాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. 2023 ఆగస్ట్ 9వ తేదీ రాత్రి కోల్‌కతాలోని ఆర్జీకర్ హాస్పిటల్ సెమినార్ రూమ్‌లో నిద్రిస్తున్న జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, ఆపై హత్య జరగడం దేశంలో తీవ్ర సంచలనాన్ని రేపింది.

## తెలంగాణలో బీర్ల సరఫరా పునరుద్ధరణ

# ప్రకటన విడుదల చేసిన యూబి సంస్థ



**హైదరాబాద్,జనవరి20:** తెలంగాణలో అతిపెద్ద బీర్ల తయారీ సంస్థ యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ (యూబీఎల్) సంస్థ బీర్ల సరఫరాను పునరుద్ధరించింది. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రభుత్వ హామీతో బీర్ల సరఫరాను పునరుద్ధరిస్తున్నట్లు పేర్కొంది. ధరల పెంపు, బకాయిలపై ప్రభుత్వమే నిర్ణయం తీసుకుంటుందని తెలిపింది.గత రెండేళ్ల నుంచి రూ.702 కోట్ల బకాయిల్ని కార్పొరేషన్ విడుదల చేయకపోవడం, బీరు మూల ధరను సవరించాలని ఎన్నిసార్లు విన్నవించినా ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో బీర్ల సరఫరాను యూబీఎల్ నిలిపివేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో ఆరు బీర్ల తయారీ సంస్థలున్నా మార్కెట్లోకి వచ్చే వాటిలో 75 శాతం వాటా యూబీఎల్‌దే. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడింది. దీంతో మద్యం ధరల పెంపు అంశంపై హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి ఆధ్వర్యంలో ఓ కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ సిఫారసుల మేరకు నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వం హామీ ఇవ్వడంతో యూబీఎల్.. సరఫరాను పునరుద్ధరించింది.

## విద్యార్థి దశ నుంచి రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

# విద్యార్థులకు మంత్రి పొన్నం సూచన

**హైదరాబాద్,జనవరి20 :** రోడ్డు ప్రమాదాల నివారణ విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని విద్యార్థులకు కు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ నాచార ంలోని డీపీఎస్ స్కూల్లో సోమవారం చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ప్రారంభించారు. విద్యార్థులు రోడ్డు భద్రత, ట్రాఫిక్ రూల్స్ నిబంధనలను తెలుసుకునేలాగా ట్రాఫిక్ అవేర్నెస్ చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి హాజరై మంత్రి పొన్నం ప్రభా కర్ ప్రసంగించారు. విద్యార్థి దశలోనే ట్రాఫిక్ రూల్స్‌పై అవగా హన కల్పించేందుకు ట్రాఫిక్ అవేర్నెస్ పార్కులు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. గతంలో రోడ్డు భద్రత అవగాహనపై వారోత్సవాలు ఉండేవని, ఇప్పుడు వాటి స్థానంలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు తీసుకొచ్చామన్నారు. రవాణా శాఖలో కొత్తగా స్క్రాప్ పాలసీ, ఈవీ పాలసీ తీసుకొ చ్చామని పేర్కొన్నారు. విద్యా ర్థులు ట్రాఫిక్ రూల్స్ పాటించి.. మీ తల్లిదం డ్రులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో పొల్యూషన్ కంట్రోల్ చేయడానికి స్క్రాప్ పాలసీ తెచ్చా మని చెప్పారు. రోడ్ సేఫ్టీపై విద్యార్థి దశలోనే ట్రాఫిక్ అవగాహన కల్పించేందుకు పాఠ్య పుస్తకంలో ట్రాఫిక్ అవేర్నెస్‌పై ఒక పాఠం గా చేర్చేందుకు ప్రణా ళికలు చేస్తున్నామని పేర్కొన్నారు. స్కూల్ లో ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ఏర్పాటుకు సహకరించిన డీపీస్ స్కూ ల్ యాజమాన్యానికి ఈ సంద ర్భంగా మంత్రి ధన్యవాదాలు తెలిపారు.



## గవర్నర్ ప్రతిభా పురస్కారాలు

# 2024' ప్రకటన

**హైదరాబాద్,జనవరి20 :** 'గవర్నర్ ప్రతిభా పురస్కారాలు-2024' అవార్డులను తెలంగాణ గవర్నర్ కార్యాలయం ప్రకటించింది. ఈ అవార్డులకు ఎంపికైన 8 మంది జాబితాను వెల్లడించింది. వివిధ రంగాల్లో సేవల ందించిన వ్యక్తులు, సంస్థలకు ఈ అవా ర్డులను ప్రదానం చేస్తారు. ఈ నెల 26న తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ అవార్డులను అందిం చను న్నారు. ఈ మేరకు గవర్నర్ కార్యా ల య ముఖ్య కార్యదర్శి దాన కిశోర్ ప్రక టన విడుదల చేశారు. గణతంత్ర దినో త్సవం సందర్భంగా నాలుగు రం గా లకు చెందిన వారికి ఏటా పుర స్కా రాలు ఇవ్వాలని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నిర్ణయించారు. పర్యా వ రణ పరిరక్షణ, దివ్యాంగుల సం క్షే మ ం, క్రీడలు, సాంస్కృతిక విభాగాల్లో గత ఐదేళ్లుగా ఉత్తమసేవలు అందిస్తున్న వారికి గవర్నర్ ప్రతిభా పురస్కారాలు ఇవ్వనున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల కోసం

# మరో అవకాశం

### నేటి నుంచి గ్రామసభల్లో దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్,జనవరి20 :** కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు మరో అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది రాష్ట్ర ప్రభుత్వం. జనవరి 21 నుంచి జరిగే గ్రామ సభల్లో వీటి కోసం అప్లికేషన్లు స్వీకరించాలని కలెక్టర్లను ఆదేశించారు సీఎస్ శాంతి కుమారి. దీనికి సంబంధించి గైడ్స్ లైన్స్ తో సర్క్యులర్ పంపించారు. గ్రామ సభల్లో కొత్త రేషన్ కార్డులతో పాటు ఇప్పటికే ఉన్న కార్డుల్లో పేర్లు చేర్చడానికి దరఖాస్తులు స్వీకరించాలి. ఒకే కుటుంబం నుంచి వేరే పడ్తున్న కుటుంబాలకు కొత్త కార్డులు ఇచ్చేందుకు అప్లికేషన్లు తీసుకోవాలి.

కుటుంబ పెద్దతో పాటు ఇతర కుటుంబ సభ్యుల వివరాలు, వారి ఆధార్ కార్డులు, కులం, మొబైల్ నంబర్, చిరునామా వంటి వివరాలను తీసుకోవాలని గైడ్ లైన్స్ లో స్పష్టం చేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రుణాలు సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా తమ కాళ్ళ మీద తాము నిలబడేందుకు ప్రయత్నం చేయాలని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ అన్నారు.



**పెద్దపల్లి 20జనవరి రిపోర్టర్ :** సోమవారం స్వశక్తి మహిళలు ఏర్పాటు చేసుకున్న మొబైల్ ఫుడ్ కోర్ట్ ను పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ తో కలిసి సోమవారం సాయంత్రం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక వేత్తలుగా మహిళలు ఎదగడానికి ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలను అందిస్తుందని అన్నారు. రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ , జిల్లా మంత్రివర్యులు శ్రీధర్ బాబు , రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి సహకారంతో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని రామగుండం స్వశక్తి మహిళలు క్యాంటీన్లు , ఇతరత్రా స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించుకోవాలని అన్నారు. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ మెప్మా సహకారంతో రుణాలు పొంది స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించుకొని స్వశక్తి మహిళలు ఆర్థికంగా ఎదగాలని అన్నారు. మొబైల్ ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన 22 వ డివిజన్ క్రషర్ నగర్ కు చెందిన సిరి చందన మహిళా పొదుపు సంఘం ( కల్ప వృక్షం మహిళా సమాఖ్య ) సభ్యురాళ్లను అభిన%శీ%దించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బాల రాజ్ కుమార్ , శంకర్ నాయక్ , నాయకులు పాతపెల్లి ఎల్లయ్య, నగర పాలక సంస్థ ఇ ఇ రామన్ , మెప్మా టి ఎం సి మౌనిక , సి ఓ లు , ఆర్ పిలు , సిరి చందన మహిళా పొదుపు సంఘం సభ్యురాళ్ళు లావణ్య , సంధ్యా రాణి , పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నూనె లతా మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం నేటి నుండి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుంది

**– అంతర్గం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్**



**రామగుండం ప్రతినిధి జనవరి 20 న్యూస్ నైన్ పెద్దపల్లి జిల్లా:** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం కేంద్రంలోని అంతర్గం తాసిల్దార్ తూమ్ రవీందర్ పటేల్ 21వ తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని అంతర్గాం తాసిల్దార్ తుమ్ రవీందర్ పటేల్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి నుండి నిర్వహించనున్న గ్రామ సభల్లో ఇందిరమ్మ గృహాలు,రైతు భరోసా రైతు ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు వీటికి సంబంధించి అర్హులైన లబ్ధిదారుల అర్హులైన ప్రతి ఒక్కరిని ఎంపిక చేయడం జరుగుతుందని, అలాగే ఎవరివైనా రైతు భరోసా,రైతు ఆత్మీయ భరోసా, ఇంద్రమ్మ గృహాలు,రేషన్ కార్డులు, వాటి కోసం దరఖాస్తు చేసుకొని లిస్టులో ఎవరివైనా పేర్లు రాకపోతే మళ్లీ వారు దరఖాస్తు పెట్టుకోవచ్చునని దీనికోసం ప్రజలు ఎవరు కూడా దిగులు చెందవద్దని ఇది నిరంతర ప్రక్రియ అని అంతర్గం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్, అంతర్గా మండల ప్రజాపరిషత్ అధికారి మహమ్మద్ అబ్దుల్ అలీమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్గం తాసిల్దార్ తూమ్ రవీందర్ పటేల్, మండల ప్రజా పరిషత్ అధికారి మహమ్మద్ అబ్దుల్ అలీమ్, అంతర్గా మండల ప్రజా పరిషత్ సూపరిండెంట్ కర్ణాకర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగురైతు రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆకుల రామకృష్ణ ఆధ్వర్యంలో ఈతకోట గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు. పెన్నులు.పెన్సిలు అందజేత



**రావులపాలెం.** ఆకుల ఆధ్వర్యంలో పాఠశాలల విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పెన్సిలు అందజేత సీనియర్ రాజకీయ నాయకులు.ఎన్డియే నేత తెలుగురైతు ప్రధానకార్యదర్శి. కాపు ఉద్యమ నేత ఆకుల రామకృష్ణకు నూతన సంవత్సరం పురస్కరించుకొని వచ్చిన సుమారు ఆరువందల పెన్నులు పుస్తకాలు పెన్సిళ్లను మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో



పాఠశాలలకు పంపించారు ఈతకోట గ్రామానికి చెందిన ఎన్డీఏ కూటమి నాయకులు ఆధ్వర్యంలో సోమవారం నాడు గ్రామంలోని మెయిన్ రోడ్డులో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల. మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలకు పాఠశాలలోని అంగన్వాడీ విద్యార్థులకు .బాబా నగర్లోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో పెద్దలు తెలుగు రైతు మండల అధ్యక్షులు యర్రంశెట్టి నాగేశ్వరరావు (బుజ్జి ).గోపాలపురం నీటి సంఘం మాజీ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్.బీజేపీ కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్ గంగ్రోతు వీరగోవిందరావు.మాజీ ఎంపిటిసి మానే గోవిందు.జెడ్పి పాఠశాల కమిటీ చైర్మన్ పిప్పర రమేష్.జనిపిరెడ్డి వెంకట సురేష్. తోట నాగరాజు. ఆకుల శ్రీను( టీవీ శ్రీను )జనసేన పార్టీ వీర మహిళా. సమాజ సేవకురాలు గంగ్రోతు దుర్గాదేవి.గౌర్రెల నాగరాజు. ఆకుల శివ. మల్లేశ్వరపు శ్రీనివాస్. గంగ్రోతు దుర్గా సురేష్.తదితరులు చేతులు మీదుగా విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాలల హెచ్ ఎమ్ లు కొవ్వూరి కృష్ణారెడ్డి. వర సోమయ్య .పిఈటీ టేకిరామకృష్ణ పెద్దలు మాట్లాడుతూ ఎల్లప్పుడు నిత్యం సమాజ సేవలో కొనసాగుతు పాఠశాలల అభివృద్ధికి తోడ్పాటును అందిస్తు విద్యార్థులకు చేయూత నిచ్చిన పెద్దలు రామకృష్ణను అభినందించారు

## ఐఎన్టియుసి నాయకులు తాళ్లపల్లి నారాయణ గౌడ్ కు సన్మానం



**మంథని / రామగిరి, చేరాలరవీందర్ నేత, జనవరి -20(న్యూస్ 9):** మంథని నియోజకవర్గం రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో అస్సాం సోల్ లో జరిగిన కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కల్చరల్ మీట్ లో జరిగిన కల్చర్ పోటీలో మూడువ బహుమతి గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఐ ఎన్ టి యు సి నాయకులు తాళ్లపల్లి నారాయణ గౌడ్ ను రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న ,రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కండే పోశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ ఎల్లె రామ్మూర్తి, మాజీ ఎంపీటీసీ వనం రామచంద్రరావు,మాజీ సర్పంచ్ ఎరుకల బాబురావు, రాజాపుర్ గ్రామ శాఖ అధ్యక్షులు పుల్లెల కొమరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం జోన్ స్థాయి లాంగ్ టెన్నిస్ పోటీలు ప్రారంభించిన రామగుండం సీపీ ఎం శ్రీనివాస్





**మంథని / రామగుండం, చేరాలరవీందర్, జనవరి -20(న్యూస్ 9):** తెలంగాణ రాష్ట్ర స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీలు కోసం క్రీడాకారుల ఎంపికకై కాళేశ్వరం జోన్ స్థాయి లాంగ్ టెన్నిస్ పోటీలు రామగుండము పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో సోమవారం రోజు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ పోలీస్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గోనాల్సి వుంటుందని, క్రీడల్లో గెలుపు ఓటములు ముఖ్యం కాదని, మీరు క్రీడల్లో ఎంత ప్రతిభ కనబరిచారో అనేది ముఖ్యమని, క్రీడల ద్వారా మీ శారీరక ధారుద్యం పెరగడంతో పాటు, పని ఒత్తిళ్ళను అధిగమించి ఆరోగ్యంగా వుంటారని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఇక్కడ ఉత్తమ ప్రతిభ కనబరిచి కాలేశ్వరం జోన్ తరుపున రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని అక్కడ కూడా కాళేశ్వరం జోన్ కు అత్యధిక పతకాలు సాధించి మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ లు ప్రతాప్, సుందర్ రావు, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, సంపత్, ములుగు ఆర్ఐ సంతోష్, పీజికల్ డైరెక్టర్స్ శ్రీనివాస్, విజయ్ కుమార్, జోన్ పరిధిలోని లాంగ్ టెన్నిస్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన సదస్సు

**ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి హెల్మెట్ ధరించాలి – ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్**



**మంథని / పెద్దపల్లి, చేరాలరవీందర్, జనవరి 20( న్యూస్ 9):**
రోడ్ భద్రత మాసోత్సవల సందర్భంగా రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఆదేశాల మేరకు పెద్దపల్లి లోని మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం చేపట్టారు.
ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ.... వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని, తొందరపాటుతనంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దన్నారు. అతి వేగంతో, అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో నడిపే వారితోపాటు ఎదుటి వారు కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు.విద్యార్థి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పొందే అవకాశం ఉంటుంది. దీని వల్ల ఆ విద్యార్థి పెరిగి పెద్దయిన తరువాత ట్రాఫిక్ నిబంధనలు పాటించినట్లయితే భవిష్యత్లో రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయన్నారు.
ఈ కార్యక్రమంలో ఎస్ ఐ జాహెద్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్,పోలీస్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# విశాఖ ప్లాంట్‌కు ప్రైవేటీకరణ ముప్పు తొలగలేదు

**1144 వేల కోట్ల ప్యాకేజీ పేరుతో కేంద్రం నయవంచన**
**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న ఆరోపణ**

**విశాఖపట్టణం,జనవరి20:** విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్రైవేటీకరణ ముప్పు తొలగలేదని, 11,440 వేల కోట్ల రూపాయల సహాయం అందిస్తున్నట్టు ప్రకటించి కేంద్రం ప్రభుత్వ నయ వంచనకు పాల్పడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న పెర్కోన్నారు. విశాఖ ఉక్కుకు సహాయం పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణకు ప్రాణం పోస్తోందని అగ్రహారం వ్యక్తం చేశారు. నాలుగు నెలలుగా జీతాలు లేక ఉద్యోగులు విలవిల లాడుతున్నా ఒక్క మాట కూడా మాట్లాడని కూటమి నేతలు ఇప్పుడు కేంద్రం నుంచి ప్యాకేజీని తామే సాధించామని సంబరాలు జరుపుకుంటున్నారని తెలిపారు. పెద్ద ప్యాకేజీని అందిస్తున్నట్టు చెబుతున్న కేంద్రం ఈ సొమ్ము వినియోగానికి సవాలక్ష నిబంధనలు పెట్టిందన్నారు. ఈ మేరకు సోమవారం అయిన ఓ ప్రకటన విడుదల చేసారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఊపిరి నిలబడాలంటే ప్యాకేజీలు సరిపోవని అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయడం లేదని ప్రకటించాలన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కి సొంత ఇనుప గనులు కేటాయించాలి సొంత బొగ్గు గనులు ఉండాలి రైల్వే వ్యాగిన్స్ కేటాయించాలి. మూసి వేసిన బ్లాస్ట్ ఫర్నేస్ ని ప్రారంభించాలి. సెప్టెంబర్ నుండి బకాయి పడిన ఉద్యోగుల వేతనాలు చెల్లించాలి. ప్రైవేటు కంపెనీల అప్పులు మాఫీ చేస్తున్నట్లు విశాఖ స్టీల్ అప్పులను మాఫీ చేయాలి. గంగవరం పోర్టులో అదానీ అడ్డంకులు తొలగించాలి. కూటమి ఎంపీల మద్దతుతో ఊపిరి పోసుకున్న మోడీ ప్రభుత్వ ఇకనైనా ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చేయడం అపాలని వెంకన్న డిమాండ్ చేసారు,మేక పోతును బలి ఇచ్చే ముందు దాన్ని ముస్తాబు చేసినట్టే అందువల్ల ఇందులో ఒక్క పైసా కూడా ఉద్యోగుల ఈ ప్యాకేజీ సొమ్ము నుంచి జీతాలు చెల్లించడానికి వీలు లేదన్నారు. కేవలం 0.5 మిలియన్ టన్నుల కెపాసిటీ కలిగిన కర్ణాటకలోని విశ్వేశ్వరయ్య స్టీల్ ఎ÷-లాంట్ కు 15 వేల కోట్ల రూపాయల సహాయాన్ని అందించిన కేంద్ర ప్రభుత్వ దానికి ఎటువంటి షరతులూ విధించ లేదన్నారు. కానీ దానికి పదిహేను రెట్లు విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ పెద్దదని తెలిపారు అంటే 7.3 మిలియన్ టన్నుల కెపాసిటీ వున్న విశాఖ ఉక్కుకు మాత్రం కేవలం 11,440 కోట్ల రూపాయల సహాయం అందిస్తూ సవాలక్ష నిబంధనలు విధించిందని తెలిపారు. పైగా ముడి సరుకులు కొనడానికి కూడా ప్యాకేజీ సొమ్ము వినియోగించరాదని, స్పష్ట మైన ఆదేశాలు ఉన్నాయన్నార్గు,÷శింద్రం అందిస్తున్న ఈ ప్యాకేజీ వెనుక వున్న మతలబును మడత పెట్టి కూటమి నాయకులు ప్రజలను నిలువునా ముంచే యడానికి సిద్ధపడు తుందని అన్నారు. కేవలం విశాఖ ఉక్కును కొనుక్కునే ప్రైవేట్ పార్టీ సౌలభ్యం కోసమే కేంద్రం ఈ ప్యాకేజీ ని ప్రకటించిందన్న విషయం తెలుసుకున్న నాడు తెలుగు ప్రజలు గుండెలు బాదు కోవలసి వస్తుందని అన్నారు. కేంద్రం ప్రకటించిన సాయం కేవలం అంకెల గారడీ తప్ప విశాఖ ఉక్కు రివైవల్ కు ఏ మాత్రం ఉపయోగ పడే అవకాశం లేనే లేదన్నారు.గతంలో ఉక్కు మంత్రిత్వ శాఖ ఇచ్చిన రు.500 కోట్లు ఈక్విటీ, ఆర్థిక శాఖ ఇచ్చిన రు.1,140 కోట్ల రుణాన్ని కలుపుకొని ఇప్పుడు రు.11,440 కోట్ల ప్యాకేజీని కేంద్రం ప్రక టించిందన్నారు. అంటే ఇప్పుడు కేంద్రం ప్రకటించిన ప్యాకేజీ మొత్తంలో గతంలో ఇచ్చిన 1640 కోట్లను కలిపేసిందని తెలిపారు అంటే ఇప్పుడు ఇవ్వనున్నది రూ.9800 కోట్లు మాత్రమే. ఇది కూడా ఇప్పటికిప్పుడు కేంద్రం ఇవ్వదన్నారు మార్చి నెలాఖరు లోపల రు.6,800 కోట్లు మాత్రం విడుదల చేస్తారని, ఇందులో సుమారు రు.5 వేల కోట్లు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలకు గాను చెల్లించడానికే. ఉపయోగించ వలసి ఉంటుందని అన్నారు ఈ విధంగా కేంద్రం ఇప్పుడు,ఇవ్వనున్న రూ.9800 కోట్లలో 2025 డిసెంబరు నాటికి 7,350 కోట్లు రూపాయలు కేవలం బ్యాంకులకే కట్టల్సి ఉంటుందని తెలిపారు. ఇది కాకుండా పాత బాకీల చెల్లింపులు అంటూ రు.1400 కోట్లు టాటా మరో రు.500 కోట్లు వీఆర్ఎస్ కింద చెల్లించి 600 మంది ఉద్యోగుల్ని ఇంటికి -పంపించేయాలని చూస్తుందని తెలిపారు ఈఏడాది చివరకు ఎలాగూ 1200 మంది ఉద్యోగులు పదవీ విరమణ చేయబోతున్నారని తెలిపారు. వారికి రు. 1500 కోట్లు వరకూ చెల్లించాలని అన్నారు. దీంతో దాదాపు 2 వేల మంది ఉద్యోగులు బైయటకు వెళ్లి పోతారని తెలిపారు. మరో 2000 మంది కాంట్రాక్టు కార్మికుల్ని ఈ ఏడాది చివరి కల్లా తొలగించాలని పక్రియ వెంటనే ప్రారంభించాలన్న ఆదేశాలు కూడా కేంద్రం ఇచ్చేసిందన్నారు. ఈమేరకు ఇర్ఛార్జి సీఎండీ సర్సేనా అప్పుడే 2 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు ఉద్వాసన పలకడానికి కసరత్తు ప్రారంభించేసారని అన్నారు. కేంద్రం ప్రకటించిన 11,440 కోట్ల ప్యాకేజీకి ఇవన్నీ షరతులు అన్న విషయాన్ని ప్రజా ప్రతినిధులు గుర్తు పెట్టుకోవాలి. కానీ ఇక్కడి ప్రజా ప్రతినిధులు ప్యాకేజీ సూపర్ అంటూ ప్రజల్ని మోసం చేస్తున్నారని తెలిపారు. ఇక కేంద్రం ప్రకటించిన రు.11,440 కోట్లలో నాలుగు నెలలగా జీతాలు లేకుండా. అలమటిస్తున్న ఉద్యోగులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వడానికి వీలు లేదని హుకుం జారీ అయ్యిందన్నారు అంతే కాదు ముడి సరుకులు కొనడానికి (వర్కింగ్ క్యాపిటల్) కూడా ఈ సొమ్మును వినియోగించడానికి వీలు లేదన్నారు. ప్యాకేజీ సొమ్ము మొత్తం స్జబెర్స్ పాత బకాయిలు తీర్చడానికి, బ్యాంకు బకాయలు కట్టడానికి, వీఆర్ఎస్ చెల్లింపులకు మాత్రమే ఖర్చు చేయాలని తెలిందన్నారు. అయితే మరి వర్కింగ్ కాపిటల్ లేకుండా వచ్చే ఆగష్టు నాటికి విశాఖ ఉక్కు ఎలా నడుస్తాయో కేంద్రంలోని పెద్దలకే తెలియాలి. ముడి సరుకుల కొనుగోలుకు అవసర మయ్యే పర్కింగ్ కాపిటల్క్ ఒక్క రూపాయి కూడా కేటాయించ లేదన్నారు.కావలసిన స్వంత ఘనుల విషయం ప్రస్తావించ లేదన్నారు

# మంథని మున్సిపల్ కార్యాలయం లో సమావేశం

## మున్సిపల్ కమిషనర్ ఎన్ మనోహర్ మున్సిపల్ చైర్మన్ పీ.రమ – సురేష్ రెడ్డి





**మంథని,జనవరి -20(న్యూస్ 9):**
మంథని మున్సిపల్ కౌన్సిల్ పదవీకాలం ముగిస్తున్నందున చైర్ పర్సన్, వైస్ చైర్మన్, సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం కౌన్సిల్ మీటింగ్ నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఈ సమావేశంలో 11, 13 వ వార్డు సంబంధించి ఎం.ఎన్.ఆర్ నగర్ (ముస్కుల నారాయణరెడ్డి నగర్), పోచమ్మ వాడ డబుల్ బెడ్ రూమ్ ఏరియాకి శివ నాగపూరి కాలనీ , 1వ వార్డు పవర్ హౌస్ కాలని ని శ్రీపాద కాలనీగా కొనసాగించుటకు, 1వ వార్డు శ్రీపాద కాలని 10 గుంటల ప్రభుత్వ స్థలంలో 5 గుంటలు బీసీ కమిటీ హాల్, మరొక 5గుంటల లో తాత్కాలిక గోశాల ఏర్పాటు చేయుటకు, ఇతరత అంశాల మీద తీర్మానం చేయడం జరిగింది. ఈ సమావేశంలో చైర్ పర్సన్, కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ....తెలంగాణ ఐటీ శాఖ దుద్దిల్ల శ్రీధర్ బాబు అండ దండలతో మంథని ని ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని తెలిపారు.
మంథని మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమములో భాగంగా తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ అభివృద్ధి పనులద్వారా మంథని మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డు కు రోడ్లు, డ్రైనేజీ ఒక కోటి రూపాయలు 13 వార్డులకు 13.95 కోట్ల రూపాయలు మంజూరి చేయించి ఇప్పటి వరకు 85 శాతం పనులను పూర్తి చేపించడం జరిగిందని తెలిపారు.
మునిసిపల్ ఆఫీస్ నిర్మాణం, డంపింగ్ యార్డ్ యందు సెగ్రిగేషన్ షెడ్, డి.ఆర్.సి.సి. కంపోస్ట్ షెడ్, ఆఫీస్ రూమ్, సెక్యూరిటీ రూమ్, టాయిలెట్స్, వేయింగ్ బ్రిడ్జ్, ఆర్చీల నిర్మాణం కొరకు రూ. 9.20 కోట్లు మంథని పట్టణములో సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయుటకు కొరకు రూ. 6.71 కోట్లువెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం వివిధ వార్డులలో సైడ్ డ్రైనులు మరియు సి.సి. రోడ్ల నిర్మాణము కొరకు రూ. 8.14 కోట్లుమంథని మున్సిపాలిటీ లో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహకారముతో మొత్తం టి యు ఎఫ్ ఐ డి సి నిధుల ద్వారా 38.00 కోట్ల రూపాయలు మంజూరి చేయించడం జరిగింది.నూతన హంగులతో బస్టాండ్ విస్తరణ కొరకు 95 లక్షలు మంథని గోదావరి నది వంతెన నిర్మాణం కొరకు 135 కోట్ల రూపాయలు మంజూరి చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పెండ్రి రమ – సురేష్ రెడ్డి, వైస్‌చైర్మన్ శ్రీపతి బానయ్య, వార్డు కౌన్సిలర్లు గుండా విజయలక్ష్మి-పాపారావు, కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర -శంకర్, గర్రెపల్లి సత్యనారాయణ, కొట్టే పద్మ-రమేష్, చొప్పకట్ల హనుమంతరావు, వీకే. రవి, వేములక్ష్మి-సమ్మయ్య పాల్గొన్నారు.

## స్పృహతప్పిన వృద్ధురాలిని కాపాడిన

# పోలీసులు



### - కానిస్టేబుల్ కు ఏఆర్ అదనపు డీసీపీ అభినందన





**సిద్దిపేట, జనవరి 20 :**

కొమురవెల్లిలోని తోట బావి సమీపంలోని చిన్న పట్నం వద్ద ఓ వృద్ధురాలు స్పృహతప్పి పడిపోయింది. వెంటనే అప్రమత్తమైన ఏఆర్ కానిస్టేబుల్ రజినీకాంత్ ఆమెను బయటకు తీసుకువచ్చి మెడికల్ సిబ్బందిని పిలిచి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం క్షేమంగా ఆమెను అక్కడ నుంచి పంపించారు. పోలీసుల సేవలను భక్తులు కొనియాడారు. ఏఆర్ కానిస్టేబుల్ ను ఏఆర్ అదనపు డీసీపీ రామచంద్రరావు, ఆర్ఐ కార్తీక్, ఏఆర్ సిబ్బంది అభినందించారు.

## ఫుట్ బాల్ పోటీలో

# రన్నరప్ గా నిలిచిన అంబిటస్



### - విద్యార్థులను అభినందించిన పాఠశాల యాజమాన్యం




( **సిద్దిపేట, జనవరి 20** సిద్దిపేటలో ఫుట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి మూడో పాఠశాలల ఫుట్ బాల్ చాంపియన్ షిప్ పోటీలు ఆదివారం ముగిశాయి. హోరాహోరీగా సాగిన తుది పోరులో సిద్దిపేటకు చెందిన ఆంబిటస్ పాఠశాల, మైనార్టీ గురుకుల పాఠశాలల జట్లు తలపడ్డాయి. ఫలితం తేలక పోవడంతో పెనాల్టీ షుటౌట్లో 3-2 గోల్స్ తేడాతో అంబిటస్ పాఠశాల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది.

ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులను అంబిటస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎడ్ల జ్యోతి, కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. ఆటలలో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు ఎల్లప్పుడు మా ప్రోత్సాహం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ విజయభాస్కర్,వ్యాయామ ఉపాధ్యాయుడు చందు,తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేతకాక నిరసనలు అడ్డుకోవడం సిగ్గుచేటు : జగదీశ్‌రెడ్డి

**హైదరాబాద్,జనవరి20:** రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పాలన చేతకాక, ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ప్రజల నిరసనను అడ్డుకుంటున్నారని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ సర్కార్ రైతులకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నల్లగొండలో బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన రైతు మహాధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజాస్వామ్యంలో ప్రజల పక్షాన పని చేయటం పార్టీల హక్కు అని తెలిపారు. తెలంగాణలో అప్రకటిత ఎమర్జెన్సీ పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఏ కార్యక్రమం తీసుకున్నదని ప్రభుత్వం అడ్డుకుంటున్నదని ఆరోపించారు.కేటీఆర్ ఏ కార్యక్రమం చేపట్టినా రేవంత్ రెడ్డికి ఎందుకు వణుకు పుడుతుందని ప్రశ్నించారు. నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కండ్లముందే పంటలు ఎండిపోతుంటే రైతులు పంట చేలకు నిప్పు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను మోసం చేసినందుకు బీఆర్ఎస్ పార్టీ రైతు దీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తుంది. రేపు నల్గొండలో సభ నిర్వహిస్తామంటే ఈ రోజు పోలీసులు అనుమతి నిరాకరించారు. చేసిన వాగ్దానాలు అమలు చేయాలని ప్రజాస్వామ్యయుతంగా పోరాడుతుంటే అనుమతులు నిరాకరించడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. పోలీసుల తీరును తప్పు పడుతూ కోర్టుకు వెళ్లైనా ధర్నా చేపడుతామని స్పష్టం చేశారు.

## సిద్దిపేటలో టయోటా కార్

# గ్రామీణ మహోత్సవం



### - కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ రాజనర్సు

**సిద్దిపేట, జనవరి 20 :**

సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఫార్చ్యూన్ టయోటా వారు చేపట్టిన టయోటా కార్ గ్రామీణ మహోత్సవ కార్యక్రమాన్ని సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు ప్రారంభించారు. కార్యక్రమంలో సిద్దిపేటలో రెండు రోజులు నిర్వహించనున్నట్లు సంస్థ యాజమాన్యం తెలిపారు. కార్యక్రమంలో డీఎం అశ్విన్ కుమార్, మేనేజర్ నరేశ్, నాయకులు భీమసేన, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వరస్వామి ఆదాయం..

# పదిహేను లక్షలు



**సిద్దిపేట, జనవరి 20 :**
సిద్దిపేటలోని మోహినిపురా వేంకటేశ్వరస్వామి ఆలయ హుండీని సోమవారం లెక్కించారు. సిద్దిపేట డివిజన్ పరిశీలకులు విజయలక్ష్మి, ఆలయ వ్యవస్థాపక అనువంశిక ధర్మకర్త, చైర్మన్ తిరునగిరి వెంకట రమేశ్, విష్ణు పర్యవేక్షణలో వికాస తరంగిణి, కోటిలింగాల సేవా సమితి, అర్చక సిబ్బంది సమక్షంలో సెప్టెంబర్ 30 నుంచి జనవరి 20 వరకు 113 రోజులకు గానూ రూ.15,25,194 వచ్చినట్లు ఈవో తెలిపారు. అట్టి నగదును టీజీబీ సిద్దిపేట బ్యాంకులో జమ చేశామని ఈవో చెప్పారు.

## మోడీకి మైనార్టీ...

# చంద్రబాబుకు మెజార్టీ

### బాబుకు కలసి వస్తున్న కూటమి ఏర్పాటు

### పురోగతిలో అమరావతి, విశాఖ స్టీల్, పోలవరం

**అమరావతి,జనవరి20:** ఎన్‌డిఎలో భాగస్వామ్యం కావడం, మోడీ అత్తెసరు సీట్లతో గెలవడం ఎపి సిఎం చంద్రబాబుకు కలసి వస్తోంది. అయితే కొంతమేర ఎపి లభాపడుతుందనే చెప్పాలి. అమరావతి, పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్ విషయాల్లో ఎపి సిఎం చంద్రబాబు ఆచితూచి అడుగు వేయడం వల్ల కలసివస్తోంది. చంద్రబాబు అవసరం ఉంద ఇకనుక మోడీ కూడా కిక్కురుమనకుండా ఉంటున్నారు. లేకుంటే మోడీ తన విశ్వరూపం చూపేవారు. ఇలా అన్ని రాష్ట్రాలకు మోడీ చేయూతను ఇస్తే ఆయా రాష్ట్రాలు అభివృద్ధి చెందగలవు. ఇక్కడ ఆయన తనకు అవసరమున్న మిత్రులకు మాత్రమే అండగా ఉండాలనుకోవడం వల్ల మిగతా రాష్ట్రాల్లో వ్యతిరేకత రాగలదు. అయితే కేంద్రంతో చేయి కలిపి నడవడం వల్ల సత్ఫలితాలు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ నిలదొక్కుకుని బలపడాలంటే కేంద్ర సహకారం పూర్తిగా అవసరం. ఈ కారణంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టువిడుపులతో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. కేంద్రానికి బేషరతుగా మద్దతు ఇస్తున్నారు. ఫలితంగా రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ల రూపంలో ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు వచ్చింది. తాజాగా విశాఖ ఉక్కు కర్మాగారాన్ని నిలబెట్టడానికి 11 వేల కోట్లకు పైగా ఆర్థిక ప్యాకేజీ ప్రకటించింది. పోలవరం ప్రాజెక్టు కూడా సజావుగా పూర్తికావడానికి అవసరమైన ఆర్థిక సహాయం చేయడానికి కేంద్రం ముందుకు వచ్చింది. ఇటీవలే కేంద్ర బృందంకూడా ఇక్కడ పర్యటించి ప్రాజెక్టు వివరాలు సేకరించింది. మొత్తంగా ఈ మూడు అంశాలకు సంబంధించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉదారంగా వ్యవహరించారని చెప్పవచ్చు. కేంద్రంలో మోదీ సర్కార్ మూడవ పర్యాయం అధికారం చేపట్టడంలో తెలుగుదేశం పార్టీ మద్దతు కీలకం కావడం వల్ల మాత్రమే ఇది సాధ్యమయ్యిందని చెప్పాలి. లేకుంటే మోడీ ఈ మాత్రం కూడా చేసేవారు కాదు. విశాకను తెగనమ్మడానికి నిర్ణయించుకున్నా ..అనివార్యంగా ప్యాకేజీ ప్రకటించక తప్పలేదు. తనకు అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చంద్రబాబు చాణక్యం ప్రదర్శిస్తున్నారు. గతంలో కేంద్రంతో విభేదించినందున ఏం జరిగిందో ఆయనకు తెలుసు. ఎన్‌డిఎతో విభేదించి బయటకు రావడం వల్ల ఎపిలో అధికారం పోయింది. తెలుగుదేశం పార్టీకి లోక్‌సభలో 16 మంది సభ్యులు ఉన్నారు. ఈ మాత్రం సంఖ్యా బలాన్ని సమకూర్చుకోవడం మోదీ ప్రభుత్వానికి కష్టం కాదు. ఈ వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకునే చంద్రబాబు.. కేంద్ర ప్రభుత్వానికి తన విధేయతను ప్రకటిస్తూ..అనకువగా ఉంటున్నారు. ప్రస్తుతానికి చంద్రబాబు అవసరం ప్రధాని మోదీకి, మోదీ అవసరం చంద్రబాబుకు ఉంది. జనసేనాని, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు బీజేపీ పెద్దలతో సత్సంబంధాలు ఉన్నందున మూడు పార్టీల మధ్య సఖ్యత కూడా ఎపి పురోభివృద్ధికి తోడ్పడుతోంది. అందుకే ప్రైవీటీకరించాలనుకున్న విశాఖ ప్లాంట్ విసయంలో మోడీ మనసు మార్చుకున్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి భారీ ఆర్థిక ప్యాకేజీ ప్రకటించడం మోడీకి కూడా లాభించే విషయమే. రాజధాని అమరావతి నిర్మాణం కోసం కూడా కేంద్రం గత బడ్జెట్‌లో ఆర్థిక సాయం అందించింది. భవిష్యత్తులో అమరావతి కూడా హైదరాబాద్ స్థాయిలో కాకపోయినా గ్రీన్ సిటీగా అభివృద్ధి చెందితే ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. మూడు రాజధానులు అంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రాష్ట్రానికి చేసిన నష్టం కారణంగా ఎపి ఐదేళ్లు వెనకబడి పోయింది. అమరావతిని జగన్ పూర్తి చేసివుంటే ఆ ఖ్యాతి ఆయనకే దక్కేది. రాజధానిపై విషం చిమ్మిన పాపానికి జగన్ భారీ మూల్యం చెల్లించుకున్నారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్నా, పేదలకు సంక్షేమం అందాలన్నా రాజధాని లాంటి అద్భుత నగరం ఉండాల్సిందే. అమరావతి నిర్మాణం కోసం ఖర్చు చేసే ప్రతి పైసా నుంచి ప్రభుత్వానికి 20 శాతం వరకు పన్నుల రూపంలో వెనక్కు వస్తోంది. మొత్తంగా విశాఖ పునరుద్దరణ జరిగి లాభాల్లో ప్లాంట్ నడిచేలా చేయగలగాలి. అలాగే ఈ నాలుగున్నరేళ్ల కాలంఓ అమరావతిని పూర్తి చేయాలి.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సాగునీరు ఇవ్వాలని రహదారిపై రైతుల ఆందోళన



**సూర్యాపేట :** రాష్ట్రంలో గోదావరి జలాలు అందక పోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంటలనా కాపాడుకునేందుకు రోడ్లపైకి వచ్చి నిరసన తెలుపుతున్నారు. తాజాగా సూర్యాపేట జిల్లా ఆత్మకూరు(ఎస్) మండలం రామోజీ తండా వద్ద గోదావరి జలాలు రావడం లేదంటూ రైతులు రోడ్డుపై రాస్తారోకో చేపట్టారు. ఎస్సారెస్పీ కాలువల ద్వారా గోదావరి జలాలు రాక పోవడంతో పొలాలు ఎండుతున్నాయని సోమవారం రైతులు అందోలనకు దిగారు. ఎస్సారెస్పీ 22 ఎల్ కెనాల్ వద్ద పరిసర గ్రామాల రైతులు చివేంల- ముకుందాపురం ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.ఆరు సంవత్సరాలుగా గోదావరి జలాలతో ఈ ప్రాంతాల్లోని రైతుల పంటలు పండించుకుంటున్నారు. అయితే ఈ యాసంగి సీజన్‌లో నాట్లు వేశారు. పొలాలకు నీళ్లు ఇవ్వకపోవడంపై రైతులు అగ్రహం వ్యక్తం చేశారు. వరి నాట్లు వేయకముందు వార బంది చొప్పున నీళ్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం, అధికారులు నీళ్లు నిలిపి వేయడంతో వరి పోలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే గోదావరి జలాలు కాలువ ద్వారా అందజేయాలన్నారు. లేదంటే అన్నిచోట్ల ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సుమారు 300 మంది రైతులు రోడ్డుపై రెండు గంటల సేపు ఆందోళన చేపట్టడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

# ప్రపంచ రికార్డు సృష్టించిన ఇండియన్ ఆర్మీకి చెందిన డేర్‌డెవిల్స్ టీమ్



**న్యూఢిల్లీ :**ఈ నెల 26న జరిగే 76వ గణతంత్ర దినోత్సవాలకు దేశ రాజధాని నగరంలోని కర్తవ్యపథ్ ముస్తాబవుతోంది. ఈ వేడుకలకు విదేశీ ప్రముఖులతోపాటు పారాలింపిక్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు, ఉత్తమ పని తీరు కనబరచిన గ్రామాల సర్పంచ్‌లు, చేనేత కళాకారులు, అటవీ, వన్య ప్రాణి సంరక్షకులు ఇలా దాదాపు 10,000 మంది ప్రత్యేక అతిథులను కేంద్రం ఆహ్వానించింది. ఇక గణతంత్ర వేడుకల్లో భాగంగా భారత ఆర్మీ ఇప్పటికే పలు విన్యాసాలు చేస్తోంది. ఈ క్రమంలో భారత ఆర్మీ చెందిన డేర్‌డెవిల్స్ టీమ్ సరికొత్త రికార్డు సృష్టించింది.కదులుతున్న బైక్స్‌పై అత్యంత ఎత్తైన మానవ పిరమిడ్ (20.4 అడుగులు)ను నిర్మించి ప్రపంచ రికార్డు సృష్టించింది. తద్వారా అసాధారణమైన ఫీట్‌ను సాధించింది. ఏడు మోటార్ సైకిళ్లపై 40 మంది 2 కిలోమీటర్ల మేర ప్రయాణించడం ద్వారా ఈ ఘనతను అందుకుంది. ఆర్మీలోని మోటార్ సైకిల్ రైడర్ డిస్‌ప్లే టీమ్‌ను 'డేర్ డెవిల్స్' అని పిలుస్తారు. ఈ టీమ్‌కు సుదీర్ఘ చరిత్ర ఉంది. అంతేకాదు.. తమ ప్రదర్శనలతో అంతర్జాతీయ ప్రశంసలు కూడా అందుకుంది. ఈ టీమ్ ఇప్పటికే ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ సహా 33 ప్రపంచ రికార్డులను సొంతం చేసుకుంది. 1935 నుంచి ఇప్పటి వరకూ డేర్‌డెవిల్స్ టీమ్.. గణతంత్ర దినోత్సవ పరేడ్‌లు, ఆర్మీ డే పరేడ్‌లు సహా ప్రతిష్టాత్మక కార్యక్రమాల్లో దాదాపు 1,600 మోటార్ సైకిల్స్ ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.


# ప్రేమను తెంచుకునేందుకు.. ప్రియుడికి విషమిచ్చి చంపిన మహిళకు మరణశిక్ష



**తిరువనంతపురం:** మరో వ్యక్తితో పెళ్లి నేపథ్యంలో ప్రేమ సంబంధాన్ని తెంచుకునేందుకు ఒక మహిళ ప్రయత్నించింది. ప్రియుడికి విషం ఇచ్చి చంపింది. ఈ కేసుపై విచారణ జరిపిన కోర్టు ఆ మహిళకు మరణశిక్ష విధించింది.కేరళకు చెందిన 23 ఏళ్ల షారన్ రాజ్, తమిళనాడుకు చెందిన 24 ఏళ్ల గ్రీష్మ ఒకే కాలేజీలో చదువుతూ ప్రేమించుకున్నారు. అయితే గ్రీష్మకు మరో వ్యక్తితో పెళ్లి సంబంధం కుదిరింది. దీంతో ప్రేమ సంబంధాన్ని వదులుకోమని రాజ్‌కు చెప్పింది. అతడు ఒప్పుకోకపోవడంతో హత్య చేయాలని నిర్ణయించింది. తొలుత జ్యూస్‌లో పారాసిటమాల్ మాత్రలు కలిపి రాజ్‌కు ఇచ్చింది. అయితే చేదుగా ఉండటంతో తాగేందుకు అతడు నిరాకరించాడు.కాగా, 2022 అక్టోబరు 14న తమిళనాడులోని కన్యాకుమారి జిల్లా రామవర్మంచిరైలోని తన ఇంటికి ప్రియుడు రాజ్‌ను గ్రీష్మ రప్పించింది. ఆయుర్వేద టానిక్‌లో విషం కలిపి ఇచ్చింది. అది తాగిన రాజ్ తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రి పాలయ్యాడు. పలు అవయవాలు దెబ్బతినడంతో 11 రోజుల తర్వాత అక్టోబర్ 25న మరణించాడు. అతడిపై విష ప్రయోగం జరిగినట్లు పోస్ట్‌మార్టం రిపోర్ట్‌లో నిర్ధారణ అయ్యింది.

మరోవైపు రాజ్‌ను హత్య చేసిన గ్రీష్మ, సహకరించిన ఆమె కుటుంబ సభ్యులను పోలీసులు అరెస్ట్ చేశారు. రెండేళ్లుగా ఈ కేసుపై విచారణ కోర్టులో కొనసాగింది. జనవరి 17న తిరువనంతపురంలోని అదనపు జిల్లా సెషన్స్ కోర్టు గ్రీష్మను దోషిగా నిర్ధారించింది. సోమవారం శిక్షలు ఖరారు చేసింది. గ్రీష్మకు మరణశిక్ష విధించింది. ఆమెకు సహకరించి, ఆధారాలు ధ్వంసం చేసిన మేనమామ నిర్మల్ కుమార్‌కు మూడేళ్లు కఠిన కారాగార శిక్ష విధించింది. అయితే గ్రీష్మ తల్లి సింధును నిర్దోషిగా కోర్టు విడుదల చేసింది.

# డోనాల్డ్ ట్రంప్‌ను కలిసిన నీతా, ముకేశ్ అంబానీ



**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడిగా ఇవాళ డోనాల్డ్ ట్రంప్ రెండోసారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దీని కోసం అన్ని ఏర్పాట్లు జరిగాయి. అయితే ఆదివారం వాషింగ్టన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ట్రంప్ పాల్గొన్నారు. ప్రైవేటు రిసెప్షన్‌కు రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ, ఆయన భార్య నీతా అంబానీ కూడా వెళ్లారు. ఆ వేడుకలో ట్రంప్‌తో ముకేశ్, నీతా అంబానీలు ఫోటో దిగారు.

# హైపోథైరాయిడిజం సమస్య ఉందా.. అయితే వీటిని ఎట్టి పరిస్థితిలోనూ తినకండి..!



**హైదరాబాద్ :** ప్రస్తుత తరుణంలో థైరాయిడ్ సమస్య చాలా మందిని ఇబ్బందులకు గురి చేస్తోంది. ఇందుకు కారణాలు కూడా సరిగ్గా తెలియడం లేదు. అయోడిన్ లోపం కారణంగానే ఈ సమస్య వస్తుందని నిపుణులు చెబుతున్నారు. అయితే థైరాయిడ్‌లో రెండు రకాలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. ఒకటి హైపో థైరాయిడిజం కాగా రెండోది హైపర్ థైరాయిడిజం. రెండు సమస్యల్లోనూ కొన్ని లక్షణాలు మనకు కామన్‌గా కనిపిస్తాయి. కానీ రెండింటికి చెందిన కొన్ని లక్షణాలు మాత్రం వేర్వేరుగా ఉంటాయి. అయితే చాలా మందికి మాత్రం హైపో థైరాయిడ్ సమస్య వస్తుంటుంది. ఇందులో భాగంగా బరువు అధికంగా పెరిగిపోతారు. శిరోజాలు రాలిపోతుంటాయి. చర్మం పొడిబారిపోతుంది. ఎల్లప్పుడూ బద్ధకంగా ఉంటారు. ఇలాంటి లక్షణాలు ఉంటే దాన్ని హైపో థైరాయిడిజం సమస్యగా భావించాలి.సోయా ఉత్పత్తులు..హైపో థైరాయిడిజం ఉన్నవారు డాక్టర్ ఇచ్చిన సూచన మేరకు మందులను వాడాల్సి ఉంటుంది. అలాగే రోజూ వ్యాయామం చేయాలి. దీంతోపాటు డైట్ విషయంలోనూ పలు మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా పలు రకాల ఆహారాలను హైపో థైరాయిడిజం సమస్య ఉన్నవారు తినకూడదు. తింటే థైరాయిడ్ సమస్య మరింత ఎక్కువవుతుంది. ఇక హైపో థైరాయిడిజం ఉన్నవారు తినకూడని ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. హైపో థైరాయిడిజం ఉంటే సోయా లేదా సోయా ఉత్పత్తులను అసలు తినకూడదు. సోయా లేదా సోయా ఉత్పత్తుల్లో ఐసోఫ్లేవోన్స్ ఉంటాయి. ఇవి థైరాయిడ్ గ్రంథి పనితీరుకు ఆటంకం కలిగిస్తాయి. కనుక సోయా లేదా సోయా ఉత్పత్తులను తీసుకోకూడదు. సోయా తోఫు, సోయా పాలు, సోయా ప్రోటీన్ వంటి ఆహారాలను తినకూడదు. అలాగే సోయాతో తయారు చేసే మీల్ మేకర్‌లను కూడా తినకూడదు. ఇవన్నీ థైరాయిడ్ సమస్యను మరింత ఎక్కువ చేస్తాయి. కాబట్టి వీటికి దూరంగా ఉండాలి.టీ, కాఫీ..టీ, కాఫీలను కూడా తక్కువగా తీసుకోవాలి. ముఖ్యంగా థైరాయిడ్ మెడిసిన్ వేసుకున్న తరువాత కనీసం 30 నుంచి 60 నిమిషాలు ఆగిన తరువాతే టీ లేదా కాఫీ సేవించాలి. లేదంటే థైరాయిడ్ మెడిసిన్‌ను శరీరం సరిగ్గా శోషించుకోకుండా టీ లేదా కాఫీలోని కెఫీన్ అడ్డుకుంటుంది. దీంతో థైరాయిడ్ సమస్య ఎక్కువవుతుంది. కనుక టీ, కాఫీలను తాగే థైరాయిడ్ పేషెంట్లు ఈ విషయంలో జాగ్రత్తలు పాటించాలి. అలాగే హైపో థైరాయిడిజం సమస్య ఉన్నవారు కొవ్వు పదార్థాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. లేదంటే థైరాయిడ్ గ్రంథిపై ప్రభావం పడుతుంది. థైరాయిడ్ గ్రంథి హార్మోన్లను సరిగ్గా ఉత్పత్తి చేయలేదు. కనుక కొవ్వు పదార్థాలను కూడా వీరు తినకూడదు.ప్రాసెస్ చేయబడిన ఆహారాలు..హైపో థైరాయిడిజం సమస్య ఉన్నవారు ప్రాసెస్ చేయబడిన ఆహారాలను సైతం తీసుకోరాదు. ఇవి కూడా థైరాయిడ్ గ్రంథి పనితీరుకు ఆటంకం కలిగిస్తాయి. చిప్స్, బేకరీ ఆహారాల, బిస్కెట్లు, సూప్‌లు, ఫ్రిజ్‌లో నిల్వ చేయబడిన ఫ్రాజెన్ ఆహారాలు, ప్యాకెట్ ఫుడ్స్ వంటివి ఈ కోవకు చెందుతాయి. కనుక థైరాయిడ్ సమస్య ఉన్నవారు ఈ ఆహారాలకు సైతం దూరంగా ఉంటే మంచిది. అలాగే రీఫైన్డ్ ఆహారాలను కూడా థైరాయిడ్ సమస్య ఉన్నవారు తినకూడదు. ముఖ్యంగా స్వీట్లు ఈ కోవకు చెందుతాయి. స్వీట్లను తీసుకోవడం తగ్గించాలి. లేదా పూర్తిగా మానేయాలి. దీంతో థైరాయిడ్ గ్రంథి పనితీరును మెరుగు పరుచుకోవచ్చు. అదేవిధంగా తెలుపు రంగులో ఉండే బ్రెడ్, మొక్కజొన్న వంటి ఆహారాలకు సైతం థైరాయిడ్ ఉన్నవారు దూరంగా ఉండాలి. లేదంటే థైరాయిడ్ సమస్య మరింత ఎక్కువయ్యే ప్రమాదం ఉంటుంది.

# ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా రైతు మహాధర్నా చేపట్టి తీరుతాం

## : ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

**హైదరాబాద్ :** రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పాలన చేతకాక, ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ప్రజల నిరసనను అడ్డుకుంటున్నారని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ సర్కార్ రైతులకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నల్లగొండలో బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన రైతు మహాధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..ప్రజాస్వామ్యంలో ప్రజల పక్షాన పని చేయటం పార్టీల హక్కు అని తెలిపారు. తెలంగాణలో అప్రకటిత ఎమర్జెన్సీ పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఏ కార్యక్రమం తీసుకున్నదని ప్రభుత్వం అడ్డుకుంటున్నదని ఆరోపించారు.కేటీఆర్ ఏ కార్యక్రమం చేపట్టినా రేవంత్ రెడ్డికి ఎందుకు వణుకు పుడుతుందని ప్రశ్నించారు. నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కండ్లముందే పంటలు ఎండిపోతుంటే రైతులు పంట చేలకు నిప్పు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను మోసం చేసినందుకు బీఆర్ఎస్ పార్టీ రైతు దీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తుంది. రేపు నల్గొండలో సభ నిర్వహిస్తామంటే ఈ రోజు పోలీసులు అనుమతి నిరాకరించారు. చేసిన వాగ్దానాలు అమలు చేయాలని ప్రజాస్వామ్యయుతంగా పోరాడుతుంటే అనుమతులు నిరాకరించడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు.కుట్రలను తిప్పికొడుతాం..పోలీసుల తీరును తప్పుపడుతూ కోర్టుకు వెళ్లైనా ధర్నా చేపడుతామని స్పష్టం చేశారు.



గతంలో కూడా కుంటి సాకులు చెప్పి అనుమతులు నిరాకరిస్తే కోర్టుకు వెళ్లి మరీ శాంతియుతంగా ధర్నా చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. కేటీఆర్ ఎక్కడికి వెళ్లినా శాంతియుతంగానే ప్రజలు కూడా నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా, ఎంత అడ్డుకున్నా రేపటి దీక్ష కొనసాగుతుందని స్పష్టం చేశారు.కాగా, కాంగ్రెస్ సర్కార్ రైతులకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నల్లగొండలో బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన రైతు మహాధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఈనెల 21న పట్టణ కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్ వద్ద జరుగనున్న ఈ కార్యక్రమానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. దీనికి సంబంధించి జిల్లా నాయకులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తిచేశారు. జిల్లాలో గ్రామ సభలు, సంక్రాంతి రద్దీ కారణంగా బందోబస్తు ఇవ్వలేమంటూ జిల్లా పోలీసులు ధర్నాకు అనుమతి నిరా కరించారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. అనుమతి కోసం హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు.

# దావోస్‌కు వెళ్లడం ఫొటోలు దిగడం తప్ప.. ఈ పిట్టల దొర ఒక్క కంపెనీని తీసుకురాలేదు.. వైసీపీ సెటైర్లు




**విశాఖ :** ఏపీ సీఎం చంద్రబాబు దావోస్ పర్యటపై వైసీపీ తీవ్ర విమర్శలు గుప్పించింది. అధికారంలో ఉన్న సమయంలో ప్రతి ఏడాది ఈ పిట్టలదొర చంద్రబాబు నాయుడు దావోస్ వెళ్లడం.. ప్రముఖులతో ఫొటోలు దిగడం తప్ప రాష్ట్రానికి ఒక్క కంపెనీని తీసుకురాలేదని విమర్శించింది. రాష్ట్రానికి పైసా ప్రయోజనం లేకపోయినా ఆయన సొంత ఎలివేషన్లకు ఏ మాత్రం కొదవ లేకుండా భారీగా ఖర్చు పెడుతున్నారని ఎద్దేవా చేసింది.చంద్రబాబు దావోస్ వెళ్లడం ఫొటోలు దిగడం తప్ప రాష్ట్రానికి ఒక్క కంపెనీ కూడా రాలేదని వైసీపీ ఎద్దేవా చేసింది. కానీ ప్రతిసారి ఈయన బిల్డప్పులకు మాత్రం కొదవ లేదని..ఇప్పుడు కూడా దావోస్ పేరిట మళ్లీ బాబు జాతర మొదలైందని విమర్శించింది. దీనికి కోట్లకు కోట్లు పెట్టి భారీగా ప్రచారం చేయించుకుంటున్నారని.. కానీ ఫలితం మాత్రం శూన్యమని పేర్కొంది.2014-19 మధ్య స్విట్జర్లాండ్‌లోని దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులకు అప్పటి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాలుగుసార్లు, ఐటీ మంత్రిగా నారా లోకేశ్ ఒకసారి వెళ్లారని వైసీపీ తెలిపింది. మొత్తం దావోస్ పర్యటన కోసం రూ.55 కోట్ల వరకు ప్రజాధనం ఖర్చు చేయగా.. ఒక్క కోటి రూపాయల పెట్టుబడులు కూడా ఏపీకి రాలేదని విమర్శించింది. వారి పర్యటన సందర్భంగా ప్రకటించిన పెట్టుబడులపై పలు ప్రశ్నలు సంధించింది.

2015లో మైక్రోసాఫ్ట్ ఫౌండర్ బిల్‌గేట్స్, సీఈవో సత్యనాదెళ్లతో చంద్రబాబు సమావేశమయ్యారు. అనంతరం విశాఖకు మైక్రోసాఫ్ట్‌తో పాటు ఇన్ఫోసిస్, విప్రో డేటా సెంటర్లు వచ్చాయని ప్రకటించారని గుర్తుచేసింది. 2016లో మియర్ బర్గర్, ఫిస్లోం సంస్థల సోలార్ మాడ్యూల్ తయారీ యూనిట్లు, రూ.2 వేల కోట్లతో ఫెర్జి టెక్స్‌టైల్స్ మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు, ఇండానీ గ్లోబల్ గోల్డ్ రిఫైనరీతో పాటు నెస్లే, వెల్స్‌పన్ సంస్థలు పెట్టుబడులకు ఆసక్తిగా ఉన్నాయని ప్రకటించారు. 2017లో ఐటీ, హెల్త్ కేర్ రంగాల్లో జనరల్ అట్లాంటిక్ రూ.43వేల కోట్ల పెట్టుబడులు, విశాఖలో యూకేకు చెందిన ఇంటర్నేషనల్ హాస్పిటల్స్ 500 పడకల ఆస్పత్రి ఏర్పాటు, విశాఖ ఫార్మాసిటీలో నోవార్టిస్ ఆర్అండ్ డీ కేంద్రం ఏర్పాటపై ప్రకటనలు చేశారు 2018లో కృష్ణపట్నం వద్ద సౌదీ ఆరామ్‌కో చమురు శుద్ధి కర్మాగారం, గూగుల్, యాక్సెంచర్ డేటా సెంటర్ల ఏర్పాటు, ఏఐలో హిటాచీ పెట్టుబడులపై ప్రకటన 2019లో జేఎస్‌డబ్ల్యూ రూ.3500 కోట్ల పెట్టబడుల ఒప్పందం, డెలాయిట్, పెగా సిస్టమ్స్ యూనిట్ ఏర్పాట్లకు ఆసక్తిగా ఉన్నాయని ప్రకటించారు.ఈ ప్రకటనలు అయితే వచ్చాయి కానీ.. రాష్ట్రానికి ఒక్కటంటే ఒక్క ప్రాజెక్టు కూడా చంద్రబాబు హయాంలో తీసుకురాలేకపోయారని వైసీపీ విమర్శించింది.

# వామును తింటే ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా..?

**హైదరాబాద్ :** మన వంటి ఇంటి పోపు దినుసుల జాబితా చూస్తే అందులో మనం వాడే దినుసులు చాలానే ఉంటాయి. వాటిల్లో వాము కూడా ఒకటి. వామును మనం తరచూ పోపు దినుసులుగా ఉపయోగిస్తుంటాం. అయితే ఆయుర్వేద పరంగా చూస్తే వాము మనకు ఎన్నో ప్రయోజనాలను అందిస్తుంది. వామును తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. వాములో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయని ఆయుర్వేద వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే పలు రకాల అనారోగ్య సమస్యలకు, వ్యాధులకు వాము చక్కని ఔషధంగా పని చేస్తుందని వారు అంటున్నారు. వాము రుచి ఘాటుగా ఉంటుంది. అందుకని దాన్ని నేరుగా తినలేని వారు కాస్త ఉప్పు చల్లి తినవచ్చు. అలా తిన్న వెంటనే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిని తాగాలి. ఇలా వామును తింటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని అంటున్నారు.

రోగ నిరోధక వ్యవస్థకు..వామును నమలడం వల్ల నోట్లోని బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో చిగుళ్ల వాపులు తగ్గుతాయి. దంతాల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది. నోట్లో ఉండే ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. నోరు, దంతాలు, చిగుళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. వాములో థైమోన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ మైక్రోబియల్ లక్షణాలను కలిగి ఉంటుంది. అందువల్ల వామును తింటే బ్యాక్టీరియా, ఫంగస్ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. వ్యాధులకు వ్యతిరేకంగా శరీరం పోరాడే శక్తి లభిస్తుంది. రోజూ వామును తినడం వల్ల



శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా కొవ్వు కరుగుతుంది. దీంతో అధిక బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉండాలనుకునే వారు వామును రోజూ తింటే ఫలితం ఉంటుంది.కడుపు నొప్పి..వాములో యాంటీ స్పాస్మోడిక్ గుణాలు ఉంటాయి. అందువల్ల కడుపు నొప్పికి వాము దివ్యౌషధంగా పనిచేస్తుంది. ఇది అన్ని రకాల కడుపు నొప్పులను తగ్గిస్తుంది. స్త్రీలకు రుతు సమయంలో వచ్చే కడుపు నొప్పి సైతం తగ్గిపోతుంది. అలాగే అజీర్ణం వల్ల వచ్చే నొప్పిని సైతం వాము తగ్గిస్తుంది. కనుక వామును తింటే ఆయా సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే వాములో ఉండే థైమోల్ అనే సమ్మేళనం ముక్కు రంధ్రాలను క్లియర్ చేస్తుంది. దీని వల్ల ముక్కు దిబ్బడ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆస్తమా, బ్రాంకైటిస్, జలుబు ఉన్నవారికి ఎంతగానో మేలు చేస్తుంది. వామును పొడి చేసి ఒక వస్త్రంలో చుట్టి వాసన పీలుస్తుంటే ఆయా సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.ర్ణ వ్యవస్థకు..వామును తినడం వల్ల పొట్లో ఆమ్లాలు తటస్థీకరించబడతాయి.

# ఎన్‌పీఎస్‌కు దారేది! ప్రవీణ్ ఓ ప్రైవేట్ ఉద్యోగి



**హైదరాబాద్ :** ప్రవీణ్ ఓ ప్రైవేట్ ఉద్యోగి. రాబడులను పెంచుకోవడానికి తన ఈపీఎఫ్‌వో ఖాతా నుంచి ఎన్‌పీఎస్‌కు నిధులను బదిలీ చేసుకోవాలనుకుంటున్నాడు. నిజానికి ఇంకా 10 సంవత్సరాల సర్వీస్ ఉన్నది. కానీ ఇది సాధ్యమేనా? అన్న సందేహాలతో సతమతమైపోతున్నాడు. ఒకవేళ సాధ్యమే అయితే అందుకున్న ప్రక్రియ ఏమిటి? పన్నుల భారం ఏమైనా ఉంటుందా? మరి నిపుణులు ఏమంటున్నారు..ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్‌వో) ఖాతా నుంచి నేషనల్ పెన్షన్ స్కీం (ఎన్‌పీఎస్)కు ఉద్యోగులు తమ నిధులను బదిలీ చేసుకోవచ్చని ఆర్థిక నిపుణులు చెప్తున్నారు. పైగా ఎన్‌పీఎస్ టైర్ 1 ఖాతాకు ఈపీఎఫ్ నిధి ఏకకాల బదిలీ.. ఎన్‌పీఎస్‌కు విరాళంగా పరిగణించలేరు కాబట్టి ఆదాయ పన్ను (ఐటీ) చట్టంలోని సెక్షన్ 10(12) కింద పన్ను మినహాయింపు ప్రయోజనాన్ని కూడా పొందవచ్చు. అయితే ఇందుకు మీకు ఓ క్రియాశీల ఎన్‌పీఎస్ టైర్ 1 ఖాతా అవసరం. దీర్ఘకాల రిటైర్మెంట్ సేవింగ్స్ కోసం రూపొందించబడినదే ఈ ఎన్‌పీఎస్ టైర్ 1 అకౌంట్. ఈ ఖాతాదారులకు చెప్పుకోదగ్గ స్థాయిలో పన్ను ప్రయోజనాలూ ఉంటాయి.దీని వడ్డీకి పన్ను మినహాయింపుంటుంది. సెక్షన్ 10(12ఏ) కింద 60 శాతం పీఎఫ్ నిధికి పన్నులు చెల్లించనక్కర్లేదు. మిగతా 40 శాతాన్ని ఆదాయ పన్నులనుబట్టి యాన్యుటీ ప్లాన్‌లో తిరిగి పెట్టుబడిగా పెట్టుకోవచ్చు. మీరు ఉద్యోగం చేస్తున్న కంపెనీ ద్వారానే ఈ ఖాతాను పొందవచ్చు. అలాకాకపోతే పాయింట్ ఆఫ్ ప్రజెన్స్ (పీవోపీ) లేదా ఈఎన్‌పీఎస్ పోర్టల్ ద్వారా పనిచేసుకోవచ్చు. ఇక ఎన్‌పీఎస్‌కు ఈపీఎఫ్‌వో ఖాతా నుంచి నిధుల బదిలీకి మీరు ప్రస్తుతం పనిచేస్తున్న కంపెనీ ద్వారా రికగ్నైజ్డ్ ఈపీఎఫ్‌కు ఓ బదిలీ విజ్ఞప్తిని సమర్పించాల్సి ఉంటుంది.గుర్తుంచుకోండి ఈపీఎఫ్‌వో ఖాతా నుంచి ఎన్‌పీఎస్‌కు నిధులను మళ్లించే ముందు మీరు మీ ఆర్థిక పరిస్థితుల్ని, లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకుంటే లాభదాయకం. ఈపీఎఫ్‌కు అదనంగా స్టాక్స్, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌ల్లో మీకు పెట్టుబడులున్నైట్టైతే ఈపీఎఫ్ నిధులను అలాగే ఉంచుకోవడం ఉత్తమమని చెప్పవచ్చు. ఎందుకంటే మీ పదవీ విరమణ సమయంలో ఈ నిధులు మీకు మరింత దన్నుగా నిలుస్తాయి. అయితే మీ రిటైర్మెంట్ లక్ష్యానికి తగ్గట్టుగా ఈక్విటీ సాధనాలకు కేటాయింపులను పెంచుకోవచ్చు. అందుకు నిధుల కొరత ఉంటే.. ఎన్‌పీఎస్‌కు మారడాన్ని పరిశీలించవచ్చు. ఇక మీ ఈక్విటీ పెట్టుబడులు కేవలం 20 శాతం దరిదాపుల్లోనే ఉంటే 'ఆటో' ఆప్షన్‌ను ఎంచుకోవచ్చు. వయసు పెరుగుతున్నాకొద్దీ అవి 10-15 శాతానికి దిగొస్తాయి. ఒకవేళ 'యాక్టీవ్' ఆప్షన్‌ను ఎంచుకొంటే 50 ఏండ్లదాకా 75 శాతం వరకు, 60 ఏండ్లకల్లా 50 శాతానికి తగ్గుతాయి.దినేశ్ వయసు 40 ఏండ్లు. పైండ్లె, ఇద్దరు పిల్లలున్నారు. ఒకరికి 10 ఏండ్లు, మరొకరికి ఏడాది. తన ఈక్విటీ పోర్ట్‌ఫోలియో విలువ రూ.1.6 కోట్లు (మ్యూచువల్ ఫండ్స్‌లో రూ.50 లక్షలు, స్టాక్స్‌లో రూ.1.1 కోట్లున్నాయి). అంతేగాక ఈపీఎఫ్‌లో మరో రూ.25 లక్షలున్నాయి. ఇక రూ.80 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్, తాను ఉద్యోగం చేస్తున్న కంపెనీ ద్వారా రూ.30 లక్షల కుటుంబ ఆరోగ్య బీమాను కలిగి ఉన్నాడు. కాగా, స్మాల్-క్యాప్ ఈటీఎఫ్‌లో సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్) ద్వారా నెలనెలా రూ.50,000 కడుతున్నాడు. అలాగే నెలవారీ ఖర్చులు రూ.70,000. అయితే 58 ఏండ్లకు రిటైర్ అవ్వాలని చూస్తుండగా.. ఇదే రీతిలో పెట్టుబడులు, ఆదాయం ఉంటే సాధ్యమేనా? అని ఆలోచిస్తున్నాడు. మరి నిపుణులు ఏం చెప్తున్నారు?6 శాతం ద్రవ్యోల్బణంతో ఇప్పుడున్న మీ నెలవారీ రూ.70,000 ఖర్చు.. మీకు 58 ఏండ్లు వచ్చేసరికి రూ.2 లక్షలకు పెరుగుతుంది. కనుక 58 ఏండ్లు దాటిన తర్వాత ఉండే వ్యయాన్ని అందుకోవాలంటే రూ.9 కోట్ల నిధి అవసరం. ఇక ఇప్పుడున్న ఈపీఎఫ్, మ్యూచువల్ ఫండ్స్, స్టాక్స్ పెట్టుబడులు ఏటా 12 శాతం రాబడుల్ని పంచినా.. అప్పటికల్లా దాదాపు రూ.17 కోట్ల నిధిని ఏర్పర్చగలవు. పిల్లల చదువు ఖర్చుల్ని పరిగణనలోకి తీసుకున్నా.. ప్రస్తుతానికైతే లక్ష్య సాధనలో సరైన మార్గంలోనే వెళ్తున్నారని చెప్పవచ్చు. అయితే సింగిల్ స్మాల్-క్యాప్ ఈటీఎఫ్‌లో పెట్టుబడులు పెడుతున్నారు. కాబట్టి వేర్వేరు మార్కెట్ క్యాప్స్‌లో సిప్‌లకు ప్రయత్నించండి. ఇక ఇప్పటికైతే బీమా కవరేజీ భేష్. కానీ ఉద్యోగం వదిలేసిన తర్వాత ఈ ఆరోగ్య బీమా సరిపోతుందా? అన్నది ఆలోచి ంచండి.

# నారా లోకేశ్‌కు డిప్యూటీ సీఎం మాత్రమే కాదు.. పవన్ కల్యాణ్‌కు సీఎం పదవి ఇస్తే స్వాగతిస్తా.. టీడీపీ ఎమ్మెల్యే



**అమరావతి :** ఏపీ మంత్రి నారా లోకేశ్‌ను డిప్యూటీ సీఎం చేయాలని తెలుగు తమ్ముళ్ల నుంచి రోజురోజుకీ డిమాండ్లు పెరిగిపోతున్నాయి. ఈ డిమాండ్‌పై పలు విమర్శలు కూడా వస్తూనే ఉన్నాయి. కూటమి ప్రభుత్వంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తర్వాత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ప్రాధాన్యత పెరుగుతుంది. బాబు తర్వాత నెంబర్ 2 పొజిషన్‌లో జనసేనాని అనధికారికంగా కొనసాగుతున్నారు. దీంతో ఇది మింగుడుపడని చంద్రబాబు, లోకేశ్ సహా టీడీపీ నేతలు.. నారా లోకేశ్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇస్తే పవన్ కల్యాణ్ దూకుడు కళ్లెం వేయొచ్చని భావిస్తున్నారని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ క్రమంలోనే టీడీపీ నాయకుల నోటి నుంచి ఈ డిమాండ్‌ను చెప్పిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలాంటి సమయంలో రాజమహేంద్రవరం టీడీపీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.నారా లోకేశ్ డిప్యూటీ సీఎం మాత్రమే కాదు.. సీఎం కూడా అవ్వాలని తాను వ్యక్తిగతంగా కోరుకుంటున్నానని ఆదిరెడ్డి శ్రీనివాసు తెలిపారు. అలాగే పవన్ కల్యాణ్‌కు ముఖ్యమంత్రి పదవి ఇస్తే స్వాగతిస్తానని పేర్కొన్నారు. ఎన్డీయే కూటమిలో ఎవరికి ఏ స్థానం ఇవ్వాలో పెద్దలే నిర్ణయిస్తారని అన్నారు. వర్మ లేదా మా పార్టీలో ఇంకెవరైనా చెప్పినా అది వారి వ్యక్తిగత అభిప్రాయమే అవుతుందని చెప్పారు. నారా లోకేశ్‌కు డిప్యూటీ సీఎం ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అంటేనే దానికి ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం, సీఎం పదవులు అంటూ టార్గెట్‌గా చేసుకుని కూటమిలో చిచ్చుపెట్టాలని వైసీపీ సైకోలు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.నారా లోకేశ్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. ఎవరి పార్టీ కార్యకర్తల మనోభావాలు వారికి ఉంటాయని, దీన్ని సోషల్ మీడియా, మీడియా ఛానళ్లు వక్రీకరించడం సరికాదని హితవుపలికారు. నారా లోకేశ్ కష్టాన్ని గుర్తించాలని కేడర్ కోరుకోవడంలో తప్పేముందని ప్రశ్నించారు. ఓడిపోయి, భవిష్యత్తు ఏంటో కూడా తెలియని జగన్నే సీఎం.. సీఎం అని అంటున్నారని తెలిపారు. పవన్ కల్యాణ్‌ను కూడా జనసేన కార్యకర్తలు సీఎం.. సీఎం అని పిలుస్తున్నారు.. అలాంటిది తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసి, కార్యకర్తల్లో ధైర్యం నిం పిన లోకేశ్‌ను డిప్యూటీ సీఎం అంటే తప్పేంటి అని నిలదీ శా రు. కరుడుగట్టిన టీడీపీ కార్యకర్తగా లోకేశ్ డిప్యూటీ సీఎం కా వాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఇది తన ఒక్కడి అభి ప్రా యం కాదని.. కార్యకర్తల మనసులోని మాట అని చెప్పారు. దీ నిపై పార్టీ అధినేత చంద్రబాబు తీసుకునే

# బతకాలంటేనే భయమేస్తోందమ్మా.. ఆవేదనతో ఎంబీబీఎస్ స్టూడెంట్ సూసైడ్

**అమరావతి :** తమ కొడుకును డాక్టర్‌గా చూడాలని ఆ తల్లిదండ్రులు ఆశపడ్డారు. కానీ ఆ కొడుక్కేమో చదువు అబ్బలేదు. అమ్మానాన్నల కోరిక తీర్చేందుకు ఎంబీబీఎస్‌లో అయితే చేరాడు కానీ.. చదివింది బుర్రకు ఎక్కకపోవడంతో వరుసగా ఫెయిల్ అవుతూ వస్తున్నాడు. అలా ఫైనల్ ఇయర్‌కు వచ్చేసరికి గంపెడు సబ్జెక్టులు బ్యాక్‌లాగ్స్‌గా మిగిలిపోయాయి. ఇది చూసి ఆ పేరెంట్స్‌తో ఎంతో కుమిలిపోయారు. కష్టపడి చదివిస్తుంటే.. కొడుకు మాత్రం ఫెయిల్ అవుతున్నాడని తెగ బాధపడిపోయారు. అది చూసి కుమిలిపోయిన ఆ కొడుకు.. తన వల్లే అన్ని ప్రాబ్లెమ్స్ అని భావించి.. ఆత్మహత్య చేసుకున్నాడు. తన పరిస్థితిని చూస్తుంటే బతకాలంటేనే భయమేస్తోందని సూసైడ్ నోట్ రాసి మరి బలవన్మరణానికి పాల్పడ్డాడు.వివరాల్లోకి వెళ్తే.. తూర్పు గోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన ఆతుకూరి సాయి మణిదీప్ (24) విజయనగరం జిల్లా నెల్లిమర్ల పట్టణంలోని మిమ్స్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. కానీ చదువులో అంతగా రాణించడం లేదు. దీంతో రెండో సంవత్సరం నుంచే బ్యాక్‌లాగ్స్ ఉండిపోయాయి. కొడుకు డాక్టరై రోగుల జబ్బులు నయం చేస్తాడేమో అనుకుంటే.. ఇలా ప్రతి సంవత్సరం సబ్జెక్టులు తప్పుతుండటంతో సాయి మణిదీప్‌తో పాటు అతని తల్లిదండ్రులు చాలా బాధపడుతూ ఉన్నారు. దీంతో సాయి మణిదీప్ కూడా తీవ్ర మనోవేదనకు



గురయ్యాడు.తాను బతికి ఉండటం వల్ల అందరూ ఇబ్బంది పడుతున్నారని.. తానే లేకపోతే ఎవరికీ ఏ సమస్య ఉండదని సాయి మణిదీప్ భావించాడు. ఈ క్రమంలోనే ఆదివారం ఉద యం ఆన్‌లైన్‌లో పురుగుల మందు తెప్పించుకుని, కూల్‌డ్రి ంక్‌లో కలుపుకుని తాగాడు. కాలేజీ హాస్టల్ ప్రాంగణంలోనే పురుగుల మందు తాగడంతో విషయం తెలుసుకున్న సహ విద్యార్థులు.. సాయి మణిదీప్‌ను కాలేజీ యాజమాన్యానికి తెలి యజేశారు. యాజమాన్య ప్రతినిధులు నెల్లిమర్ల పోలీసులకు సమాచారం అందజేశారు. దీంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీ సులు.. హాస్టల్‌లో సాయి మణిదీప్ ఉంటున్న గదిని పరిశీ లించారు. అక్కడే వారికి సూసైడ్ నోటు లభించింది.సూసైడ్ నోట్‌లో ఏమున్నదంటే..గత పది సంవత్సరాలుగా మిమ్మల్ని చాలా కష్టపెట్టాను. బాధపెట్టాను. నా వల్లే ఇంట్లో సంతోషం , ప్రశాంతత లేదు. నా వల్లే మీకు ఆరోగ్యం కూడా బాగుండట్లేదు. ఎంత కష్టపడి చదువుదామన్నా చదవలేకపోతున్నా, రకరకాల ఆలోచనలు, ఎందుకు బాధపడతానో తెలియదు. ఎందుకు సంతోషంగా ఉంటానో తెలియదు. నా వల్ల నా చుట్టూ ఉన్న వాళ్లు ఏదోవిధంగా బాధపడుతూనే ఉంటారు. ఆందోళన, కోపం, బాధ, భయం ఎందుకు ఎక్కువైపోతుందో తెలియట్లేదు. గత 8-9 నెలల నుంచి సూసైడ్ ఆలోచనలు తినేస్తున్నాయి. కానీ ఎవరికీ చెప్పలేదు.ఇప్పటికే నా వల్ల తమ్ముడు కూడా చాలా బాధప డుతున్నాడు. ఇంట్లో పరిస్థితుల వల్ల, నాకు నేనే పిచ్చోడిలా అనిపిస్తున్నా అమ్మ. నా కోసం మీరు ఇంత చేశారు. నేను మాత్రం మిమ్మల్ని బాధపెడుతూనే ఉన్నా. మీ నిద్ర, ఆరోగ్యం అన్నీ నావల్లే పోతున్నాయి. బతకాలి అంటేనే భయం వేస్తోం దమ్మా.. నా గురించి కాదు, ఇంకా ఎంత కాలం మిమ్మల్ని బాధ పెడతా అని. నా లాంటి పిచ్చోడు ఉండకూడదు. బతుకుదామనే ఆశ ఉన్నా కూడా ఇంత అదృష్టం కూడా ఉండదు. అందుకే మీరు ఆనందంగా ఉండటమే నాకు కావాలి. నన్ను క్షమించండి డాడీ, అమ్మ. సారీ రా తమ్ముడు.. నీకు ఎప్పుడు ఒక అన్నలా కూడా ఉండలేకపోయా. కానీ ఒక్కటి అమ్మ.. మీ ముగ్గురే నా జీవితం. మీరంటే అంత ఇష్టం. మీరు ఆనందంగా ఉంటేనే నేను ఆనందంగా ఉంటా. సారీ.

# కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచారం కేసులో దోషికి జీవితఖైదు




**కోల్‌కతా :**దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆర్‌జీకార్ వైద్య కళాశాల ట్రెయినీ డాక్టర్‌పై లైంగిక దాడి, హత్య కేసులో కోల్‌కతా కోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసులో అరెస్టయిన సంజయ్ రాయ్ న్యాయస్థానం శనివారం దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా అతడికి కోల్‌కతాలోని సీల్దా కోర్టు శిక్ష ఖరారు చేసింది. దోషి సంజయ్ రాయ్‌కి జీవితఖైదు విధించింది. అతడికి రూ.50 వేలు జరిమానా కూడా విధించింది. అంతేకాదు బాధిత కుటుంబానికి రూ.17లక్షల పరిహారం ఇవ్వాలని పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. అయితే, కోర్టు తీర్పుపై బాధిత కుటుంబ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దోషికి మరణశిక్ష విధించాలంటూ వైద్యురాలి తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.కాగా, 2024 ఆగస్టు 9న కోల్‌కతాలోని ఆర్‌జీకార్ ఆసుపత్రిలో సెమినార్ రూమ్‌లో ఒంటరిగా నిద్రిస్తున్న జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం కాగా ఆర్‌జీకార్ దవాఖాన డాక్టర్లు, వైద్య విద్యార్థులు సుదీర్ఘకాలం ఆందోళనలు నిర్వహించారు. ఘటన అనంతరం ఆసుపత్రి ఆవరణలోని సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా సంజయ్‌ను ఆగస్టు 10న కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఈ కేసును సీబీఐ విచారించింది. ప్రధాన నిందితుడిగా సంజయ్ రాయ్ పేరును ఛార్జ్‌షీట్‌లో చేర్చి కోర్టుకు సమర్పించింది. దీనిపై గత వారం విచారణ జరిపిన కోల్‌కతాలోని సీల్దా కోర్టు..

# కుమారుడు ఆత్మహత్య.. తట్టుకోలేక గుండెపోటుతో తల్లి మృతి




**భోపాల్:** ఉద్యోగం రాలేదన్న మనస్తాపంతో ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయం తెలిసి అతడి తల్లి గుండెపోటుతో మరణిం చింది. తల్లి, కుమారుడు మరణించిన సమా చారం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో ఈ సంఘటన జరిగింది. 33 ఏళ్ల మనీష్ రాజ్‌పుత్ ప్రభుత్వ ఉద్యోగాల కోసం చాలా పరీక్షలు రాశాడు. ఏ ఉద్యోగం రాకపోవడంతో తీవ్ర మనస్తాపం చెందాడు. ఈ నేపథ్యంలో జనవరి 18న శనివారం రాత్రి వేళ ఇంట్లో విషం సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు మనీష్‌ను వెంటనే ఆసుపత్రికి తరలించారు.కాగా, మనీష్ చికిత్స పొందుతూ ఆదివారం మరణించాడు. అయితే కుమారుడి మరణవార్త తెలిసి అతడి తల్లి రాధా గుండెపోటుతో కుప్పకూలి చనిపోయింది. ఈ నేపథ్యంలో ఆ కుటుంబంలో విషాదం నెలకొన్నది. రాధా పెద్ద కుమారుడు అనిల్ ఈ విషయాన్ని పోలీసులకు తెలిపాడు. దీంతో వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇస్కాన్ ఏనుగులకు వంతారా చేయూత




**ముంబై:** అనంత్ అంబానీ ఔదర్యం ప్రదర్శించాడు. జంతు సంరక్షణ కేంద్రం వంతారాకు.. కొత్తగా రెండు ఏనుగుల్ని తీసుకురానున్నారు. కోల్‌కతా సమీపంలోని మాయాపూర్‌లో ఉన్న ఇస్కాన్‌లో రెండు ఏనుగులు ఉన్నాయి. 18 ఏళ్ల బిష్ణుప్రియ, 26 ఏళ్ల లక్ష్మీప్రియాలను.. ఇప్పుడు వంతారా జంతు సంరక్షణ కేంద్రానికి తీసుకున్నారు. ఇక నుంచి ఆ ఏనుగుల బాగోగులు అక్కడే చూసుకోనున్నారు.గత ఏప్రిల్‌లో మావోతుపై బిష్ణుప్రియా దాడి చేసింది. ఈ నేపథ్యంలో దాని సంరక్షణ చూసుకునేందుకు అనంత్ అంబానీ ముందుకు వచ్చారు. ప్రత్యేకమైన కేర్ అవసరమన్న విషయాన్ని
ఆ సంఘటన చెబుతోందని వంతారా పేర్కొ న్నది. ఏనుగులకు సహజసిద్ధమైన పరిస్థితుల్ని వంతారాలో కల్పించనున్నారు. వెటర్నరీ కేర్ తీసుకో నున్నారు.వంతారా కేంద్రంలో ఉన్న ఇతర ఏనుగులతో కలిసే విధంగా ఆ కొత్త ఏను గుల్ని తీర్చుదిద్దుతారు. లక్ష్మీప్రియా, బిష్ణుప్రియా ఏనుగులు ఇస్కాన్‌లో జరిగే వేడుకలకు వాడు కుంఉటన్నారు. అయితే ఇటీవల ఓ ఏనుగు మావోతుపై అటాక్ చేసింది. ఈ నేపథ్యంలో వాటిని తరలిస్తున్నారు.

# చివరికి కాళేశ్వరమే దిక్కయింది.. గంగా ప్రవాహంలో కొట్టుకుపోయిన కాంగ్రెస్ అబద్ధాలు



**హైదరాబాద్ :** అపర భగీరథుడు కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన రంగ నాయక సాగర్ నిండు కుండలా మా రింది. ఎటు చూసినా గోదావరి జలాలతో రైతుల కన్నీళ్లు ఉప్పొంగుతున్నాయి. ఇక పంటలకు ఢోకా ఉండదనే భరోసాతో అన్నదాతల హృదయాలు ఆనందంతో శివతాండవం చేస్తున్నాయి. నిలువెల్లా విషంతో తినే కంచంలో మట్టిపోసినట్లు.. కేసీఆర్, కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కాంగ్రెస్ నేతలు నిత్యం అబద్ధాలు ప్రచారం చేశారు. కాళేశ్వరం వల్ల నయా పైసా ఉపయోగం లేదని కారుకూతలు కూశారు. కానీ, చివరికి కాంగ్రెస్ మాటలు నీటి మూటలు అని రుజువు చేస్తూ.. వందలాది కిలోమీటర్లు ప్రయాణించిన గోదావరి గంగ వడివడిగా రంగనాయక సాగర్‌కు చేరింది.అయితే నంది, నారాయణపూర్ రిజర్వాయర్లలో నీటిని నింపడానికి బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుబంధంగా నిర్మించిన నంది పంప్ హౌసే ఇప్పుడు దిక్కయింది. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నందిమేడారంలోని నంది, కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలోని నారాయణపూర్ రిజర్వాయర్లకు ఎల్లంపల్లి నీటిని తరలించేందుకు మళ్లీ కాళేశ్వరం ప్రాజెక్టులోని నంది పంప్ హౌస్ మోటర్లే వాడాల్సి పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ హయాంలో ఎల్లంపల్లి ప్రాజెక్టుకు అనుబంధంగా నిర్మించిన వేమునూర్ వద్ద ఎల్లంపల్లి పంప్ హౌస్‌లో రెండు మోటర్లు మొరాయించడంతో మళ్లీ నంది పంప్ హౌస్ మోటర్లనే అధికారులు వినియోగిస్తున్నారు. ఇక నుంచి దాని ద్వారానే నీటిని ఎత్తిపోయాలని అధికారులు నిర్ణయించారు.ఈ మేరకు మాజీ మంత్రి హరీశ్‌రావు స్పందిస్తూ.. ఇది కాళేశ్వరం సృష్టించిన అపురూప దృశ్యం. అద్భుత జల సౌందర్యం. కాళేశ్వరాన్ని బద్నాం చేస్తున్న కబోదుల్లారా.. కన్నులు తెరిచి ఈ సుందర దృశ్యం చూడండి. కాళేశ్వరం తెలంగాణకు ప్రాణధార అనే సత్యాన్ని చెరిపేయలేమని గుర్తించండి. ప్రతి నీటి చుక్కలో ఉన్న కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేయడం నీ తరం కాదు చిట్టి నాయుడు అని ఎక్స్ వేదికగా స్పందించారు.

# లాభాల్లో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు.. సెనెక్స్ 454 పాయింట్లు జంప్



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలతో మార్కెట్లు లాభపడ్డాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 76,978.53 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ప్రారంభంలోనే సెన్సెక్స్‌పాయింట్లకుపైగా పెరిగింది. చివరి వరకు అదే ఊపును కొనసాగించాయి. ఇంట్రాడేలో 76,584.84 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. 77,318.94 పాయింట్ల గరిష్ఠానికి చేరింది. చివరకు 454.11 పాయింట్ల లాభంతో.. 77,073.44 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 141.55 పెరిగి.. 23,344.75 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో దాదాపు 2,399 షేర్లు లాభపడ్డాయి.మరో 1,492 షేర్లు నష్టపోయాయి. నిఫ్టీలో కోటక్ మహీంద్రా బ్యాంక్, విప్రో, బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టీపీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్ లాభపడ్డాయి. ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, శ్రీరామ్ ఫైనాన్స్, ట్రెంట్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, అదానీ పోర్ట్స్ నష్టపోయాయి. ఆటో, ఎఫ్ఎంసీజీ మినహా ఇతర అన్ని సూచీలు బ్యాంక్, మీడియా, మెటల్, క్యాపిటల్ గూడ్స్, పీఎస్‌యూ, టెలికాం, పవర్, పీఎస్‌యూ బ్యాంక్ ఒకటి నుంచి రెండుశాతం వరకు పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.66 శాతం పెరిగింది. స్మాల్ క్యాప్ ఇండెక్స్ దాదాపు ఒకశాతం పైకి కదిలింది.

# మైలారం గ్రామంలో ఉద్రిక్తత.. ప్రొఫెసర్ హరగోపాల్ అరెస్ట్



**నాగర్‌కర్నూల్ :** ఎన్నికల్లో గెలిచాక ఆరు హామీలతో పాటు ఏడో హామీగా ప్రజాస్వామ్యానికి పాటుపడుతామని, ప్రజల నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ.. తీరా గెలిచాక అప్రజాస్వామికంగా ప్రవర్తిస్తున్నది. శాంతి యుతంగా కొనసాగుతున్న ప్రజా ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతూ కాంగ్రెస్ పార్టీ మార్క్ పరిపాలనను అమలు చేస్తున్నది. తాజాగా నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూర్ మండలం మైలారం గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. మైనింగ్‌కు వ్యతిరేకంగా గ్రామస్తులు పోలీసులను ఊరిలోకి రానీయకుండా అడ్డుకుంటున్నారు. ముళ్ల కంపలు వేసి మహిళలు, గ్రామస్తులు నిరసన తెలిపారు.పోలీసులకు, గ్రామస్తులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడంతో ఓ మహిళ సృహతప్పి పడిపోయింది.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## అంకుల్ టీ తాగుదాం' పిలిపించి బుక్ చేసిన కిలేడీ



**అమరావతి :** మొత్తంగా పట్టువదలని విక్రమార్కుల మాదిరి ప్రయత్నించిన పోలీసులకు ఈ కిలేడీ తాజాగా దొరికేసింది. ఆమెను ఆదివారం బ్యాడరహళ్లి పోలీసులు అరెస్టు చేశారు.ఆయనకు 57 ఏళ్లు. ఆమెకు 21 ఏళ్లు. తెలిసిన అమ్మాయే. ఇతగాడు కాంట్రాక్టర్. ప్రైవేట్ కాంట్రాక్టు పనులు చేస్తూ ఉంటాడు. అంకుల్.. అంకుల్ అంటూ అప్యాయంగా పలుకరిస్తుంది. ముచ్చటగా మాట్లాడుతుంటుంది. ఇదిలా ఉంటే.. సదరు అమ్మాయి.. తాజాగా తన ఇంటికి కొన్ని సివిల్ పనులు ఉన్నాయని.. వాటికి సంబంధించిన విషయాల గురించి మాట్లాడుకోవటానికి ఇంటికి రావాలంటూ ఆహ్వానించింది.తెలిసిన అమ్మాయి.. పని కూడా ఉందనుకొని.. టీ కోసం ఇంటికి ఆహ్వానించిన ఆమె ఇంటికి వెళ్లాడు. ఆ క్రమంలో మరింత అడ్వాన్స్ అయిన ఆ అమ్మాయితో ఉండకూడని పరిస్థితుల్లో ఉన్నప్పుడు అక్కడకు కొందరు యువకులు హటాత్తుగా ప్రత్యక్షమయ్యారు. వీరిద్దరిని బెదిరించారు. డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే.. వారిద్దరి వ్యవహారాన్ని బయటపెడతామని బ్లాక్ మెయిల్ చేశారు.చేసేది ఏమీ లేకపోవటంతో భయంతో వారు అడిగిన డబ్బులు ఇచ్చేశాడీ వ్యక్తి. బతుకుజీవుడా అని బయటపడిన అతడికి.. తనను హనీట్రాప్ చేశారన్న విషయాన్ని గుర్తించాడు. పోలీసుల వద్దకు వెళ్లి.. జరిగింది జరిగినట్లుగా చెప్పేసి.. కంప్లైంట్ ఇచ్చారు. రంగంలోకి దిగిన పోలీసులకు సదరు యువతి పరారీలో ఉందన్న విషయాన్ని గుర్తించారు.

మొత్తంగా పట్టువదలని విక్రమార్కుల మాదిరి ప్రయత్నించిన పోలీసులకు ఈ కిలేడీ తాజాగా దొరికేసింది. ఆమెను ఆదివారం బ్యాడరహళ్లి పోలీసులు అరెస్టు చేశారు. ఇదే కేసుకు సంబంధించి మరో ముగ్గురిని కూడా అరెస్టు చేశారు. ఈ ఉదంతం గురించి తెలిసిన తర్వాత అర్థమయ్యేది ఒక్కటే.. ఎవరైనా కావొచ్చు..కాస్త జాగ్రత్తగా మాత్రం ఉండాలని.

## మాజీ చీఫ్ సునీల్ కోసం పక్కా వ్యూహం? తులసిబాబు కంపెనీకి రూ. 3 కోట్లు చెల్లింపులు

**అమరావతి :** సీఐడీ మాజీ చీఫ్ సునీల్ అవినీతికి పాల్పడ్డారంటూ ప్రభుత్వం మరో కేసును తెరపైకి తెచ్చింది.పోలీసు హౌసింగ్ బోర్డు మేనేజింగ్ డైరెక్టరుగా ఉండగా, డ్యాష్ బోర్డు తయారుచేసేందుకు టెండర్లలో అక్రమాలకు పాల్పడ్డారని, నిబంధనలకు విరుద్ధంగా మూడు కోట్ల రూపాయలు చెల్లించారని ఆరోపిస్తూ మరో అభియోగం నమోదు చేసేందుకు రంగం సిద్ధం చేస్తోంది. ఇప్పటికే ఆయన సర్వీసు నిబంధనలు ఉల్లంఘించారని ఆరోపిస్తూ విచారణకు ఆదేశించింది. తాజాగా అవినీతికి పాల్పడ్డారంటూ మరో అంశాన్ని వెలుగులోకి తేవడం ద్వారా ఎట్టిపరిస్థితుల్లోనూ సునీల్ కుమారును విడిచిపెట్టే ప్రసక్తే లేదని సంకేతాలు పంపినట్లైంది.డిప్యూటీ స్పీకర్ రఘురామక్రిష్ణంరాజుపై కస్టోడియల్ టార్చర్ కేసులో సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమారుకు వ్యతిరేకంగా ఎలాంటి సాక్ష్యాధారాలు లభించక పోవడంతో ప్రభుత్వం ప్లాన్ బీ అమలు చేయాలని చూస్తోంది. గత ప్రభుత్వంలో వైసీపీకి అనుకూలంగా వ్యవహరించి టీడీపీ నేతలు, కార్యకర్తలను వేధింపులకు గురిచేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐపీఎస్ అధికారి సునీల్ కుమారుపై ఎలాగైనా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం పంతం పట్టిందని అంటున్నారు. కార్యకర్తలు, నాయకుల నుంచి విపరీతమైన ఒత్తిడి ఉండటం, రఘురామ కేసులో ఆయనకు వ్యతిరేకంగా ఆధారాలు లభించకపోవడంతో కొత్త కేసులు తెరమీదకు తెస్తోందని అంటున్నారు. దీంతో గత ప్రభుత్వంలో సునీల్ కుమారు జరిపిన ప్రభుత్వ ఆర్థిక లావాదేవీలపై ఆరా తీస్తోంది.ప్రస్తుతం వీఆర్ లో ఉన్న సునీల్ కుమారుపై ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉంది. గత ప్రభుత్వంలో అప్పటి వైసీపీ పెద్దలు చెప్పినట్లు చేశారని అభియోగాలు ఎదుర్కొంటున్న సునీల్ కుమార్ ను తేలిగ్గా వదలొద్దని కూటమి పార్టీల నేతలు డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఆయనకు వ్యతిరేకంగా బలమైన కేసులు పెట్టేలా వ్యూహం రచిస్తోంది. రఘురామ కేసు ఒకవైపు విచారణలో ఉండగానే, అవినీతి వ్యవహారాలను తవ్వితీస్తోంది. ఇందులో భాగంగా గతంలో పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ, వైస్ చైర్మనుగా పనిచేసిన సునీల్ కుమార్ ఆ శాఖకు డాష్ బోర్డు తయారు చేయించాలని నిర్ణయించారు. ఇందుకోసం 2019 జనవరి 30న ఈ టెండర్లను ఆహ్వానించారు. అయితే ఈ టెండర్ల ఖరారులో నిబంధనలు పాటించలేదని తాజాగా ప్రభుత్వం గుర్తించింది.ఒక టెండర్ ఖారారు కావాలంటే మూడు దరఖాస్తులు కచ్చితంగా రావాల్సివుంటుంది. అయితే పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డ్యాష్ బోర్డు తయారీ కోసం కేవలం రెండు సంస్థలే దరఖాస్తు చేసుకున్నాయి. నిబంధనల ప్రకారం మరోమారు టెండర్ నోటిఫికేషన్ ఇవ్వాల్సివుండగా, ఎండీ హోదాలో సునీల్ కుమార్ తుది నిర్ణయం తీసుకున్నారని ప్రభుత్వం చెబుతోంది.



## ప్రయాగ్ రాజ్ లో పేలిన 2 గ్యాస్ సిలిండర్లు.. లక్కీగా బయటపడ్డారు

**ఉత్తరప్రదేశ్:**అగ్నిప్రమాదం గురించిన వివరాల్ని పోలీసులు వెల్లడించారు. 'మహా కుంభమేళాలో సెక్టార్ 19 వద్ద గుడారంలో 2 గ్యాస్ సిలిండర్లు పేలాయి.యావత్ ప్రపంచం ఆసక్తిగా మాట్లాడుకుంటున్న మహా కుంభమేళాలో అనూహ్య ఘటన చోటు చేసుకుంది. ఆదివారం భక్తుల కోసం ఏర్పాటు చేసిన శిబిరంలో రెండు గ్యాస్ సిలిండర్లు పేలిపోయాయి. దీంతో పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. ఈ తీవ్రత ఎంతంటే 30 టెంట్లు కాలిపోయాయి.అయితే.. అప్రమత్తంగా ఉన్న అగ్నిమాపక సిబ్బంది కారణంగా మంటల్ని వెంటనే అదుపులోకి తీసుకొ చ్చారు. భారీగా పొగలు వ్యాపించటంతో ఆందోళన వ్యక్తమైనా.. తీవ్రత పెద్దగా లేకపోవటం.. ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లకపోవటంతో అందరూ గట్టిగా ఊపిరి పీల్చుకున్నారు.రెండు సిలిండర్లు పేలిన ఘటనతో ఆందోళనకు గురైన భక్తులు.. ఘటనా స్థలం నుంచి పరుగులు తీశారు. ఈ ఘటన గురించి సమాచారం అందు కున్నంతనే యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఘటనా స్థలాన్ని సందర్శి ంచారు. మంటల్ని అదుపులోకి తీసుకొ చ్చి నట్లుగా వెల్లడిం చారు. సెక్టార్ 19లో జరి గిన ఈ అగ్ని ప్రమాదం కాస్తంత ఆందోళనకు గురి చేసి ంది. అగ్నిప్రమాదం గురించిన వివ రాల్ని పోలీసులు వెల్లడించారు. 'మహా కుంభమేళాలో సెక్టార్ 19 వద్ద గుడారంలో 2 గ్యాస్ సిలిండర్లు పేలాయి. దీంతో మంటలు ఇతర గుడారాలకు వ్యాపించాయి. భద్రతా ఏర్పాట్లలో భాగంగా ముందస్తుగా ఉంచిన అగ్నిమాపక వాహనాలు వెంటనే రంగంలోకి దిగాయి. ఘటనా స్థలానికి చేరుకుని చేశాయి.



## జల సంఘం వెనకడుగు!.. పోలవరం పనులపై అయోమయం?



**అమరావతి :** ఏపీ జీవనాడి పోలవరం పనులు మూడు అడుగులు ముందుకు.. ఆరు అడుగులు వెనక్కు అన్న చందంగా మారుతున్నాయి.ఏపీ జీవనాడి పోలవరం పనులు మూడు అడుగులు ముం దుకు.. ఆరు అడుగులు వెనక్కు అన్న చందంగా మారుతున్నాయి. ప్రాజెక్టులో కీలకమైన డయా ఫ్రంవాల్ నిర్మాణానికి ఇటీవల ఓకే చెప్పిన కేంద్ర జల సంఘం రెండు రోజుల్లోనే తన మనసు మార్చుకుంది. నిర్మాణ సంస్థ బావర్ ప్రతిపాదించిన టీ-5 ప్లాస్టిక్ మిశ్రమాన్ని వాడొద్దని ఆదేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. అంతర్జాతీయ నిపుణులు ప్రతిపాదించిన టీ-16 మిశ్రమంపైనా కేంద్ర జల సంఘం సందిగ్ధావస్థేనే ఎదుర్కొంటోంది. దీంతో డయాఫ్రంవాల్ నిర్మాణానికి ఏ కాంక్రీటు వాడాలనే విషయమై అయోమయ పరిస్థితి నెలకొంది.

# కాపులపై కూటమి స్టాండ్ కు జోగయ్య డెడ్ లైన్.. తెరపైకి పవన్ మాట!

**అమరావతి :** కాపు రిజర్వేషన్స్ కి సంబంధించి ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు హరిరామ జోగయ్య లేఖ రాశారు.ఏపీలో గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో కాపు సంక్షేమ శాఖ అధ్యక్షుడు, మాజీ మంత్రి చేగొండి హరిరామ జోగయ్య రాసిన బహిరంగ లేఖలు తీవ్రస్థాయిలో హల్ చల్ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కాపు రిజర్వేషన్స్ కి సంబంధించి తన ఆమరణ నిరాహార దీక్ష సమయంలో ఇచ్చిన మాటను పవన్ నిలబెట్టుకోవాలని ఓ లేఖ రాశారు.అవును... కాపు రిజర్వేషన్స్ కి సంబంధించి ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు హరిరామ జోగయ్య లేఖ రాశారు. ఈ లేఖలో 08-03-2019న టీడీపీ హయాంలో ఇచ్చిన జీవో నెంబర్ 45తో చట్టం నెంబర్ 14 ప్రకారం ఎకనామిక్ వీకర్ సెక్షన్ (ఈడబ్ల్యూఎస్) కోటాలో కాపులకు 5 శాతం రిజర్వేషన్స్ కల్పించడం జరిగిందని జోగయ్య గుర్తు చేశారు.అయితే... తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ



ప్రభుత్వం కాపుల పట్ల కక్షపూరితంగా వ్యవహరించిందని.. ఆ ఐదు శాతం రిజర్వేషన్ ను అమలు చేయలేదని.. ఈ సమయంలో.. కాపులకు ఈ డబ్ల్యూఎస్ కోటాలో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలంటూ కాపు సంక్షేమ సేన హైకోర్టును ఆశ్రయించిందని తెలిపారు.అయితే... ఈ పిటిషన్ కు గత వైసీపీ ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేస్తూ.. 5 శాతం రిజర్వేషన్ అమలు చేయకూడదని అభ్యంతరం తెలిపిందని అన్నారు. ఈ సమయంలో కూటమి ప్రభుత్వం ఈ మేరకు ఐదు శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందిగా హైకోర్టులో రివైజ్ కౌంటర్ దాఖలు చేయాలని కోరారు.ఎందుకంటే... డిసెంబర్ 4న హైకోర్టులో జరిగిన విచారణలో గత వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన కౌంటర్ నే సమర్థిస్తూ ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ ప్రస్థావించారని.. ఈ క్రమంలో ఈనెల 28న న్యాయస్థానంలో తదుపరి విచారణ జరగనుందని.. ఈ లోపు కూటమి ప్రభుత్వం కాపు రిజర్వేషన్స్ పట్ల తమ స్టాండ్ ఏమిటో చెప్పాలని జోగయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా... గతంలో చంద్రబాబు కాపులకు కల్పించిన ఐదు శాతం రిజర్వేషన్ ను అమలు చేయాలని కోరారు. గతంలో తాను ఈ విషయంపై నిరాహార దీక్ష చేసినప్పుడు ఈ అంశంపై కలిసి పని చేద్దామని, దీక్ష విరమించాలని తనకు ఇచ్చిన మాటను పవన్ నిలబెట్టుకోవాలని జోగయ్య తాజా లేఖలో పేర్కొన్నారు.

# చంద్రబాబుకు మైదుకూరు విష్ణు వందన వినతులు.. 24 గంటల్లో ఫలితం వచ్చేసింది

**అమరావతి :** తాజాగా అలాంటి ఉదంతమే మరొకటి చెప్పాలి. వైఎస్సార్ కడప జిల్లా మైదుకూరులో ఇటీవల పర్యటించిన సంధ్బంగా చంద్రబాబు.. అక్కడ విష్ణుప్రియ అనే మహిళ ఇంటికి వెళ్లారు.గత ఎన్నికల్లో బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఏపీ సీఎం చంద్రబాబులో మార్పు కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. అంతకు ముందు ఐదేళ్లు ప్రతిపక్ష నేతగా వ్యవహరించిన వేళలో ఆయనకు ఎదురైన చేదు అనుభవాలు ఆయన తీరును మార్చేసినట్లుగా చెప్పాలి. సందర్భం ఏదైనా.. తన నోటి నుంచి హామీ వచ్చినంతనే సూపర్ స్పీడ్ తో జరిగేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తాజాగా అలాంటి ఉదంతమే మరొకటి చెప్పాలి. వైఎస్సార్ కడప జిల్లా మైదుకూరులో ఇటీవల పర్యటించిన సంధ్బంగా చంద్రబాబు.. అక్కడ విష్ణు వందన అనే మహిళ ఇంటికి వెళ్లారు.స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాంలో భాగంగా విష్ణు వందన ఇంటికి వెళ్లారు. ఆమె ప్రత్యేకత ఏమంటే.. తడిపొడి చెత్తను వేరు చేయటం.. చెత్తతో సంపదను క్రియేట్ చేస్తూ.. ఇంటి ఆవరణలో కూరగాయల సాగు చేస్తున్న ఆమెను చంద్రబాబు అభినందించారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించటంతో పాటు.. తమకు సాయం చేయాలని కోరుతూ వినతిపత్రాల్ని అందజేశారు. ఆ ఫ్యామిలీ నుంచి మొత్తం ఆరు వినతులు రాగా.. రెండింటిని 24 గంటల్లోనే నెరవేర్చటం ఆసక్తికరంగా మారింది.విష్ణు వందన మామకు పింఛను మంజూరు చేయటంతో పాటు..

ఆమె భర్త వీరప్రసాద్ కు ఉపాధి కోసం వెల్డింగ్ మిషన్ ను పంపిణీ చేశారు. అనారోగ్యంతో ఉన్న ఆమె తోడికోడలు ఉమాలక్ష్మీదేవికి ఇంటి వద్దే చికిత్స అందజేశారు. ఇక.. ఆమె కోరిన ఉద్యోగం.. తోడికోడలు ఉమా లక్ష్మీదేవి భర్తకు వాహనాన్ని కొనేందుకు ఆర్థిక సాయం.. సుబ్బారాయుడి కుమార్తె కుమారుడు నీరజ్ చంద్ కు జాబ్ విషయాల్ని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ శ్రీధర్ ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం కలెక్టర్ చొరవ తీసుకొని.. సీఎం ఇచ్చిన హామీలు నెరవేర్చిన తీరు ఆసక్తికరంగా మారాయి.గతానికి భిన్నంగా సూపర్ స్పీడ్ తో సమస్యలకు పరిష్కారాలు లభించటం చంద్రబాబు ఇమేజ్ ను పెంచుతుందని చెప్పాలి.



# జమ్మూకాశ్మీర్‌లో అంతుచిక్కని మరణాలపై విచారణ.. మెట్లబావి దగ్గర భద్రతా సిబ్బంది మోహరింపు

**జమ్మూకాశ్మీర్:**జమ్మూకాశ్మీర్‌లోని మారుమూల గ్రామంలో మూడు కుటుంబాలకు చెందిన 17 మంది స్వల్ప వ్యవధిలోనే మృత్యువాత చెందడం సంచలనంగా మారింది జమ్మూకాశ్మీర్‌లోని మారుమూల గ్రామంలో మూడు కుటుంబాలకు చెందిన 17 మంది స్వల్ప వ్యవధిలోనే మృత్యువాత చెందడం సంచలనంగా మారింది. ఈ మరణాలకు గల కారణాలు ఇప్పటివరకు తెలియలేదు. దీనిపై అధికారుల దర్యాప్తు కొనసాగుతోంది. మరోవైపు ఈ మరణాలకు కారణంగా భావిస్తున్న మెట్ల బావి సమీప ప్రాంతాన్ని అధికారులు సీజ్ చేశారు.బావిలోని నీటిలో పురుగులు మందుల ఆనవాళ్లు కనిపించినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే మెట్ల బావి దగ్గర 24 గంటలు భద్రతా సిబ్బందిని అధికారులు మోహరించారు. రాజోలి జిల్లాలోని భాదల్ గ్రామంలోని మెట్ల బావికి కంచె ఏర్పాటు చేయాలని, ముగ్గురు భద్రతా సిబ్బందిని 24 గంటలపాటు అక్కడ మొహరించాలని అదనపు డిప్యూటీ కమిషనర్ దిల్ మీర్ ఆదేశించారు. బాదల్ గ్రామంలోని బావి



నుండి సేకరించిన నీటి నమూనాలలో పురుగుల మందుల ఉనికిని నిర్ధారించారు. దీంతో ఆ మెట్ల భావిని మూసివేయాలని నిర్ణయించారు.ఈ మెట్ల బావిలో నీటిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరూ వినియోగించకూడదని అదనపు డిప్యూటీ కమిషనర్ దిల్ మీర్ ఆదేశించారు. బాధల్ గ్రామంలో మరణాలకు గల కారణాన్ని తెలుసుకునేందుకు అంతర్ మంత్రిత్వ బృందాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఆదేశించారు. కాగా జమ్మూలోని ఎస్ఎంజిఎస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహమ్మద్ అస్లాం కుమార్తె యాస్మిన్ కౌసర్ కూడా అంతుచిక్కని వ్యాధితో మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు.డిసెంబర్ 7-12 తేదీలు మధ్య గ్రామంలోని రెండు కుటుంబాలకు చెందిన తొమ్మిది మంది మృతిచెందిన విషయం తెలిసిందే. ఇటీవల జమ్మూకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా జమ్ము కాశ్మీర్ ఆరోగ్యశాఖతోపాటు ఇతర విభాగాలు ఈ మరణాలపై దర్యాప్తు చేస్తున్నాయని వెల్లడించారు. అయితే, ఈ మరణాలకు ఖచ్చితమైన కారణం ఇంకా తెలివి రాలేదన్నారు. బాధితులు తొలుత జ్వరం, తలనొప్పి, వికారం, స్పృహ కోల్పోవడం లాంటి సమస్యలతో ఆసుపత్రికి వచ్చారని, చికిత్స పొందుతూ కొద్ది రోజులకే మృతి చెందారని మనోజ్ సిన్హా వివరించారు. ఈ రాష్ట్రంలో సంకలనంగా మారిన ఈ వ్యవహారంపై ప్రస్తుతం విచారణ కొనసాగుతోంది. ఈ విచారణ నేపథ్యంలోనే మరణానికి కారణంగా భావిస్తున్న మెట్ల బావి వద్ద సిబ్బందిని మోహరించారు.

# లోకేష్ డిప్యూటీ సీఎం అవ్వాలంటే... పవన్ సీఎం అవ్వాల్సిందేనా..?



**అమరావతి :** దీనిపై తాజాగా జనసేన నేతలు స్పందిస్తున్నారు. ఇందులో భాగంగా స్పందించిన కిరణ్ రాయల్.. ఈ వ్యవహారంపై సంచలన వ్యాఖ్యలు చేశారు.ఏపీ రాజకీయాల్లో ఓ ఆసక్తికరమైన చర్చ తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా... కూటమి ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ తరుపున నారా లోకేష్ ని ఉప ముఖ్యమంత్రి చేయాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. ఈ మేరకు కడప జిల్లాకు చెందిన టీడీపీ నేత శ్రీనివాసులు రెడ్డి ఈ విషయాన్ని మొట్టమొదటిసారిగా ప్రతిపాదించారని అంటున్నారు.అనంతరం పలువురు టీడీపీ నేతలు ఈ ప్రతిపాదనను బలపరుస్తూ మీడియా ముందు స్పందిస్తున్నారు.. సోషల్ మీడియాలో పలు పోస్టులు పెడుతున్నారు. ఈ మేరకు టీడీపీ భవిష్యత్తుపై కార్యకర్తలకు సరైన క్లారిటీ ఇచ్చే క్రమంలో నారా లోకేష్ ను ఉప ముఖ్యమంత్రి చేయాలని పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు స్పందిస్తున్నారు.ఇందులో భాగంగా... తెలుగుదేశం పార్టీ తరుపున ఏపీకి ఉప ముఖ్యమంత్రిగా నారా లోకేష్ ను ఎంపిక చేయాలని.. జగన్ సీఎం కావాలని, పవన్ కల్యాణ్ కూడా సీఎం కావాలని ఆయా పార్టీల కార్యకర్తలు ఎలాగైతే కోరుకుంటారో.. అదేవిధంగా టీడీపీ కార్యకర్తలు కూడా లోకేష్ ఉప ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని పిఠాపురం టీడీపీ నేత వర్మ చెబుతున్నారు.దీంతో... ఈ విషయం ఒక్కసారిగా ఏపీ రాజకీయాల్లో వైరల్ గా మారింది. అయితే... ఇదంతా పవన్ కు చెక్ పెట్టడానికి చంద్రబాబు చేస్తున్న వ్యూహాల్లో భాగం అనే కామెంట్లు విపక్షాల నుంచి వినిపిస్తున్నాయని అంటున్నారు. దీనిపై తాజాగా జనసేన నేతలు స్పందిస్తున్నారు. ఇందులో భాగంగా స్పందించిన కిరణ్ రాయల్.. ఈ వ్యవహారంపై సంచలన వ్యాఖ్యలు చేశారు.

అవును... ఏపీలోని కూటమి ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ తరుపున ఏపీకి ఉప ముఖ్యమంత్రిగా నారా లోకేష్ ను ఎంపిక చేయాలనే ప్రతిపాదన తెరపైకి రావడంతో.. టీడీపీ నేతలు ఈ ప్రతిపాదనకు బలం చేకూరుస్తూ కామెంట్లు చేస్తున్నారు. ఈ సమయంలో స్పందించిన జనసేన నేత కిరణ్ రాయల్... కడప జనసేన నుంచి సరికొత్త ప్రతిపాదన తెరపైకి తెచ్చారు.ఇందులో భాగంగా... కడప జనసేన తరుపున తాము కూడా పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి కావాలని.. నారా లోకేష్ ఉప ముఖ్యమంత్రి అవ్వాలని.. చంద్రబాబు కేంద్ర రాజకీయాల్లోకి వెళ్లాలని తాము కూడా అనుకుంటున్నట్లు తెలిపారు. ఆ విధంగా చంద్రబాబు కేంద్రంలో.. పవన్ సీఎంగా.. లోకేష్ ఉప ముఖ్యమంత్రిగా ఉండాలని తమకోరిక అని అన్నారు.

## నేటి నుండి 23 వరకు మణికొండలో వార్డు సభలు

### మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్



**రాజేంద్రనగర్:**ప్రజా పాలనలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలన అలాగే గతంలో అర్జీలు సమర్పించని వారి నుండి మళ్ళీ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..
నేటి నుండి 23 వరకు మణికొండ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులల్లో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం వార్డు సభలను నిర్వహించడం జరుగుందని,కావున మున్సిపల్ పాలకవర్గం సభ్యులు ప్రతి ఒక్కరు హాజరై ప్రజలకు పూర్తి సహకారాన్ని అందించి వార్డు సభలను విజయవంతం చేయాలనీ కోరారు.

## వార్డు సభలలో అవకతవకలు జరిగితే సహించేది లేదు

### మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు

### సీతారాం ధూళిపాళ





**మణికొండ :**నేడు మణికొండ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో నిర్వహించబోయే వార్డు సభలల్లోఅవకతవకలకు చోటు లేకుండా పారదర్శకంగా వార్డు సభలను నిర్వహించి నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు అందే విధంగా ప్రత్యేక చొరవ చూపాలని మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూళిపాల, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల ధనరాజ్,మహిళా విభాగం అధ్యక్షురాలు పట్లోళ్ల రూపారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ..ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల ఎంపిక పై నిర్వహించే వార్డు సభల విషయం పై ముందస్తుగా ఎలాంటి విస్తృత ప్రచారం కల్పించకుండా ఉన్నట్టుండి ఈరోజు నుంచి మూడు రోజుల వరకు వార్డు సభలను నిర్వహిస్తున్నామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ముందస్తుగా విస్తృత ప్రచారం కల్పిస్తే ప్రజలకు తెలిసేదని,అలా కాకుండా వార్డు సభలను నిర్వహించడం ఎంతవరకు సమంజసం అన్నారు.ఈ వార్డు సభలలో నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారికీ ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు అందేలా చూడాలన్నారు. అంతేకానీ ఒక పార్టీ వారికే మేలు చేసే విధంగా అధికారులు పూనుకుంటే,ఈ వ్యవహారంపై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## గ్రామసభల ద్వార లబ్ధిదారుల ఎంపిక

**– నేటి నుండి శుక్రవారం వరకు గ్రామ సభలు**




**మద్దూరు, (జనవరి 20) :**రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు మరియు రేషన్ కార్డుల లబ్ధిదారుల యొక్క వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాను ఆయా గ్రామాలలో నిర్వహించే గ్రామ సభలలో చదివి వినిపించి గ్రామసభల ఆమోదం అనంతరం లబ్ధిదారులను ఎంపిక చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించినట్లు మద్దూరు ఎంపీడీవో నరసింహారెడ్డి సోమవారం తెలిపారు. తేదీ 21/01/2025 నుండి 24/01/2025 మధ్య గ్రామసభలు ఉంటాయని కావున ఆయా గ్రామ పంచాయితీ కార్యదర్శులు గ్రామసభ తేదీలను గ్రామ/ మండలస్థాయి అధికారులకు, ప్రజా ప్రతినిధులకు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు ముందస్తు సమాచారం తెలియజేస్తూ గ్రామాలలో చాటింపు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.

## మాజీ మంత్రివర్యులు క్రీస్తు శేషులు ఎల్కోటి ఎల్లారెడ్డి వర్ధంతి ఘనంగా జరుపుకున్న ఊటుకూరు నాయకులు



**20/1/2025/ నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం :**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు పెద్దలు కీర్తిశేషులు శ్రీ ఎల్ కోటి ఎల్లారెడ్డి గారి పదవ వర్ధంతి సందర్భంగా పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

## వేద పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించిన

### డాక్టర్ వి విజయలక్ష్మి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ



**,షాద్ నగర్ జనవరి 20:**సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రము చించోడు, సబ్ సెంటర్ కిషన్ నగర్ ఏరియా లోని శ్రీ జగద్గురువు పం చా చార్య వీర శైవ ఆగమ పాఠశాలలో ని వేద పండితము నేర్చుకుంటున్నా విద్యా ర్థులకు షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరము నిర్వహించడం జరిగింది. ఈ పాఠశాలలో చదువుతున్న 105 మంది విద్యార్థులలో, 95 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి, వారిలో జలుబు, దగ్గు మరియు జ్వరం ఉన్న వారికి కావలసిన మందులను ఇవ్వడం జరిగింది. ఇందులో 33 మంది విద్యార్థులకు ల్యాబ్ పరీక్షలు నిర్వహించడం జరిగింది అని డాక్టర్ వి విజయలక్ష్మి తెలియజేశారు. తదుపరి జె. శ్రీనివాసులు హెల్త్ ఎడ్యుకేటర్ మాట్లాడుతూ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి, హ్యాండ్ వాష్ గురించి మరియు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్.ఎల్.హెచ్.పి వైద్య అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టరు ముస్తాక్ హమ్మద్, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, హెల్త్ సూపర్వైజర్ శ్రీ రమ, ల్యాబ్ టెక్నీషియన్ అశోక్ , ఏఎన్ఎం సుగుణ మరియు ఆశలు పాల్గొన్నారు.

# మద్దూరు మున్సిపాలిటీగా మారనుండటంతో కొందరికి మోదం మరికొందరికి ఖేదం



**మద్దూరు, (జనవరి 20) :**మద్దూరు ఉమ్మడి గ్రామపంచాయతీ మరియు రెనివట్ల గ్రామ పంచాయతీలను కలిపి మద్దూరు పట్టణ కేంద్రాన్ని మున్సిపాలిటీ గా మారుస్తూ రాష్ట్రప్రభుత్వం శనివారం గెజిట్ విడుదల చేయడంతో మద్దూరు ముఖచిత్రం మారనుందని పట్టణవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కావడంతో పురపాలికగా మారిన వెంటనే 100 కోట్ల రూపాయలతో మద్దూరు మున్సిపాలిటీని అభివృద్ధి చేయాలనే సంకల్పం తో ఉన్నట్టు మద్దూరు మండల కాంగ్రెస్ అంటున్నారు.దీంతో పట్టణవాసులు మద్దూరు రూపురేఖలు మారనున్నాయని భావిస్తున్నారు .ప్రధానంగా పట్టణంలోని సి సి రోడ్లతో పాటు మురుగునీటి కాలువలు, వీధి దీపాలు, పార్కులు, క్రీడా మైదానం వంటి ఇతర మౌలిక సదుపాయాల కల్పనలో వేగం పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. సామాన్య ప్రజలలో ఆందోళనఎలాంటి ఉపాధి అవకాశాలు లేక మద్దూరు పట్టణ కేంద్రంలో కూలీపనులు చేసుకుంటు బ్రతికే బీద, మధ్యతరగతి ప్రజలు ఇంటిపన్ను తో పాటు అస్తిపన్ను వంటి ఇతర పన్నుల రేట్లు పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది గమనించిన కొందరు తాము కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోనటువంటి స్థిరాస్తులను ఇప్పుడే రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు.వ్యతిరేకిస్తున్న రెనివట్ల గ్రామపంచాయతీ ప్రజలు తమ గ్రామాన్ని మద్దూరు మున్సిపాలిటీలో విలీనం చేయటాన్ని తాము ముందు నుంచి వ్యతిరేకిస్తూ రెనివట్ల గ్రామపంచాయతీ దగ్గర, మద్దూరు తహసిల్దార్ కార్యాలయం ధర్నాలు చేసిన కూడా కనీసం తమ అభిప్రాయం కూడా తీసుకోకుండానే రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేయటాన్ని రెనివట్ల గ్రామ ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు వ్యతిరేకిస్తున్నారు.రెనివట్ల తాజా మాజీ సర్పంచ్ భవాని శంకర్ మాట్లాడుతూ తమ గ్రామపంచాయతీని మద్దూరు మున్సిపాలిటీలో విలీనం చేస్తూ తమను పాలించే విధానంలో మార్పు చేయడానికి అక్కడ పాలించే ప్రజల అభిప్రాయానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. కాని అలాకాకుండా చివరి నిమిషం దాకా రహస్యంగా నిర్ణయాలు తీసుకుంటూ రేనివట్ల గ్రామ పంచాయతీని మద్దూరు మున్సిపాలిటీ లో విలీనం చేయటాన్ని గ్రామ ప్రజల తరపున వ్యతిరేక ిస్తున్నామన్నారు. మద్దూరు పట్టణం మాత్రమే మున్సిపాలిటీ కేంద్రంగాఅభివృద్ధి జరుగుతుందిని ఇప్పటికీ గ్రామీణ వాతావరణముండే రెనివట్లలో మద్దూరులో అమలుచేసే పన్నుల విధానాన్ని అమలు చేయడం వల్ల వ్యవసాయం, కూలి పనులు చేసుకుని బ్రతికే ప్రజలకు ఆర్థికంగా నష్టం జరుగుతుందని అన్నారు. రేనివట్లలో అభివృద్ధి పనులకు పాలనపరమైన అనుమతి మెజార్టీ సభ్యులైన మద్దూరు పాలకుల చేతిలో ఉండటం వల్ల రేనివట్ల అభివృద్ధికి ప్రాధాన్యత తగ్గి మౌలిక వసతుల కల్పనలో ఇబ్బందులు ఏర్పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# తెలంగాణను పునర్నిర్మాణం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**మండలం తాడ్వాయి జిల్లా ములుగు :**
తేదీ, 20/01/2025 సోమవారం గత తొమ్మిదేళ్ల పరిపాలనలో రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కొనసాగిన టిఆర్ఎస్ పాలన యావత్ తెలంగాణని తిరోగమన దిశగా నడిపిందని చెప్పవచ్చు, మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అనేక బోగస్ కంపెనీలను స్థాపించి, అందులోకి ప్రజల తీవ్రమైన తెచ్చిన అప్పును ఆ కంపెనీలకు మళ్లిస్తూ తెలంగాణ అభివృద్ధి పేరు మీద లక్షల కోట్ల అప్పును తెలంగాణ వాసుల మీద మోపడం జరిగింది. కాగితాల మీద అభివృద్ధి కనపడ్డ, ప్రజాక్షేత్రంలో మాత్రం అభివృద్ధి అడుగు జడలు కనపడకుండా పోయినవి.
గతంలో జీతాలు ఇవ్వాలంటే ఆ నెల 15వ తారీకు వస్తే గాని ఉద్యోగుల ఖాతాలలో జీతాలు పడే పరిస్థితి లేదు అలాగే ఇప్పుడు పరిస్థితి నేను ఒకటో తేదీ జమ కావడం జరుగుతుంది. గత ప్రభుత్వాలు జరిగిన అనేక లోటుపాట్లను, సరిదిద్దుకుంటూ తెలంగాణ పునర్నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ మొక్కవోని దీక్షతో ముందుకు సాగుతుంది, గత 9 సంవత్సరాల లో కానీ అభివృద్ధిని ముఖ్య సంవత్సరంలో చేయమనడం టిఆర్ఎస్ కుటిల నేతికి నిదర్శనం ఒక్కొక్క రంగానే ప్రభుత్వం సమన్వయంతో అభివృద్ధి వైపు ప్రయాణం కొనసాగిస్తుంది. అందులో భాగంగానే రేషన్ కార్డు ప్రక్రియ నిరంతరం కొనసాగే విధంగా చర్యలు తీసుకుంటుంది. రాష్ట్రంలో అర్హులైన అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని రాష్ట్ర ప్రభుత్వం విన్నవిస్తుంది. ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల లిస్టులో పేర్లు లో



రానివారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, కులగలను, సోసియా ఎకనామిక్ సర్వే, పాత రేషన్ కార్డులు ఆధారంగా పేరు నమోదు చేయడం జరిగింది. వీటిలో ఎవరికైనా కార్డు రాని పక్షంలో గ్రామ సభలలో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి కూడా రేషన్ కార్డు అందజేస్తాం ఎవరు ఇప్పుడు కార్డు రాలేదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రేషన్ కార్డు అర్హులందరికీ అందజేయాలన్నదే మా కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వం మీద బురదజల్లే పనులకు ప్రతిపక్షాలు స్వస్తి పలుకుతే బాగుంటుంది. ప్రభుత్వాన్ని ఎలా నడపాలో సద్విమర్శ, సూచనలు చేయాలి తప్ప చిన్న సమస్యలను భూతద్దంలో పెట్టి ప్రజలను గందరగోళ పరిస్థితులకు దారి తీసే ప్రకటనలను ఆపవలసిన అవసరం ఉంది ప్రతిపక్షాలకు. గత ప్రభుత్వంలో కంటే మెరుగైన అభివృద్ధిని ఇప్పటి ప్రభుత్వం చేస్తుంది ఎన్ని ఏళ్లుగా పెండింగ్లో ఉన్న పనులకు మోక్షం కలిగిస్తుంది.
సీతక్క చొరువతో నెరవేరుతున్న నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలు. ఏటూరునాగారంలో బస్ డిపో నిర్మాణానికి 6.28 కోట్ల రూపాయలు, ములుగు బస్టాండ్ నిర్మాణానికి 5.11 కోట్లు మంత్రి సీతక్క ప్రతిపాదనలకు ఆర్టీసీ బోర్డు నిధులను విడుదల, పనులు ప్రారంభం చేయనుంది, భవిష్యత్తులో ఇంకా చరవేగంతో అభివృద్ధిలో దూసుకుపోతుంది అనే సంకేతాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నటువంటి విషయాన్ని మనందరం గమనించవలసిన అవసరం ఉంది. ఇందిరమ్మ ఇల్లు కూడా అర్హులైన వారి అందరికీ అందించే ప్రక్రియ కొనసాగుతుంది కాబట్టి ఈప్రభుత్వ హయాములు సుఖ సంతోషాలతో వర్ధిల్లడానికి అవకాశం మెండు గా ఉంది. ములుగు జిల్లా కాంగ్రెస్ ఎస్టి సెల్ అధ్యక్షురాలు మహిపతి రచన రావు.

# స్థానిక సంస్థల కు నిధులు కేటాయించి బలోపేతం చేయాలి బకాయిలను వెంటనే చెల్లించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య



**:-మరిపెడ :**స్థానిక సంస్థలకు నిధులు కేటాయించి బలోపేతం చేయాలని స్థానిక సంస్థల బకాయిలను వెంటనే చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అల్వాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జనవరి 20న చిల్లంచర్ల గ్రామ సిపిఎం జనరల్ బాడీ సమావేశం గ్రామ నాయ కులు చేనబోయిన ఎంకన్న అధ్యక్షతన జరిగింది ఈ సమా వేశంలో వీరయ్య మాట్లాడుతూ సుపరిపాలన గ్రామ స్వరాజ్యం ప్రజల భాగస్వామ్యంతో ప్రణాళికలు ఉన్నత ఆశయాల ప్రాతి పాదికన స్థానిక సంస్థల లక్ష్యాలు రూపొంది ంచబడ్డాయి 1992 భారత ప్రభుత్వం 73 74 రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామీణ పట్టణ స్థానిక సంస్థలకు కొన్ని అది ,కారాలు విధులు హక్కులు ఏర్పరిచారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థలకు ఇవ్వవలసిన నిధులు ఇవ్వకపోవడంతో స్థానిక సంస్థలు సైడ్ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి దోమలు సై విహారం చేసి ప్రజలకు డయేరియా టైఫాయిడ్ డెంగు మలేరియా లాంటి జబ్బులు సోకుతున్నాయని స్థానిక సంస్థలు అభివృద్ధి లేక వెనక పడుతున్నాయని అన్నారు తక్షణమే నిధులు కేటాయించి బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు లేకపోతే దశరవరి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ సమావేశంలో సిపిఎం మండల నాయకులు బాణాల రాజన్న పాల్వాయి రామన్న గ్రామ నాయకులు చేనబోయిన ఎంకన్న పగిండ్ల వీరేంకులు అలవాల నరేష్ అల్వాల ఎంకన్న సోమనబోయిన రాంబాబు అల్లి శ్రీనివాసు వెంకన్న మల్లయ్య కేతమ్మ ఉప్పమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక




**మద్దూరు, (జనవరి 20) :** మద్దూరు మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో సోమవారం మద్దూరు మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నట్టు జిల్లా అధ్యక్షులు కళ్యాణ్ తెలిపారు. అధ్యక్షులుగా కోరేవోని నరేష్, ఉపాధ్యక్షులుగా ఎడ్ల పొన్నయ్య, నడ్డిరాజు, భీమ్ రాజు, ప్రధాన కార్యదర్శులుగా మరికంటి వెంకటేష్,గడ్డం వెంకటయ్య కోశాధికారిగా చిలుక రవి,ప్రచార కార్యదర్శులుగా డప్పు కృష్ణ, మేతరి విజయ్ కార్యవర్గ సభ్యులుగా రవికుమార్, హనుమప్ప, ప్రవీణ్, మోనేష్, బాలప్ప, వెంకటప్ప, సామెల్, రాజు ను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## జుజ్జూరి ముత్తిలింగమ్మ నివాళులు అర్పించిన

### మహబూబాబాద్ జిల్లా టియుడబ్ల్యూజే(ఐజేయు)అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్



**-దంతాలపల్లి :**మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల ఈనాడు విలేకరి వెంకన్న తల్లి జుజ్జూరి ముత్తిలింగమ్మ మరణించగా కుమ్మరికుంట్ల గ్రామంలో నివాళులు అర్పించిన టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, జర్నలిస్ట్ హౌసింగ్ వెల్ఫేర్ అసోసియేషన్స్ డైరెక్టర్ బండి సంపత్ కుమార్, టియుడబ్ల్యూజే (ఐజేయు) స్టేట్ కౌన్సిల్ సభ్యులు గందసిరి రవి.తదితరులు పాల్గొన్నారు

## జగన్ బెయిల్ రద్దు కేసులో కీలక పరిణామం

**ధర్మాసనాన్ని మార్చిన సుప్రీం కోర్టు – విచారణ 27వ తేదీకి వాయిదా**

**న్యూఢిల్లీ,జనవరి20:** జగన్ బెయిల్ రద్దుకు సంబంధించి ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. జగన్ కేసులను విచారిస్తున్న ధర్మాసనాన్ని సుప్రీంకోర్టు రిజిస్టీ మరోసారి మార్చింది. ప్రస్తుతం జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం ఈ కేసులను విచారణ జరుపుతుంది. సుప్రీంకోర్టు నిర్ణయంతో జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్రశర్మ ధర్మాసనానికి జగన్ కేసుల ట్రయల్ విచారణను మారింది. 12 ఏళ్లుగా ట్రయల్ అడుగు కూడా ముందుకు కదలలేదని డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు తరపు న్యాయవాది వాదించారు. అయితే సీబీఐ తరపు సీనియర్ న్యాయవాది మరో కేసులో వాదనలు వినిపిస్తున్నందున ఈ కేసుకు సంబంధించి వచ్చే వారానికి వాయిదా వేయాలని సీబీఐ తరపు న్యాయవాది కోరడంతో కేసు విచారణను వచ్చే సోమవారం చేపడతామని జస్టిస్ వీవీ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం తేల్చింది.
పదేళ్లుగా కేసు విచారణ కొనసాగుతున్నప్పటికి ఒక్క డిశ్చార్జి అప్లికేషన్?కేడా డిస్పోస్? చేయలేదని రఘురామ తరుపు న్యాయవాది సుప్రీంకోర్టుకు తెలుపుతూ.. ఈ విషయంలో సీబీఐ, నిందితులు ఇద్దరు కుమ్మక్కయ్యారని అనుమానం వ్యక్తం చేశారు. డిశ్చార్జి పిటిషన్లపై వాదనలు విన్న ఐదుగురు జడ్జిలు ఎలాంటి నిర్ణయం వెల్లడించకుండానే ట్రాన్స్ఫర్? అవుతున్నారనని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఇంతవరకు ఒక్క డిశ్చార్జ్ అప్లికేషన్పై తుది నిర్ణయం వెలువడకపోవడంతో కుట్రకోణం దాగి ఉందనే సందేహంతో రఘురామ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆర్డీవో కి వినతి పత్రం



–మహబూబాబాద్ :కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవీపీస్ మరియు కుల మతాంతర వివాహితుల సంక్షేమ సంఘం కేవీపీస్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ సోమ వా రం ఆర్డిఓ శ్రీమతి కే. కృష్ణవేణి కి వినతి ప త్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కేవీ పీస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి మాట్లా డుతూ మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా కులాంతర, మతాంతర వివాహం చేసుకున్న అర్హులైన దంపతులకు ఇందిరమ్మ ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇవ్వాలని మరియు గ్రామ సభలలో మున్సిపల్ వార్డు సమావేశాలలో ప్రత్యేకంగా అధికారుల ద్వారా గుర్తించి వీరి అభివృద్ధి కోసం ఇందిరమ్మ ప్రజా పాలనలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,
రేషన్ కార్డులు, ఇం దిరమ్మ ఇండ్లు దరఖాస్తు చేసుకున్న వారి పట్ల పారదర్శకంగా అవకాశం కల్పించి వీరి సామా జిక ఆర్థికఅభివృద్ధి కోసం ప్రభుత్వం పాటుపడాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్ యక్షులు రాగం రాంబాబు, చీపిరి యాకయ్య, పేరం సుభాష్, భార్గవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## దివల్లాంగులకు ఇందిరమ్మ ఇండ్లలో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని, రాష్ట్ర అధ్యక్షులు బిజ్వారం నాగేష్ గౌడ్ అన్నారు



**20/1/2025/ నారాయణపేట జిల్లా :** నారాయణపేట కలెక్టర్ కార్యాలయంలో గౌరవ కలెక్టర్ శ్రీమతి సిక్త పట్నాయక్ గారిని ప్రజావాణిలో భాగంగా కలిసి దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లలో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని వికలాంగుల రాజ్యాధికార సాధన సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఇందుకుగాను కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించి మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వికలాంగుల రాజ్యాధికార సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బిజ్వార్ నగేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి 6 గ్యారంటీలలో భాగంగా ఈనెల 26 నుంచి అమలు కానున్న ఇందిరమ్మ ఇళ్లలో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని ఇది 2016 వికలాంగుల హక్కుల చట్టంలో ఉందని అదేవిధంగా రాష్ట్ర క్రోనిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు కూడా ఇందిరమ్మ ఇళ్లలో మొదటి ప్రాధాన్యత వికలాంగులకు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది కావున ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం తప్పకుండా ఐదు శాతం రిజర్వేషన్ కల్పించే విధంగా చూడాలని కలెక్టర్ గారి దృష్టికి తీసుకుపోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో అబ్దుల్ అజీజ్ ఖాన్ ఆంజనేయులు రాఘవేందర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు

## రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ
### మరిపెడ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతగిరి రవి



–మరిపెడ :రాష్ట్రంలో అర్హులుగా ఉన్న ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డు ప్రభుత్వ అందిస్తుందని మరిపెడ కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతగిరి. రవి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అర్హులై నచివరి వ్యక్తికి అందే వరకు రేషన్ కార్డుల పం పిణీ కొనసాగుతూనే వుంటుంది.. ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల లిస్ట్ లలో పేర్లు రాని వారు ఎలా ంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అన్నారు. కులగణన, సోసియా ఎకనమిక్ సర్వే, పాత రేషన్ కార్డుల ఆధారంగా పేర్లు నమోదు చే యడం జరుగుతుంది తెలిపారు వీటిల్లో ఎవరికైనా కార్డులు రాని పక్షంలో గ్రామ సభలలో మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చు.దరఖాస్తుచేసుకున్న ప్రతి అర్హుడికి రేషన్ కార్డు అందజేస్తాం చెప్పారు. రాష్ట్రంలో రేషన్ కార్డులు అర్హులు అందరికి అందజేయలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని అనంతగిరి రవి అన్నారు

## లింగంపల్లి గ్రామంలో ఘనంగా జరుపుకున్న ఉరుసు ఉత్సవాలు



**, 20/1/2025 :**నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలోని లింగంపల్లి గ్రామ ంలో ఉరుసు ఉత్సవాల్లో ఘనంగా జరుపుకున్న లింగంపల్లి గ్రామస్తులు ప్రతి సంవత్సరము ఉర్సు ఉత్సవాలు ఉత్సవాలు ఘనంగా జరుపు కుంటామ అన్నారు గ్రామస్తులు

## అబాకస్ పోటీల్లో సిద్ధార్థ విద్యార్థిని ప్రతిభ
### జోనల్ స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థిని



:–తొర్రూరు :అబాకస్ పోటీల్లో పట్టణంలోని సిద్ధార్థ హై స్కూల్ విద్యార్థిని ప్రతిభ కనబరిచింది. విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో తాజాగా హనుమకొండలోని ఫాతిమా నగర్ లో బిషప్ బెరట్టా హైస్కూల్లో నిర్వహించిన అబాకస్ టాలెంట్ పోటీల్లో పాల్గొన్న సిద్ధార్థ హై స్కూల్ 4వ తరగతి విద్యార్థిని సుధగోని లాస్య ప్రతిభ కనబరిచి జోనల్ స్థాయిలో ప్రథమ బహుమతి సాధించింది. నిర్వాహకులు విద్యార్థినికి మెమెంటో సర్టిఫికెట్ అందజేశారు.సోమవారం డివిజన్ కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్ లో విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ మూర్తినేని జయప్రకాష్ సత్కరించారు.స్టార్ జూనియర్స్, సీనియర్స్ విభాగంలో పోటీలు నిర్వహించగా జూనియర్ విభాగంలో ప్రథమ బహుమతి పొందిన లాస్యను పాఠశాల చైర్మన్ ముత్తినేని సోమేశ్వర రావు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అభినందించారు.ఈ సందర్భంగా ముత్తినేని జయప్రకాష్. మాట్లాడుతూ.విద్యార్థులకు పాఠశాల స్థాయిలో గణితంపై బలమైన పునాది వేసేందుకు అబాకస్ దోహదపడుతుందని, దీని ద్వారా జ్ఞాపకశక్తి పెరుగుతుందని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో గణితంలో రాణించేందుకు అబాకస్ ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు.

## ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలకు ఆకస్మికంగా తనిఖీ చేసిన
### మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



:–మరిపెడ :మహబూబాబాద్ జిల్లా పట్టణ కేంద్రం లొని మరిపెడ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలకు ఆకస్మికంగా తనిఖీ చేసిన మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, గురుకులంలో ఉన్న సమస్యలను ప్రిన్సిపల్, పేరెంట్స్ కమిటీ ప్రెసిడెంట్, కలెక్టర్ ని వివరించడం జరిగింది. కొన్ని విషయాలపై వారం రోజుల్లో మీ కొన్ని సమస్యలను పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సోమోజీ , పేరెంట్స్ కమిటీ ప్రెసిడెంట్ భానోత్ రమేష్, వైస్ ప్రిన్సిపాల్, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నూతన ప్రభుత్వ పథకాల అమలుకై రేపటి నుంచి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు**



**తేదీ, జనవరి 20, 2025 నిర్మల్:** జిల్లా కేంద్రం తో పాటుప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇంది రమ్మ ఇండ్లు, నూతన ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం రేపటి నుంచి ఈ నెల 24 వ తేదీ వరకు గ్రామ, వార్డు సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేలా గ్రామ సభల నిర్వహణకు ప్రత్యేకాధికారులను నియమించి, అన్ని ఏర్పాట్లను పూర్తిచేశామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మొదటి విడతగా ప్రతీ నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని తెలిపారు.
పథకాల అమలు పై ప్రజలకు ఎటువంటి సందేహాలు ఉన్న గ్రామ సభల్లో అధికారులు నివృత్తి చేస్తారని తెలిపారు. గ్రామ, వార్డు సభలలో వివిధ పథకాలకు దరఖాస్తులను స్వీకరించడంతోపాటు ప్రజల నుంచి సలహాలు, సూచనలు తీసుకుంటామన్నారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందిచేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ రైస్ మిలర్లను ఆదేశించారు





**తేదీ, జనవరి 20, 2025–నిర్మల్:–**జిల్లా కేంద్రంలో సోమవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీఎంఆర్ సరఫరా పై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతీ ఒక్క మిల్లరు సిఎంఆర్ సరఫరాలో వేగం పెంచాలని ఆదేశించారు. సీఎంఆర్ సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత మిలర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నిర్ధేశిన సీఎంఆర్ లక్ష్యం, పూర్తిచేసిన సరఫరా, నిల్వ ఉన్న ధాన్యం, రోజు వారిగా తరలిస్తున్న ధాన్యపు లారీల వివరాలను మిల్లర్ల వారిగా సమీక్షించారు. రెవెన్యూ, సివిల్ సప్లయ్ అధికారులు క్షేత్ర స్థాయిలో మిల్లులను తనిఖీ చేసి సీఎంఆర్ ప్రక్రియ తీరు, మిల్లులో ధాన్యం నిల్వ, సామర్థ్యం, మిల్లులో నిల్వ ఉన్న ధాన్యం, అన్ లోడింగ్ తదితర అంశాలను పరిశీలించి రోజూవారి నివేదికలను అందజేయాలని తెలిపారు.
ఈ సమావేశంలో డిఎస్ఓ కిరణ్ కుమార్, డీఎం సివిల్ సప్లయిస్ వేణుగోపాల్, రెవెన్యూ, పౌరసరఫరాల అధికారులు, మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కు ఘనంగా సన్మానం చేసి యువ చైతన్య యూత్ కమిటీ సభ్యులు



:–పాలకుర్తి :యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన 11 వ వార్షికోత్సవ ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి గ్రామీణ కబడ్డీ క్రీడోత్సవాలు విజయవంతం కావడానికి సహకరించిన మామిడాల యశస్విని రెడ్డి ఎమ్మెల్యే పాలకుర్తి ని కలిసి సన్మానం చేసి మెమెంటో అందజేసి అలాగే పాలకుర్తి మండల కేంద్రంలో మిని స్టేడియం ఏర్పాటు కోసం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,యువ చైతన్య యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో యూరియా బస్తాలు



**మద్దూరు, (జనవరి 20):** మద్దూరు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాల యంన ందు 2025–2026 యాసంగి సీజన్ కు గాను 20.250 మెట్రిక్ టన్నుల సన్న రకం యూరియా అందుబాటులో ఉందని (ఒక బస్తా ఖరీదు 266.50 రూపాయలు) కావలసిన రైతులు పిఎసిఎస్ ధమగాన్ పూర్ సెక్రటరీ భాస్కర్ గౌడ్ ను సంప్రదించాలని పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు సోమవారం పత్రిక ప్రకటనలో తెలిపారు.

## బీరప్పఉత్సవాలకుమాజీ ఎమ్మెల్యే చిట్టెంకుఆహ్వానం



**20/1/2025/ నారాయణపేట జిల్లా :**ఊట్కూర్, జనవరి 20 ఊట్కూర్ మండల కేంద్రంలో తొమ్మిదేళ్లకోసారి జరిగే అత్యంత వైభవంగా జరిగే బీరప్ప బండారు మహోత్సవాలకు హాజరుకావాలని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని మాదాసి కుర్వ సంఘం నాయకులు సోమవారం కలిసిఆహ్వానించారు. ఊట్కూర్ మండల కేంద్రంలోఫిబ్రవరి 3న బీరప్ప బండారు ఉత్సవాలతో పాటు ఐదు రోజులపాటు బీరప్ప ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని మాజీ ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఉత్సవాలకు హాజరవుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కోరం శివరాజ్ రెడ్డి, తరుణ్ రెడ్డి, మాదాసి కుర్వసంఘం పెద్దలు గోవిందప్ప ఆశప్ప, కుందేలప్ప, రామప్ప తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన పాలకుర్తి వాసులు



:–పాలకుర్తి :సింగపూర్ పర్యటనలో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని పాలకుర్తి వాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. సింగపూర్లో ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. సింగపూర్ లోని మెరీ నా బేసాండ్స్ హోటల్లో
పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన ఐటీ ఉద్యోగి రాపోలు నాగానంద్, ఆయన భార్య లావణ్య లు సీఎంను కలిశారు.రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడంలో భాగంగా సీఎం సింగపూర్ పర్యటనలో ఉండగా ని యోజకవర్గానికి చెందిన నాగానంద్ దంపతులు కలవగా ఐటీ అభివృద్ధికి తెలంగాణలో చేపట్టాల్సిన చర్యలపై సీఎం అడిగి తెలుసుకున్నారు.ఎన్నారైలు స్వరాష్ట్ర అభివృద్ధికి సహకారం అందించాలని, పుట్టిన గడ్డకు చేయూతా అందించడంలో ఎన్నారైల తోడ్పాటు మరువలేనిదని సీఎం తెలిపారు. సింగపూర్ లో సీఎంను కలవడం ఆనందంగా ఉందని నాగానం దంపతులు అభిప్రాయపడ్డారు.

## యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



**పాలకుర్తి :**తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పాలకుర్తి శాఖ టీ ఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీల ను ఆవిష్కరించారు. ఎంఈఓ పోతుగంటి నరసయ్య ముఖ్య అతిధిగా పాల్గొని ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా, మండల అధ్యక్షులు వీరమల్ల బాబయ్య, మాట్లాడుతూ.. పెండింగ్ డీఏలను, పాత బకాయిలన్నింటిని మంజూరు చేయాలని, పిఆర్సి తొందరగా ఇవ్వాలని, సిపిస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు వీరమల్ల బాబయ్య ప్రధాన కార్యదర్శి చిదురాల రమేష్ ,జిల్లా ఉపాధ్యక్షురాలు హేమలత, డాక్టర్ వెంకటేశం ప్రధానోపాధ్యాయులు , మధు, బలరాం ,ఉపేందర్, ప్రసాద్ , సరస్వతి, శౌరీలు , మంజుల, భాస్కర్ ,రాజశేఖర్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరో అంతస్తూ పైనుండి పడి వ్యక్తి మృతి

**వాటర్ ట్యాంక్ శుభ్రం చేస్తుండగా ప్రమాదం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



**రాజేంద్రనగర్:** ఆరో అంతస్తు పై వాటర్ ట్యాంక్ శుభ్రం చేస్తుం డగా పైనుంచి జారీ కిందపడి అక్కడికక్కడే ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన రాజేం ద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై మామిడి కిషోర్ తెలిపిన వివరాల ప్రకారం. ప్రేమావతి పేట్ గ్రామానికి చెందిన కోరని మల్లేష్ (27)తండ్రి రమేష్,ఇరవై రోజుల క్రితం గిరిదారి ఆర్ట్ అపార్ట్మెంట్లో హౌజ్ కీపింగ్ పనిలో చేరాడు. ఆరవ అంతస్థులో వాటర్ ట్యాంక్ శుభ్రం చేస్తుండగా పైను ంచి జారీ కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు.స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలిం చారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.ఘటన స్థలానికి చేరుకున్న మృతుని బంధువులు. గిరిదారి ఆర్ట్ అపార్ట్మెంట్ యాజమాన్యం అలాగే సూపర్వైజర్ మల్లేష్ మృతికి కారణమని వారిపై కేసు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని ఆందోళనకు దిగారు.

## ప్రెస్ మీడియా" క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లాకలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్** :మహబూబాబాద్ జిల్లాకలెక్టరేట్ లో "ప్రెస్ మీడియా" క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లాకలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అడిషనల్ కలెక్టర్ వీరబ్రహ్మాచారి.కార్యక్రమంలో పాల్గొన్న టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సి హెచ్ శ్రీనివాస్, జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, గూడూరు మండల అధ్యక్షుడు యాకాంబ్రం, కోశాధికారి కరుణాకర్ రెడ్డి, ప్రెస్ మీడియా మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గంగుల యాదగిరి.తదితరులు పాల్గొన్నారు

## కారణం లేకుండానే కేసులో ఇరికించారు – ఆర్జీకర్ ఆస్పత్రి కేసులో దోషి సంజయ్ వాదన

**కోల్‌కతా,జనవరి20:** దేశవ్యాప్తంగా పెను సంచలనం రేపిన ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలిపై హత్యాచారం కేసులో దోషి సంజయ్ రాయ్ కోర్టులో తన వాదనను వినిపించాడు. శిక్ష ఖరారు చేయడానికి ముందు తన వాదనను వినిపించుకోవడానికి జడ్జి అతడికి అవకాశం కల్పించారు. తాను ఏ నేరం చేయలేదని ఈ సందర్భంగా సంజయ్ కోర్టుకు వెల్లడించాడు .'నేను ఈ నేరం చేయలేదు. ఏ కారణం లేకుండానే నన్ను ఇందులో ఇరికించారు. నన్ను దోషిగా నిలబెట్టారు. ఈ కేసుకు సంబంధించి పలు ఆధారాలు ధ్వంసమ య్యాయని నేను విన్నాను. నన్ను ఇరికించారో, లేదో దానిని బట్టి మీరే నిర్ణయించుకోండి. నాతో బలవంతంగా కాగితాలపై సంతకాలు చేయించారు. నేను అమాయకుడిని. నేను ఎప్పుడూ రుద్రాక్ష ధరిస్తాను. నేను నేరం చేసి ఉంటే.. అవి ఘటనాస్థలంలోనే ఊడిపోయి ఉండేవి. నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. మీరు ఇవన్నీ చూశారని అన్నాడు. కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం చేసి హత్య చేసిన కేసులో దోషిగా తేలిన సంజయ్ రాయ్‌ను కోర్టు దోషీగా తేల్చింది. అయితే, సోమవారం సీల్దా కోర్టు అదనపు జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి అనిర్బన్ దాస్ మీరు ఏదైనా చెప్పాలనుకుంటున్నారా అని ప్రశ్నించగా.. సంజయ్ రాయ్ మాట్లాడుతూ.. వారు నన్ను బలవంతంగా పత్రాలపై సంతకం చేయించారు.. నేను నిర్దోషిని అని పేర్కొన్నాడు. ఏ కారణం లేకుండా నన్ను ఈ కేసులో ఇరికించారు అని నిందితుడు సంజయ్ రాయ్ పేర్కొన్నాడు.

# రుణమాఫీ అయిన రైతులు తిరిగి రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 20 :**4 వ విడత రుణమాఫీ అయిన రైతులు దరఖాస్తు చేసుకొని, తిరిగి రుణాలు పొందాలని లిరాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.
సోమవారం పాల్వంచ సహకార సంఘం కార్యాలయంలో పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సొసైటీ నుండి 4 వ విడత రుణమాఫీ క్రింద 99 మంది రైతులకు 35 లక్షల రుణమాఫీ అయిందనీ తిరిగి వారు దరఖాస్తు చేసుకుంటే వారికి అదే పైకము రుణముగా ఇవ్వబడుతుందన్నారు. రైతులు సకాలంలో రుణాలు రెన్యూవల్ చేసుకొని 7 శాతం వడ్డీని వినియోగించుకోవాలని అన్నారు. సొసైటీ ద్వారా ఎం ఆర్ పి ధరలకే ఎరువులు పంపిణి చేస్తున్నామన్నారు. త్వరలోనే సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు నిలిపివేయనున్నామన్నారు. రైతులకు సొసైటీ ద్వారా చేస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామమోహనరావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, సామా జనార్దన్ రెడ్డి, జరబన సీతారాంబాబు, యర్రంశెట్టి మధుసూధనరావు, మైనేని వెంకటేశ్వరరావు, భూక్యా కిషన్, సొసైటీ సిఈఓ జి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ హర గోపాల్ ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ ల అక్రమ అరెస్టులను ఖండించండి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 20 :**నాగర్ కర్నూల్ జిల్లా మైలారం గ్రామంలో గుట్టధ్వంసం చేయడానికి వ్యతిరేకంగా గ్రామస్తులు చేపట్టిన రిలేనిరహార దీక్షలకు వ్యతిరేకంగా ప్రభుత్వం అమలుచేస్తున్న నిర్బంధం లో భాగంగా దీక్ష ప్రారంభానికి వెళుతున్న ప్రో లక్ష్మణ్ గడ్డం ను,ప్రో. హరగోపాల్ గారిని వెల్దండ పోలీసులు అరెస్ట్ చేయడాన్ని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తీవ్ర ంగా ఖండిస్తున్నది. గుట్టవిద్వంసం తో మైలారం గ్రామ ప్రజల జీవించేహక్కు ప్రమోదంలో పడుతుందని,శాస్త్రవేత్తలు చెబుతున్న కానీ ప్రభుత్వం పెడచెవిన పెడుతున్నది. మైనింగ్ కి సంభందించి ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా మైనింగ్ చేయడానికి వీలు లేదు అని చట్టాలు చెబుతున్నప్పటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంఎల్ఏ వంశీకృష్ణ లు కలిసి అక్రమానికి పాల్పడుతున్నారు. అంతేకాక ప్రాజశేయభద్దంగా నిరాహారదీక్ష చేయాలని అనుకున్న గ్రామస్తులను,హరగోపాల్,లక్ష్మణ్ గడ్డం లను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం, వెంటనే అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలని పౌరహక్కుల సంఘం డిమాండ్ చేస్తున్నది
గౌని నాగేశ్వర్ రావు సహాయ కార్యదర్శి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ

# అక్రమ గ్రావెల్ ను అరికట్టాలి జి ఎస్ పి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 20 :**చర్ల మండలం సోమవారం నాడు గ్రీవెన్స్ డే లో చర్ల తాసిల్దారు కి జీఎస్ పి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం పత్రిక విలేకరులకు విడుదల చేస్తూ గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ 5 షెడ్యూల్ అమలులో ఉన్న ఎల్ టి ఆర్ 1/59.1/70 చట్టం పేసా చట్టం ఉన్న చర్ల ఏజెన్సీలో అక్రమంగా విచ్చలవిడిగా ఇసు క మట్టి కంకర్ గ్రావెల్స్ రాత్రి పగలు తేడా లేకుండా అక్రమదారులు టా క్టర్లతో తరలిస్తూ అధిక రేట్లకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు రెవెన్యూ అధికారులు గానీ పోలీసు డిపార్ట్మెంట్ గాని అక్రమ దారుల ఆగడాలపై దృష్టి సారించి ప్రభుత్వమునకు ఆదాయం వచ్చే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.గతంలో చర్ల తాసిల్దారుగా పనిచేసిన ఈ నాగేశ్వరరావు అక్రమ దారుల గుండెల్లో రైళ్లు పరుగులు పెట్టించారని ఆయన ఆయాములో ఏ ఒక్క అక్రమ దారుడు ఇసుక గాని మట్టి గానీ గ్రావెల్ గాని తరలించాలంటేనే భయపడే వారిని కానీ ఇప్పుడు ఆభయం లేకుండా పోయిందని అన్నారు ఇకనైనా రెవెన్యూ మైనింగ్ పోలీస్ డిపార్మెంట్లు వారు చట్ట విరు ద్ధంగా అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు తాసిల్దార్ ని కలిసిన వారిలో స్టూడెంట్ ఆర్గనైజేషన్ జేఏసీ రాష్ట్ర నాయకులు ఇర్ప ప్రకాష్ మండల జీఎస్పీ వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ బెండబోయిన మురళి పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధికి అవిశ్రాంతంగా కృషి చేస్తా

## వారం వ్యవధిలోనే రూ.8.37కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

**నిధుల కేటాయింపులో రాజకీయాలకు తావివ్వను**
**ప్రస్తుత పాలకవర్గానికి గుర్తింపు తెచ్చేందుకే ముమ్మరంగా శంకుస్థాపనలు**
**శంకుస్థాపన సభల్లో కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**
**కొత్తగూడెం మున్సిపాలిటీలో రూ.4.42కోట్ల అభివృద్ధి పనులకు కూనంనేని శంకుస్థాపన**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 20 :**కొత్తగూడెం కొత్తగూడెం పట్టణ సమగ్రాభివృద్ధికి, ప్రజలకు కనీస మౌలిక వసతుల కల్పనకు అవిశ్రాంతంగా కృషి చేస్తానని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాం బశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీలోని పది వార్డుల్లో రూ.4.42కోట్ల డిఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న 31 అభివృద్ధి పనులకు సోమవారం ఎమ్మెల్యే కూనంనేని శంకుస్థాపన చేశారు. శంకుస్థాపనల అనంతరం ఏర్పాటు చేసిన సభల్లో అయన మాట్లాడారు. ఈ నెల 26న మున్సిపల్ పాలకవర్గం పాలనాకాలం ముగుస్తుండటంతో వారి సేవలకు గుర్తింపు తెచ్చేందుకు ముమ్మరంగా శంకుస్థాపన కార్యక్రమాలు చేపడుతున్నామని, వారం రోజుల వ్యవధిలోనే కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో రూ.8.37కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. అంతర్గత రోడ్లు, డ్రైన్లు, వార్డు ప్రధాన రహదారులు, కమ్యూనిటీ హాళ్లు, అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు, ఎంపవర్మెంట్ సెంటర్లు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పట్టణంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిస్కారం చూపేందుకు, ప్రధాన రహదారిలో పార్కింగ్ స్థలాల, సెంట్రల్ లైటింగ్, సిసి కెమెరాల ఏర్పాటపై చర్యలు చేపట్టామని, త్వరలో నగరంగా ఆవిష్కరించబడుతున్న కొత్తగూడెంను అభివృద్ధి, సౌకర్యాల కల్పనలో ప్రధాన నగరాల సరసన చేరుస్తామన్నారు. శంకుస్థాపన పూర్తయిన అభివృద్ధి పనులను నాణ్యతగా చేపట్టేందుకు అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, ఎలాంటి అవినీతి జరిగిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, తహసీల్దార్ పుల్లయ్య, మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి, డీఈ రవికుమార్, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, బోయిన విజయకుమార్, అనిల్, పరమేష్ యాదవ్, లక్ష్మణ్, నేరెళ్ల సమైక్య, కోలాపూరి ధర్మరాజు, కె సుజాత, భీమా శ్రీవల్లి, బండి నర్సింహారావు, దుర్గ, భూక్యా శ్రీనివాస్, సలిగంటి శ్రీనివాస్, జి వీరాస్వామి, కందుల భాస్కర్, మునిగడప వెంకటేశ్వర్ రావు, పిడుగు శ్రీనివాస్, ముడెత్తుల శ్రీనివాస్, విజయ్, పద్మ, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, యూసుఫ్, ఫహీమ్, సుధాకర్, జహీర్, వుల్లోజు వెంకట్, పాటి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



**కోరుట్ల , జనవరి 20:**కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణ మండ లానికి సంబంధించిన 2,603,01 6/- ఇం వై ఆరు లక్షల మూడు వేల పదహారు రూ పాయల విలువగల 26 కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులతో పాటు.కోరుట్ల పట్టణ మరియు కోరుట్ల మండలానికి సంబ ంధించిన 455,000/- నాలుగు లక్షల యాభై ఐదువేల రూపయాల విలువగల 35 సీఎం ఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.


# ఫిబ్రవరి 7న జరిగే "హలో మాదిగ చలో హైదరాబాద్ "ను జయప్రదం చేయండి

**మాదిగ సంక్షేమ సంఘం రామవరం**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 20 :**కొత్తగూడెం ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితం గా ఆగస్టు 01, 2024 నా ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూ లంగా తీర్పునిచ్చింది.కానీ ఎస్సీ వర్గీకరణ అమలు విషయంలో తెలంగాణ ప్రభుత్వం జాప్యం చేస్తున్నందున. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుటకు ఫిబ్రవరి 7 తారీఖున జరుగు సంస్కృతిక .ప్రదర్శన వెయ్యి గొంతులు- లక్ష డప్పుల కార్యక్రమాన్ని జయప్రదం చేయుటకు ప్రతి మాదిగ బిడ్డ హైదరాబాదుకు కదిలి రావాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం మాదిగ సంక్షేమ సంఘం ఆఫీస్(రామవరం) నందు ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు మాదిగల గుండె చప్పుడు అయిన డబ్బులతో రామవరం సెంటర్లో దండోరా వేస్తూ ప్రచారం చేయుటకు ప్రతి మాదిగ బిడ్డ సకాలంలో హాజరై మాదిగ జాతి రుణం తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము."హలో మాదిగ చలో హైదరాబాద్" కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి ప్రచారం చేయుటకు త్వరలో అందరితో చర్చించి కార్యక్రమాన్ని ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ వెంకన్న జిల్లా ప్రధాన కార్యదర్శి సామర్ల సమ్మయ్య, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బరిగెల భూపేష్, జిల్లా నాయకులు కొత్తూరు మదనయ్య, ఇండిగపల్లి శంకర్, కూరగాయల శ్రీనివాస్,దప్పు కుమార్, సావటి స్వామి,తిప్పారపు ఎల్లయ్య, మన్నెంపెల్లి మోహన్, ఇల్లందుల పోచయ్య, పెరిక కిరణ్, జంగం కృష్ణ, చాట్ల రామకృష్ణ, నమిల్ల శేఖర్, రామచందర్, మద్దికుంట గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో భారీగా ఐపీఎస్ అధికారుల బదిలీ.. ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం




**విశాఖ :**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. 27 మంది అధికా రులను బదిలీ చేస్తూ సోమ వారం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ పోలీస్ రిక్రూ ట్మెంట్ బోర్డు చైర్మన్ రాజీవ్ కుమార్ మీనాను నియమించింది. శాం తిభద్రతల అదనపు డీజీగా ఎన్ మధుసూ దన్రెడ్డిని బదిలీ చేసింది. ఐజీపీ ఆపరేషన్స్గా సీహెచ్ శ్రీకాంత్ నియమించింది.. ఆయనకు టెక్నికల్ సర్వీసెస్ అదనపు బాధ్యతలు అప్పగించింది. ఏపీ ఫోరెన్సిక్ ల్యాబ్ డైరెక్టర్గా జీ పాలరాజు, ఏపీఎస్పీ బెటాలిన్ల ఐజీపీగా జీ రాజకుమారిని నియమించింది. ఏసీబీ డైరెక్టర్ రాజ్యలక్ష్మి, స్పోర్ట్స్ అండ్ వెల్ఫేర్ డీఐజీగా అంబురాజన్, గ్రేహౌండ్స్ డీఐజీగా బాబ్జీ, ఏపీఎస్పీ డీఐజీగా పకీరప్ప, కర్నూల్ ఎస్పీగా విక్రాంత్ పాటిల్ బదిలీ అయ్యారు.తిరుపతి ఎస్పీగా హర్షవర్ధన్ రాజు, ఎర్రచందనం టాస్క్ఫోర్స్ ఎస్పీగా సుబ్బారాయుడు, ఏపీఎస్పీ కర్నూల్ కమాండెంట్గా దీపిక, లీగల్, హ్యూమన్రైట్స్ కోఆర్డినేషన్ ఎస్పీగా సుబ్బారెడ్డిని బదిలీ చేసింది. సీఐడీ ఎస్పీలుగా పరమేశ్వర్రెడ్డి, శ్రీధర్, విశాఖపట్నం డీసీపీగా కృష్ణకాంత్ పాటిల్, అల్లూరి సీతారామరాజు అదనపు ఎస్పీగా ధీరజ్, అల్లూరి సీతారామరాజు ఆపరేషన్ అదనపు ఎస్పీగా జగదీష్, ఇంటెలిజెన్స్ ఎస్పీగా రామ్మోహన్రావు, సీఐడీ ఎస్పీగా శ్రీదేవిరావు, చక్రవర్తి, కడప ఎస్పీగా అశోక్కుమార్, ఇంటెలిజెన్స్ ఎస్పీగా రమాదేవి, విజయవాడ డీసీపీ అడ్మిన్గా సరిత, కాకినాడ ఎస్పీగా బింధుమాధవిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# సరిహద్దులు దాటిన పెంపుడు ఏనుగు.. అది తనదంటే తనదని కొందరు వాదన




**అగర్తల:** పెంపుడు ఏనుగు సరిహద్దులు దాటింది. బంగ్లాదేశ్ నుంచి భారత్లోకి ప్రవేశించింది. స్థానికుల సమాచారంతో అటవీ శాఖ అధికారులు దానిని బంధిం చారు. ఆ ఏనుగు తనదని, తనకు అప్ప గించాలని బంగ్లాదేశ్ వ్యక్తి కోరాడు. అయితే ఆ ఏనుగు యాజమానులం తామేనని మరో ఇద్దరు వ్యక్తులు వాదించారు. ఈ నేపథ్యంలో సరిహద్దులు దాటిన ఆ ఏనుగుపై యాజమాన్య హక్కుల వివాదం చివరకు కోర్టుకు చేరింది. గత ఏడాది సెప్టెంబర్ 11న చంద్రతార అనే పెంపుడు ఏనుగు దారి తప్పింది. బంగ్లాదేశ్ సరిహద్దు దాటి భారత్లోకి ప్రవేశించింది.కాగా, త్రిపురలోని ఉనకోటి జిల్లాకు చెందిన సరిహద్దు గ్రామంలో ఆ ఏనుగును స్థానికులు గుర్తించారు. అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో త్రిపుర అటవీ శాఖ అధికారులు ఆ ఏనుగును తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో అది తిరిగి బంగ్లాదేశ్లోకి వెళ్లలేకపోయింది.మరోవైపు ఆ ఏనుగు తనదని బంగ్లాదేశ్కు చెందిన అతికుర్ రెహమాన్ తెలిపాడు.
పెంపుడు ఏనుగు చంద్రతార ఫొ టోలు, దానిపై యాజమాన్య హక్కు పత్రాలను చూపించాడు. భారత్లోని తన బంధువుల ద్వా రా బీఎస్ఎఫ్, త్రిపుర అటవీ శాఖ అధికారులకు ఆ ఆధారాలు పంపించాడు.కాగా, ఆ ఏను గు తమదని దేశంలోని మరో ఇద్దరు వ్యక్తులు పేర్కొన్నారు. దీంతో ఏనుగుపై యాజమాన్య హక్కు ల వివాదం చివరకు కోర్టుకు చేరింది. మంగళవారం ఈ కేసుపై కోర్టులో విచారణ జరుగనున్నది.

# అందరి చూపు ట్రంప్పైనే.. ఫ్లాట్గా బంగారం.. స్వల్పంగా తగ్గిన వెండి..!



**అమెరికా:**అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారంపై ఇన్వెస్టర్లందరూ దృష్టిని కేంద్రీకరించారు. ఫలితంగా దేశ రాజధాని ఢిల్లీలో సోవ ంవారం 99.9శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.82,000 వద్ద ఫ్లాట్గా ఉంది. శుక్రవారం బులియన్ మార్కెట్లో రూ.700 వృద్ధితో రూ.82,000లకు చేరుకుంది. 99.5శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.81,600 వద్ద ఫ్లాట్గా కొనసాగింది. గతేడాది అక్టోబర్ 31న 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.82,400లతో జీవిత కాల గరిష్టాన్ని తాకింది. దాంతోపాటు 99.5శాతం స్వచ్ఛత గల బంగారం పది గ్రాములు ధర రూ.82 వేలు పలికింది. మరోవైపు కిలో వెండి ధర రూ.500 పతనమై రూ.93,000 వద్ద నిలిచింది. శుక్రవారం కిలో వెండి ధర రూ.93,500వద్ద ముగిసింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో ఫిబ్రవరి డెలివరీ గోల్డ్ కాంట్రాక్ట్స్ తులం బంగారం ధర రూ.62 తగ్గి రూ.78,961లకు చేరుకుంది.
మరోవైపు కిలో వెండి మార్చి కాంట్రాక్స్ ధర రూ.202 పతనమై రూ.91,400 వద్ద స్థిర పడింది.అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్లో ఔన్స్ బంగారం ధర 0.09 శాతం తగ్గి 2,746.30 డాలర్లు పలికింది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణం చేయనున్న నేపథ్యంలో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్లో బంగారం ధర 2750 డాలర్ల దిగువన ట్రేడయిందని కోటక్ సెక్యూరిటీస్ పేర్కొంది. మరోవైపు, సిల్వర్ కామెక్స్ ఫ్యూచర్స్లో ఔన్స్ వెండి ధర 0.13శాతం పతనంతో 31.10 డాలర్లకు చేరుకుంది. అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో జనవరి నెలలో బంగారం ధర మూడు శాతానికి పైగా, వెండి ఏడు శాతానికి పైగా పెరిగింది. డాలర్ ఇండెక్స్ బలహీన పడినా, యూఎస్ ఫెడ్ రిజర్వ్ కీలక వడ్డీరేట్లు తగ్గించినా బంగారం ధరలు పెరిగే అవకాశాలు ఉన్నాయి.

# సిగ్నల్ లేకున్నా నో ప్రాబ్లం.. ఏ నెట్వర్క్తోనైనా ఫోన్ చేయొచ్చు..



రిలయన్స్ జియో, భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్), భారతీ ఎయిర్టెల్ యూజర్లకు గుడ్ న్యూస్. యూజర్లు తాము వాడుతున్న సిమ్ కార్డ్ సిగ్నల్ కోల్పోయినా అందుబాటులో ఉన్న ఇతర నెట్వర్క్ల సాయ ంతో కాల్ చేసుకునే వెసులుబాటు వచ్చింది. ఈ నెల 17న కేంద్ర ప్రభుత్వం ఇంట్రాసర్కిల్ రోమింగ్ (ఐసీఆర్) ఫెసిలిటీ తీసుకొచ్చింది. డిజిటల్ భారత్ నిధి (డీబీఎన్) ద్వారా ఏర్పాటైన 4జీ టవర్ల పరిధిలో ఐసీఆర్ ఫెసిలిటీ అందుబాటులో ఉంటుంది. సింగిల్ డీబీఎన్ ఫండెడ్ టవర్ ద్వారా ఏ నెట్వర్క్కు చెందిన యూజర్లైనా ఇతర నెట్వర్క్ కాల్ చేసుకోవచ్చు.ఒకే టవర్ తెచ్చారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పెద్ద ఎక్లరా గ్రామం లో పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**మద్నూర్: జనవరి 20,** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలం పెద్ద ఎక్లరా గ్రామం లో మార్కండేయ మందిరంలో సోమవారం రోజున పద్మశాలి సంఘం 2025 క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. పెద్ద ఎక్లరా పద్మ శాలి సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మెరిగే వార్ శ్రీనివాస్, సెక్రటరీ శక్కర్, కోట కిసాన్, ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో సంఘం నాయకులు పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మెరిగే వార్ శ్రీనివాస్ మాట్లా డుతూ:-ఫిబ్రవరి 1 న జరిగే మార్కండేయ జయంతిని ఘనంగా జరపాలని నిర్ణయించారు. పద్మశాలీలు తమ కృషి, పట్టుదల, నైపుణ్యంతో ప్రత్యేకతను చాటుకుంటున్నారు. వారి చేతివృత్తి, చేనేత కళలు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయి అన్నారు. కాలమాని మనిషి జీవితంలో ఎంతో అవసరమని అన్నారు. ఉదయం లేవగానే క్యాలెండర్ లోతిథి వార నక్షత్రలతో పాటుతేదీ పండుగలుచూసి దైనందిన కార్యక్రమాలు నిర్వహిస్తారని అన్నారు. పండుగలు సంఘటితంగా జరగాలి, ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మెరిగే శ్రీనివాస్ సెక్రెటరీ శక్కర్, కోట కిషన్, పోశెట్టి గాడప్ వార్ వేంకంట్, పట్వారి శ్రీకాంత్,బిజావార్ వెంకటరమణ, బీజవార్ వెంకటేశం ,బి.రాములు వినాయక్ జి. బాలాజీ భాస్కర్ శక్కర్ కోట శ్రీనివాస్ పద్మశాలి కుటుంబ సభ్యులు ఉన్నారు.

# వీధి కుక్కల దాడి బాలుడికి తీవ్ర గాయాలు



**ఓదెల : జనవరి 20 :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గూడెం గ్రామ ంలో వీధి కుక్కల దాడి ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. గ్రామానికి చెందిన చిలుక అనూష- అశోక్ దంపతుల కుమారుడు రి యాన్ష్ 4 సంవత్సరాలు ఇంటి ముందు ఆడుకుంటున్న సమయంలో వీధి కుక్కలు ఒక్కసారిగా బాలుడు పై దాడి చేయడం జరిగింది. ముఖంపై తీవ్ర గాయాలైన బాలుడు అపస్మారక స్థితికి వెళ్లడంతో హుటాహుటిన కరీంనగర్ లోని శివకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు తరలించారు. బాలుడి ముఖంపై 32 కుట్లు పడ్డాయి , ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని చికిత్స చేసిన డాక్టర్ అశోక్ రెడ్డి తెలిపారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ఈ పేద దంపతులు బాలుడు చికిత్సకోసం ఇప్పటికి 1,50,000 రూపాయలు ఖర్చు చేశారు. రెక్కాడితే తే గాని డొక్కాడని మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకు ంటున్నారు. గ్రామంలో ఇంతకుముందు కూడా నలుగురు చిన్నారులు ఇలాగే వీధి కుక్కలు దాడిలో గాయపడ్డారని,పలువురు అధికారులు,నాయకులకు, విన్నవించినా కూడా ఎవరూ పట్టిం చుకోవడం లేదని వీధి కుక్కల నిర్మూలనకు వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు,కోరుతున్నారు.

# సాలూరు లో 30 లీటర్ల నాటు సారా పట్టివేత



**పార్వతీపురం మన్యం జిల్లా,సాలూరు, జనవరి 20** ఒడిశా రాష్ట్రంకు చెందిన ఒక మహిళ సాలూరు పట్టణం పరిధిలో గల ఎరుకల వీధి జంక్షన్ వద్ద నాటుసారా కల్గి ఉన్నది అనే సమాచారంతో ఆమెను పట్టుకొని ఆమె వద్ద ఉన్న 300నాటుసారా ప్యాకెట్లను (30లీటర్లు ) స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగినది నాటుసారా, ఇతర మత్తుపదార్ధాలు రవాణా చేయడం గాని, కల్గి ఉండడం గాని, నిల్వ ఉన్నా, అమ్మడం చెసినచో చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని సాలూరు పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ బొమ్మిడీ అప్పలనాయుడు మీడియా కు తెలిపారు.

## జాతీయ స్థాయి ఖేలో ఇండియా అండర్ 13 పుట్ బాల్ విభాగంలో గుర్రంపోడు మోడల్ స్కూల్ విద్యార్థిని ఎంపిక






**గుర్రంపోడు :జనవరి 20** :ఖేలో ఇండియా అండర్ 13 ఫుట్బాల్ సెలక్షన్ లో గుర్రం పోడు మోడల్ స్కూల్ విద్యార్థిని కురుమళ్ళ అరుణ జ్యోతి (గ్రామం తానేదారిపల్లి జువ్వి గూడెం) ఎంపిక కావడం జరిగింది. ఇట్టి సెలక్షన్స్ అదిలాబాద్ జిల్లా మంచిర్యాల మండలంలో నిర్వహించిన ఖేలో ఇండియా సెలక్షన్లో అరుణ జ్యోతి స్టేట్ బెస్ట్ ప్లేయర్ (10,000రూ) అవార్డు గెలుచుకోవడం జరిగిందని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జి.రాగిణి మేడం తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.రాగిణి ,పీడీ .జి.సత్య నారా యణ,పిదయాల్ ప్రకాష్ ,పాఠశాల ఉపాధ్యాయిని-ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డైరీ, క్యాలెండర్ అవిష్కరించిన శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు

**తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం**



**కాగజ్ నగర్ :, జనవరి 20 :** కాగజ్నగర్ డైరీ మరియు క్యాలెండర్ లను శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు తన నివాసంలో ఆవిష్కరణ చేశారు. ఇట్టి సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సాధక బాధకాలను తెలుసుకున్నారు. మరియు ఈ మధ్యకాలంలో రిటైర్ అయినటువంటి విశ్రాంత ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లింపుల గురించి తెలుసుకొని, వచ్చే శాసనసభ సమావేశాలలో ప్రస్తావిస్తానని తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు యం.జయదేవ అబ్రహం కార్యదర్శి యం.శివ ప్రసాద్ పైడి అంకయ్య, బి.నర్సయ్య, షేక్ మహబూబ్, ఎ.ఎస్. ఆర్. మూర్తి, కె.నరసయ్య, డి. ఇస్తారు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ దండే విఠల్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరికలు





**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా : జనవరి 20,** కౌటాల మండలంలోని ముత్త%శీ%పేట్ లో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అబివృద్ధి పనులకు ఆకర్షితులై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ సమక్షంలో మాజీ ఎంపీటీసీ రవి దంపతులు బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్సీ పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. వారితో పాటు గ్రామ యువకులు పెద్ద మనుషులు సుమారు 150 మంది వరకు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ పేదప్రజల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని త్వరలోనే రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు జారీ చేస్తుందని అన్నారు. ముత్తనపేట్ లో నెలకొన్న పలు సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో కౌటాల మాజీ ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్ చింతలమేపల్లి మాజీ ఎంపీపీ డుబ్బుల నానయ్య,టిపిసిసి సభ్యులు, అర్షాద్ హుస్సేన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ శ్రీవర్ధన్,పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


## ఆర్టీఐ నిఘా న్యూస్ ప్రచురించిన వార్తకు స్పందించి రక్షిత మంచినీటి ట్యాంక్ శుభ్రపరిచిన సిబ్బంది



**మధిర మున్సిపాలిటీ జనవరి 20,** :జనవరి 19వ తారీఖున సోషల్ మీడియాలో మధిర బంజారా కాలనీలో వాటర్ ట్యాంక్ పరిశుభ్రంగా లేదని, సుమారు 90 రోజుల క్రితం శుభ్రపరిచారని, ఇప్పుడు ట్యాంక్ నుండి వచ్చే నీళ్లు శుభ్రంగా లేవని, తాగటానికి వాడుకుంటానికి ఇబ్బందిగా ఉందని, మధిర 19వ వార్డులోని బంజారా కాలనీలో ఉన్న ప్రజలు ఆవేదన మేరకు ఆర్టిఐ నిఘా న్యూస్ దినపత్రికలో ప్రచురించడం జరిగింది.

ఈ వార్తకు స్పందించిన సంబంధిత అధికారులు వారి సిబ్బందిచే వాటర్ ట్యాంకును శుభ్రపరిచారు. తమ సమస్యను అధికారి వద్దకు తీసుకువెళ్లి పరిష్కరించిన ఆర్టిఐ నిఘా న్యూస్ వారికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# 5 సంవత్సరాల నుండి పింఛన్ కోసం ఎదురుచూస్తున్న వికలాంగుడు దివాకర్






**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :జనవరి 20** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం చింతల మానేపల్లి మండలంలోని రెన్వెళ్ళి జీపీ లో దివాకర్ అను వృద్ధుడు గత 5సంవత్సరాలనుండి పింఛను కోసం సదరంసర్టిఫికెట్ కార్యదర్శికి ఇస్తే ఇంత వరకు వస్తది అంటూ కాలయాపన చేసారు. ఎప్పుడు అడిగిన మీ పింఛను వస్తది అంటూ మాయమాటలు చెప్పి మాకు ఇంతవరకు పింఛన్ రావడం లేదు అని ఎంపీడీఓ కు, స్థానిక నాయకులకు చెప్పిన పట్టించుకోవడం లేదని,మేము నిరుపేదవాళ్ళం,పూరి గుడిసెలో నివసిస్తున్న కూలీ నాలి పనులు చేసుకుంటూ జీవనోపాధి గడుపు చున్నాము. ఐనా మమ్ములను ఏ నాయకులు పట్టించుకోవడం లేదని, రెక్కడితే డొక్కడని పరిస్థితి అని మా కుటుంబం 2కుమారులు, ఒక కూతురు, కూతురు పెండ్లి ఐనది 3చిన్న పిల్లలూన్నారని,కానీ దురదస్టవాస్తూ భర్త చనిపోయినందున మా కుటుంబాలో ఉంటుందినని కుటుంబికులు ఆవేదన వ్యక్తం చేసారు. వృద్ధుడు నడవలేని, పనులకు వెళ్లలేని పరిస్థితిలో ఉన్నారని వాపోయారు. అధికారుల చుట్టూ తిరిగి విసిగిపోయి మీడియాకు వారి గోడు వినిపించారు. కార్యదర్శికి చరవాణి ద్వారా వివరణ కోరగా అందుబాటులో లేరు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ఎదురుచూస్తున్నా పింఛను మంజూరు చేయాలనీ అధికారులను వేడుకుంటున్నారు.

# కుమారుడి జ్ఞాపకార్థం పాఠశాలకు కళావేదికను నిర్మించిన తల్లిదండ్రులు

**ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 1లక్ష 15వేలతో కళావేదిక నిర్మాణం, 150 మంది విద్యార్థులకు భోజన ప్లేట్లు అందజేత**



**చెన్నారావుపేట: 20 జనవరి** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కసరబోయిన కట్టయ్య-రమాదేవి కుమారుడు నాగరాజు సంవత్సరం క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించారు. కుమారుడి జ్ఞాపకార్థం తల్లిదండ్రులు 1లక్ష 15 వేల విలువైన కళావేదికను పాఠశాలలో నిర్మించారు. అలాగే 150 మంది విద్యార్థులకు భోజన ప్లేట్లు అందజేశారు. పాఠశాల విద్యార్థుల కళానైపుణ్యాన్ని పెంపొందించే విధంగా పాఠశాలలో కళావేదికను నిర్మించి తల్లిదండ్రులు కసరబోయిన కట్టయ్య-రమాదేవి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కళావేదిక నిర్మాణం కొరకు కలాం ఫౌండేషన్ అధ్యక్ష-కార్యదర్శులు బాషు మియా, పరికి మధుకర్ ఇతర సభ్యుల కోరిక మేరకు తమ కుమారుడి జ్ఞాపకాలు చిరకాలం నిలిచిపోవాలని, విద్యార్థులకు ఉపయోగపడాలనే సదుద్దేశంతో కట్టయ్య రమ దంపతులు కుమారుని కోల్పోయిన బాధలో కూడా మనో నిబ్బరంగావేదిక నిర్మించి ఇవ్వడం చిరస్మరణీయమని హెచ్ఎం తేజావత్ జయ ప్రశంసించారు. యువత రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా వాహనాలు నడపాలని, వందలాది మంది విద్యార్థులకు ఉపయోగపడే విధంగా సేవా భావంతో తల్లిదండ్రులు వేదిక నిర్మించడం అందరికీ ఆదర్శప్రాయమని ఉప్పరపల్లి గ్రామ కార్యదర్శి కృష్ణంరాజు తెలిపారు. కళా వేదిక ప్రారంభ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చింతకింది సుజాత, గ్రామ కార్యదర్శి కృష్ణంరాజు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ రెడ్డి, కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు బాషు మియా, పరికి మధుకర్, పోగుల అశోక్, బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు పులి దేవేందర్, కసరబోయిన నాగరాజు కుటుంబ సభ్యులు అఖిల, లచ్చుమ్మ,రమ, బంధుమిత్రులు, గ్రామస్తులు, యువజన సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులు, మద్యానికి బానిసై లింగాపురం గ్రామానికి చెందిన రత్నాకర్ అనే యువకుడు ఆత్మహత్య



**చెన్నారావుపేట: 20 జనవరి** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,లింగాపురం గ్రామానికి చెందిన ఓరుగంటి రత్నాకర్ (30సం.) ఆర్థిక ఇబ్బందులు, మద్యానికి బానిసై ఆత్మహత్యకు పాల్పడ్డారు. మద్యానికి బానిసై నిత్యం తాగుతు ఒడడంతో కుటుంబ సభ్యులు డిసెంబర్ 30న మందలించగా ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన తల్లిదండ్రులు ఎంజీఎంలో సుమారు 20 రోజులపాటు చికిత్సను అందిం చారు. సోమవారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తల్లిదండ్రులు తెలిపారు. మృతుడి తండ్రి కుమారస్వామి ఫిర్యాదు మేరకు చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# సీటు బెల్టు గురించి అవగాహన కల్పిస్తున్న ఏఎంవిఐ ఎం డి ఫరూక్



**పాల్వంచ:జనవరి 20,** :సోమవారం రోజు రవాణా శాఖ చెక్‌పోస్ట్‌లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి, డ్రైవర్లకు సీట్ బెల్ట్ గురించి అవగాహన కల్పించారు. డ్రైవర్లు తప్పనిసరిగా సీటు బెల్ట్ ధరించాలని సలహా ఇచ్చారు. చాలా ప్రమాదాలు సీటు బెల్ట్ ధరించకపోవడం వల్ల ప్రాణాంతకం అవుతున్నాయి. డ్రైవర్ సీటు బెల్ట్ ధరించకపోతే ఎయిర్ బెలూన్ తెరవబడదు. అవగాహన నిమిత్తం వాహనాలపై సీటు బెల్టుల స్టిక్కర్లను అతికించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ ఎండీ ఫరూక్, కానిస్టేబుల్ రాజశేఖర్ పాల్గొన్నారు.

# జంగు బాయి దీక్ష స్వీకరించిన ఆసిఫాబాద్ ఎంఎల్ఏ కోవ లక్ష్మి

**ఆదివాసుల ఆరాధ్య దైవం జంగు బాయి**



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :జనవరి 20** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం లోని జాంగం గ్రామంలోని దేవాలయంలో జంగు బాయి మాల ( దీక్ష ) స్వీకరించిన ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవ లక్ష్మి. ఈ సంగర్భంగా వారు మాటా ్లడుతూ ప్రతి సంవత్సరం పుష్య మాసంలో వచ్చే ఆదివాసుల ఆరాధ్య దైవం, అతి పవిత్ర మైన జంగో లింగో దీక్ష అని అన్నారు, ఈ దీక్ష స్వీకరించిన వారు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవనం కొనసాగిస్తున్నారు అని అన్నారు. చెడు మార్గంలో నడవకుండా అందరూ భక్తి మార్గంలో నడవాలని సూచించారు. జంగో లింగో దేవతల ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో జంగో లింగో ఘాన్ సంస్థాన్ పీఠాధిపతి భాగవంత్రావు, జంగు బాయి దీక్ష స్వీకరించిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమం ఉన్నత పాఠశాల (బాలికలు) తనిఖీ చేసిన

**జాతీయ మానవ హక్కుల షెడ్యూల్ తెగల చీఫ్ ఆత్రం లింగో రావు**



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :, జనవరి 20** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూరు మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ ఉన్నత బాలికలు పాఠశాలలో తనిఖీ చేసి పాఠశాల లోని సమస్య లను విద్యార్థుల ను డైట్ మెనూ, టీచర్స్ అవైలబలిటి గురించి తెలుసుకున్నారు,అందులో భాగంగా వారు కాంపౌండ్ వాల్ హైట్ పెంచుట ,క్రీడా మైదానం, సోలార్ వాటర్ హీటర్ సమస్య లను తెలియచేసారు. వాటిపై స్పందిస్తూ పై అధికారుల దృష్టికి ,తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. వారితో పాటు పెంచికాలపేట రాయి సెంటర్ సర్ మేడి పోర్తేటి ప్రభాకర్, బెజ్జుర్ రాయి మేడి సడ్మేక రమేష్, రాయి సెంటర్ సభ్యులు ప్రశాంత్ , సత్యవన్, గణేష్, శ్రీహరి,సత్యం తదితరులు పాల్గొన్నారు.

# మనసులు గెలుచుకున్న రోహిత్.. నువ్వు గ్రేట్ బాస్

వాంఖడే స్టేడియం 50 ఇయర్స్ సెలబ్రేషన్స్ గ్రాండ్‌గా జరిగాయి. ఈ కార్యక్రమానికి లెజెండ్స్ సునీల్ గవాస్కర్, సచిన్ టెండూల్కర్, దయానా ఎడుల్జీతో పాటు టీమిండియా మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి తదితరులు అటెండ్ అయ్యారు. ఈ ఈవెంట్‌లో ప్రత్యేకంగా పోస్టల్ స్టాంప్‌ను రిలీజ్ చేశారు. గవాస్కర్ డ్యాన్స్ పెర్ఫార్మెన్స్‌తో అలరించాడు. ఈ ప్రోగ్రామ్‌కు భారత జట్టు ప్రస్తుత సారథి రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ అజింక్యా రహానె కూడా హాజరయ్యారు. ఆద్యంతం ఆకట్టుకున్న ఈ కార్యక్రమంలో ఒక్క పనితో రోహిత్ అందరి హృదయాలు గెలుచుకున్నాడు. దాన్ని చూసిన వారంతా.. నువ్వు గ్రేట్ బాస్ అని మెచ్చుకుంటున్నారు. అదేంటో ఇప్పుడు చూద్దాం..




రవిశాస్త్రి పిలిచినా..!వాంఖడే స్టేడియం వార్షికోత్సవాల ముగింపు వేడుకల సమయంలో స్టేజ్ మీద దిగ్గజ క్రికెటర్లంతా కూర్చున్నారు. ఆ గ్రౌండ్‌తో తమకు ఉన్న అనుబంధాన్ని అందరితో పంచుకున్నారు. అయితే సభా వేదిక మీద అతిథులు కూర్చునే సమయంలో ఓ అనూహ్య ఘటన చోటుచేసుకుంది. స్టేజ్‌పై కుర్చీలను కాస్త దూరంగా మూడు వైపులా వేశారు. రోహిత్ అక్కడికి వచ్చేసరికి సచిన్, గవాస్కర్, ఎడుల్జీ, రవిశాస్త్రి కూర్చొని ఉన్నారు. సభా వేదిక మీదకు వస్తున్న హిట్‌మ్యాన్‌ను చూసి తన పక్కన ఉన్న సీట్లోకి రావాల్సిందిగా రవిశాస్త్రి సూచించాడు.నీ మనసు బంగారం!రవిశాస్త్రి సూచించిన చోట రోహిత్ కూర్చోలేదు. స్టేజ్ మధ్యలో రెండు కుర్చీలు ఖాళీగా ఉండటంతో అక్కడ కూర్చుందాం పదా అంటూ రవిశాస్త్రిని అతడు తీసుకెళ్లాడు. రవిశాస్త్రిని మధ్యలో కూర్చోబెట్టి పక్కన హిట్‌మ్యాన్ కూర్చున్నాడు. ఇది చూసిన నెటిజన్స్.. రోహిత్ మనసు బంగారం అని మెచ్చుకుంటున్నారు. తాను స్టార్‌ని, టీమిండియా కెప్టెన్ అనే విషయాన్ని పక్కనపెట్టేసి.. మాజీ కోచ్‌ను మధ్యలో కూర్చోబెట్టడం, ప్రశంసిస్తున్నారు.

# కెప్టెన్‌గా రిషబ్ పంత్.. ఈసారి కప్పు కొట్టేలా ఉన్నారే

టీమిండియా డాషింగ్ బ్యాట్స్‌మన్, వికెట్ కీపర్ రిషబ్ పంత్ అనుకున్నది సాధించాడు. కెప్టెన్సీపై కన్నేసిన పించ్ హిట్టర్... దాన్ని దక్కించుకున్నాడు. బరిలోకి సారథిగానే దిగాలని అనుకున్న పంత్.. అదే చేసి చూపించాడు. ఆ జట్టు తనకు ఉద్వాసన పలకడంతో.. పట్టుదలతో ఉన్న పంత్ ఎట్టకేలకు కెప్టెన్సీ దక్కించుకొని సంతోషంలో మునిగిపోయాడు. మరి.. పంత్‌కు కెప్టెన్సీ ఎలా దక్కింది? ఏ టీమ్‌కు అతడు సారథిగా నియమితుడయ్యాడు? అతడి నెక్స్ట్ టార్గెట్ ఏంటి? అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం..



రాహుల్ అటు.. పంత్ ఇటు..!ఐపీఎల్‌లో లక్నో సూపర్ జియాంట్స్ నూతన సారథిగా పంత్ నియామకం అయ్యాడు. ఐపీఎల్-2025లో లక్నోను కెప్టెన్‌గా ముందుండి నడిపించనున్నాడీ పించ్ హిట్టర్. ఈ విషయాన్ని ఆ ఫ్రాంచైజీ అధికారికంగా ప్రకటించింది. స్టైలిష్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ప్లేస్‌లో కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకోనున్నాడు పంత్. గతేడాది ఆఖర్లో జరిగిన మెగా ఆక్షన్‌కు ముందు అటు ఢిల్లీ క్యాపిటల్స్ రిషబ్‌ను వదులుకుంది. ఇటు లక్నో టీమ్ నుంచి రాహుల్ బయటకు వచ్చాడు. వేలంలో రాహుల్ ఢిల్లీకి వెళ్లగా.. పంత్‌ను రూ.27 కోట్ల ఊహించని ధర చెల్లించి ఎల్ఎస్‌జీ సొంతం చేసుకుంది.అతడే బెస్ట్ కెప్టెన్!మెగా వేలం ముగిసి చాన్నాళ్లు కావొస్తున్నా కొత్త కెప్టెన్ ఎవరనేది లక్నో ప్రకటించలేదు. అదే సమయంలో ఆ పోస్ట్ కోసం జట్టులోని సీనియర్ బ్యాటర్ నికోలస్ పూరన్ పేరు బాగా వినిపించింది. దీంతో అసలు ఏం జరుగుతోందో ఎవరికీ అర్థం కాలేదు. ఈ సస్పెన్స్‌కు తెరదించుతూ పంత్ తమ కొత్త కెప్టెన్ అని తాజాగా ప్రకటించింది లక్నో యాజమాన్యం. ఈ సందర్భంగా ఆ టీమ్ ఓనర్ సంజీవ్ గోయెంకా మాట్లాడుతూ.. పంత్ పుట్టుకతోనే లీడర్ అని మెచ్చుకున్నాడు. ఐపీఎల్‌లో బెస్ట్ కెప్టెన్‌గా అతడు కెరీర్‌ను ముగిస్తాడని జోస్యం పలికాడు. ఒకవైపు పంత్‌కు కెప్టెన్సీ, మరోవైపు ఓనర్ మాటలు, అటు టీమ్ కూడా బలంగా ఉండటంతో లక్నో ఈసారి కప్పుపై కర్చీఫ్ వేసినట్లు కనిపిస్తోందని నెటిజన్స్ అంటున్నారు.

# బుమ్రాకు సారీ చెప్పిన స్టార్ సింగర్.. కావాలని చేయలేదంటూ..



క్రిస్ మార్టిన్.. ఈ పేరు చెబితే సంగీత ప్రపంచం షేక్ అవుతుంది. కోల్డ్ ప్లే బ్యాండ్‌లో పాటలు పాడుతూ పాప్ వరల్డ్‌ను ఒక ఊపు ఊపుతున్నాడీ మార్టిన్. అతడికి దేశ విదేశాల్లో కోట్లాది మంది అభిమానులు ఉన్నారు. భారత్‌లోనూ ఈ పాప్ సింగర్‌కు భారీ ఫ్యాన్‌బేస్ ఉంది. అందుకే ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో కాన్సర్ట్ నిర్వహించాడు. రెండ్రోజుల పాటు అద్భుతమైన పాటలతో మ్యూజిక్ లవర్స్‌ను రంజింపజేశాడు. అయితే మార్టిన్ కాన్సర్ట్‌ను మధ్యలోనే ఆపేయాల్సిన పరిస్థితి ఎదురైంది. దీనికి టీమిండియా పేసుగుర్రం జస్‌ప్రీత్ బుమ్రానే కారణం. అతడికి సారీ చెప్పేందుకు కొంతసేపు కాన్సర్ట్‌కు బ్రేక్ ఇచ్చాడు మార్టిన్. అసలేం జరిగింది? క్షమాపణలు ఎందుకు చెప్పాడు? అనేది ఇప్పుడు చూద్దాం..ముంబైలో కోల్డ్ ప్లే బ్యాండ్ నెక్స్ట్ లెవల్‌లో సందడి చేసింది. శనివారంతో పాటు ఆదివారం కూడా సింగర్లు హల్‌చల్ చేశారు. ఈ సందర్భంగా ఫ్యాన్స్‌లో మరింత జోష్ నింపేందుకు స్టేజ్ వెనుక జస్‌ప్రీత్ బుమ్రా ఉన్నాడని.. అతడు బౌలింగ్ చేసేందుకు కొద్దిసేపు ఆపక తప్పదని మార్టిన్ అన్నాడు. అయితే అది నిజం కాదంటూ బుమ్రాకు సారీ చెప్పాడు. 'ఇది సీరియస్ విషయం. శనివారం నాడు షో టైమ్‌లో బుమ్రా అడిగాడని నేను చెప్పింది నిజం కాదు. అబద్ధం చెప్పినందుకు సారీ. దీనిపై అతడు సీరియస్ అయ్యాడు. తన పేరును మా షోలో వాడుకోవడం కరెక్ట్ కాదన్నాడు. కాబట్టి వరల్డ్ బెస్ట్ బౌలర్‌ను మేం గౌరవిస్తాం' అని క్రిస్ మార్టిన్ చెప్పుకొచ్చాడు.ఎంతో ఇష్టం!బుమ్రా అంటే మాకెంతో ఇష్టం.. అతడి కోసం ఈ వీడియో ప్లే చేస్తున్నామంటూ.. గతేడాది ఇంగ్లండ్‌తో టెస్ట్‌లో బ్యాటర్ ఓలీ పోప్‌ను అతడు క్లీన్‌బౌల్డ్ చేసిన క్లిప్‌ను ప్రదర్శించాడు క్రిస్ మార్టిన్. బుమ్రా పేరును జోక్ కోసం వాడినందుకు, అబద్ధం చెప్పినందుకు అతడు సారీ చెప్పాడు. అయితే బుమ్రా బౌలింగ్ వీడియోతో అతడికి రెస్పెక్ట్ ఇవ్వడం, అందుకోసం కాన్సర్ట్‌ను ఆపడం హైలైట్ అనే చెప్పాలి. బహుశా ఓ పాప్ మ్యూజిక్ కాన్సర్ట్‌లో బౌలింగ్ వీడియో ప్రదర్శించడం ఇదే తొలిసారి కావొచ్చు అని ఇది చూసిన నెటిజన్స్ చేస్తున్నారు.

# నాతో ఆడుకున్నాడు.. మనోడు అని నమ్మితే వేధించాడు: సచిన్

16 నవంబర్, 2013.. ఈ తేదీని భారత క్రికెట్ అభిమానులు ఎప్పటికీ మర్చిపోరు. 24 ఏళ్ల పాటు టీమిండియా బ్యాటింగ్ భారాన్ని మోసిన మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ జెంటిల్మన్ గేమ్ నుంచి నిష్క్రమించిన రోజు అది. వాంఖడే స్టేడియంలో సొంత అభిమానుల మధ్య వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్‌తో అతడు క్రికెట్‌కు గుడ్‌బై చెప్పేశాడు. సచిన్ చివరి ఇన్నింగ్స్, అతడికి ప్రత్యర్థి జట్టు గాడ్ ఆఫ్ ఆనర్ ఇవ్వడం, భారత ఆటగాళ్లు తమ భుజాలపై సచిన్‌ను మోస్తూ వెళ్లడం, సచిన్ పిచ్‌ను ముద్దాడటం, అభిమానులు.. సచిన్.. సచిన్ అంటూ ఎమోషనలైన మూమెంట్స్ ఇంకా ఫ్యాన్స్ కళ్ల ముందే కదలాడుతున్నాయి. అయితే ఆ రోజు ఓ ఘటన తనను చాలా ఇబ్బంది పెట్టిందన్నాడు క్రికెట్ దేవుడు. అదేంటో ఇప్పుడు చూద్దాం..విండీస్‌కు ఫేవర్!కెరీర్ లాస్ట్ టెస్ట్‌ను తాను ఎప్పటికీ మర్చిపోలేనని అన్నాడు సచిన్. తన తల్లి సమక్షంలో ఆడటం ఎప్పటికీ గుర్తుండిపోతుందన్నాడు. ఆ క్షణాలు మళ్లీ రావన్నాడు. అయితే ఆ మ్యాచ్‌లో కెమెరామెన్ తనను తీవ్రంగా ఇబ్బంది పెట్టాడని తెలిపాడు మాస్టర్ బ్లాస్టర్. అతడు తన ఎమోషన్స్‌తో ఆడుకున్నాడని చెప్పుకొచ్చాడు. మ్యాచ్ జరుగుతోంది మన



దగ్గర కాబట్టి కెమెరామెన్ మనోడు అని నమ్మితే.. అతడు ప్రత్యర్థి విండీస్‌కు ఫేవర్‌గా వర్క్ చేసినట్లు అనిపించిందన్నాడు.డిస్టర్బ్ అయ్యా!'నా ఆఖరి మ్యాచ్‌లో నేను బ్యాటింగ్‌కు దిగే టైమ్‌లో భావోద్వేగానికి గురయ్యా. వెస్టిండీస్ జట్టు నన్ను చాలా గౌరవించింది. స్టేడియంలోని ప్రేక్షకులు హర్షధ్వానాలతో స్వాగతించారు. అయితే కెమెరామెన్ మాత్రం నా ఎమోషన్స్‌తో ఆడుకున్నాడు. చివరి ఓవర్‌కు ముందు అతడు మా అమ్మతో పాటు అంజలి,చూపించాడు.

## చాలా బాధపడ్డాను.. నిరాశ చెందాను..! ఐపీఎల్‌కు దూరవడంపై ఉమేష్ యాదవ్ వ్యాఖ్యలు..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 ఎడిషన్‌కు సంబంధించిన మెగా వేలం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ వేలంలో ఆటగాళ్ల కోసం ఫ్రాంచైజీలు పోటీపడి మరీ కోట్లాది రూపాయలు ఖర్చు చేశాయి. అయితే, టీమిండియా ఫాస్ట్ బౌలర్ ఉమేష్ యాదవ్ కొనుగోలు చేసేందుకు మాత్రం ఆసక్తి చూపలేదు. ఈ క్రమంలో సీనియర్ ఆవేదన వ్యక్తం చేశాడు. వేలంలో ఫ్రాంచైజీలు కొనుగోలు చేయకపోవడంతో తాను చాలా బాధపడ్డానని.. నిరాశ చెందానని ఉమేష్ పేర్కొన్నాడు. ఉమేష్ ఐపీఎల్‌లో ఇప్పటి వరకు నాలుగు జట్ల తరపున బరిలోకి దిగాడు. ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు. కోల్‌కతా నైట్ రైడర్జ్, గుజరాత్ టైటన్స్ తరపున ప్రాతినిథ్యం వహించిన విషయం తెలిసిందే.అయితే, స్పోర్ట్స్ ఛానెల్‌తో ఉమేశ్ మాట్లాడుతూ ఐపీఎల్‌లో తాను 15 సంవత్సరాలుగా ఆడుతున్నానని తెలిపాడు. ఈ ఐపీఎల్ తనకు చాలా షాకింగ్ ఉందని చెప్పాడు. తాను ఎందుకు అబద్ధం చెప్పాలని.. ఈ విషయంలో తనకు బాధగా ఉందని పేర్కొన్నాడు. దాదాపు 150 ఐపీఎల్ మ్యాచులు ఆడిన తర్వాత జట్టులో




స్థానం లభించకపోతే ఏ ఆటగాడికైనా షాకింగ్‌గా ఉంటుందని చెప్పాడు. అయితే, అది ఫ్రాంచైజీ, వారి వ్యూహాలపై ఆధారపడి ఉంటుందన్న ఉమేష్.. వేలంలో తన పేరు ఆలస్యంగా రావడం.. డబ్బు లేకపోవడం వల్ల ఏదో విధంగా తాను ఐపీఎల్‌కు దూరమయ్యాయని చెప్పాడు.తాను చాలా నిరాశ, కలత చెందానన్న ఉమేష్.. ఎవరి నిర్ణయాన్ని మార్చలేనని వాపోయాడు. ఉమేష్ యాదవ్ ఐపీఎల్‌లో గత 15 సీజన్స్‌లో పాల్గొన్నాడు. ఇందులో 148 మ్యాచులు ఆడిన ఫాస్ట్ బౌలర్ 144 వికెట్లు పడగొట్టాడు.

ఇక రిటైర్మెంట్‌పై స్పందిస్తూ.. తాను 140 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేయలేనప్పుడు రిటైర్ అవుతానని ప్రకటించాడు. అప్పటి వరకు బౌలింగ్ చేస్తుంటానని.. ఈ విషయం ఎవరికీ చెప్పాల్సిన అవసరం లేదని తెలిపాడు. ఉమేష్ టీమిండియా తరఫున 57 టెస్టులు, 75 వన్డేలు, 9 టీ20 ఆడాడు. టెస్టుల్లో 170 వికెట్లు, వన్డేల్లో 106, టీ20ల్లో 12 వికెట్లు తీశాడు. ఇక ఉమేష్ యాదవ్ జూన్ 2023లో ఆస్ట్రేలియాతో జరిగిన ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో టీమిండియా తరఫున చివరి మ్యాచ్ ఆడాడు.

## లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్‌గా రిషబ్ పంత్.. ప్రకటించిన సంజీవ్ గొయెంకా



ఐపీఎల్‌లో లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్‌గా భారత జట్టు స్టార్ వికెట్ కీపర్, బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ నియామకమయ్యాడు. ఈ విషయాన్ని ఫ్రాంచైజీ ఓనర్ సంజీవ్ గొయెంకా వెల్లడించారు. రాబోయే ఐపీఎల్‌లో పంత్ అంత్య విజయవంతమైన కెప్టెన్‌గా నిలుస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు గొయెంకా. ఇటీవల జెడ్డా వేదికగా జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో లక్నో జట్టు రూ.27కోట్లు పోసి కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. ఐపీఎల్-2025 సీజన్ ఈ ఏడాది మార్చి చివరి వారంలో మొదలుకానున్నది. ఈ సీజన్‌కు రిషబ్ పంత్‌ను జట్టు యాజమాన్యం నియమించింది. గత సీజన్ వరకు లక్నో జట్టు కెప్టెన్‌గా కేఎల్ రాహుల్ కొనసాగాడు. లక్నో కేఎల్ రాహుల్‌ను రిటైన్ చేసుకునేందుకు ఆసక్తి చూపలేదు. ఇక రిషబ్ పంత్ గతంలో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో కొనసాగిన విషయం తెలిసిందే.రిషబ్ పంత్ ఢిల్లీకి 2016 నుంచి ప్రాతినిథ్యం వహిస్తూ వచ్చాడు. 110 మ్యాచ్‌ల్లో 35.31 సగటుతో 3,284 పరు గులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, 18 అర్ధ సెంచరీలు ఉన్నాయి. పంత్ 2021లో ఢిల్లీ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. అదే సీజన్‌లో జట్టును ప్లేఆఫ్ వరకు చేర్చాడు.2025 సీజ న్ కోసం మెగా వేలానికి ముందు, లక్నో నికోలస్ పూరన్, మయాంక్ యాదవ్, రవి బిష్ణోయ్, మొహ్సిన్ ఖాన్, ఆయుష్ బడోనిని రీటెన్ చేసుకుంది. గత సీజన్ లక్నోకు ఏమాత్రం కలి సిరాలేదు. 14 మ్యాచ్‌ల్లో ఏడు విజయాలు, ఏడు ఓటములతో 14 పాయింట్లతో ఏడో స్థానంలో నిలిచింది.


## ఎంపీ ప్రియా సరోజ్‌ను పెళ్లి చేసుకోనున్న క్రికెటర్ రింకూ సింగ్.. ధ్రువీకరించిన ప్రియ తండ్రి

**జౌనపుర్:** టీ20 స్పెషలిస్టు హిట్టర్, క్రికెటర్ రింకూ సింగ్ .. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ప్రియా సరోజ్ పెళ్లి చేసుకోనున్నాడు. ఈ ఇద్దరి మధ్య రిలేషన్ ఉన్నట్లు ఇటీవల వార్తలు గుప్పుమన్న విషయం తెలిసిందే. అయితే రింకూ, ప్రియా మ్యారేజ్ గురించి ఇప్పుడు క్లారిటీ వచ్చేసింది. ప్రియా సరోజ్ తండ్రి, ప్రస్తుతం కేరాకట్ నియోజకవర్గ ఎమ్మెల్యే అయిన తుఫానీ సరోజ్ ఆ డౌట్స్ క్లియర్ చేశాడు. రింకూ సింగ్ కుటుంబసభ్యులతో ప్రియా పెళ్లి గురించి మాట్లాడినట్లు తుఫానీ సరోజ్ తెలిపారు. ఓ వార్తా సంస్థతో ఈ విషయాన్ని ఆయన వెల్లడించాడు. రింకూ, ప్రియా పెళ్లి గురించి అలీఘడ్‌లో రెండు కుటుంబాల మధ్య అర్థవంతమైన చర్చలు జరిగినట్లు చెప్పారు. ఇరు కుటుంబాలు పెళ్లికి అంగీకరించినట్లు తుఫానీ సరోజ్ తెలిపారు.ఇప్పటి వరకు రింకూ, ప్రియా మధ్య ఉంగరాలు మార్చుకోవడం కానీ, ప్రీ-వెడ్డింగ్ సెర్మనీ జరగలేదన్నారు. ప్రియా స్నేహితురాలి తండ్రి ఓ క్రికెటర్ అని, ఆయన ద్వారా రింకూతో ప్రియాకు పరిచయం ఏర్పడినట్లు తెలిసిందన్నారు. అయితే ఏడాది నుంచి ప్రియా, రింకూ మధ్య స్నేహం ఉన్నట్లు చెప్పారు. ఇద్దరూ ఒకర్ని ఒకరు ఇష్టపడ్డారని, అయితే కుటుంబ పెద్దల దీవెన కోసం ఎదురుచూవారని, ఈ పెళ్లి కోసం ఇరు కుటుంబాలు అంగీకరించినట్లు తుఫానీ



సరోజ్ తెలిపారు. శీతాకాల పార్లమెంట్ సమావేశాలు ముగిసిన తర్వాత రింకూ, ప్రియా ఎంగేజ్మెంట్, పెళ్లి తేదీలు వెల్లడించనున్నట్లు ఆయన చెప్పారు. లక్నోలో ఎంగేజ్మెంట్ జరగనున్నట్లు తెలిపారు.జనవరి 22వ తేదీ నుంచి ఇంగ్లండ్‌తో జరగనున్న టీ20 సిరీస్‌లో రింకూ సింగ్ ఆడనున్నారు. ఆ తర్వాత అతను ఐపీఎల్ ఆడనున్నాడు. అలీఘడ్‌లోని ఓజోన్ సిటీలో ఉన్న రింకూ సింగ్ ఇంట్లో పెళ్లి ముచ్చట్లు జరిగినట్లు తెలుస్తోంది. రెండు కుటుంబాలు బహుమతులు ఇచ్చిపుచ్చుకున్నాయి. వారణాసి సమీపంలోని కర్కియాన్ గ్రామంలో ప్రియా సరోజ్ నివాసం ఉన్నది. సమాజ్‌వాదీ పార్టీలో ఎన్నో ఏళ్లుగా ఉన్నారు. జౌనపుర్ జిల్లాలోని మచిలీషెహర్ నియోజకవర్గం నుంచి ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

## నీరజ్ చోప్రా పెళ్లాడిన హిమానీ మోర్ ఎవరు? ఆమె ప్రత్యేకతలేంటో తెలుసా?



**న్యూఢిల్లీ:** ఒలింపిక్ మెడలిస్టు, జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా.. ఆదివారం పెళ్లి చేసుకున్నాడు. హిమానీ మోర్ అనే అమ్మాయిని అతను పెళ్లాడాడు. హిమాచల్ ప్రదేశ్‌లో చాలా సాదాసీదాగా కేవలం 50 మంది అతిథుల సమక్షంలో నిరాడంబరంగా పెళ్లి వేడుక నిర్వహించారు. తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా ఒలింపిక్ స్టార్ నీరజ్ తన మ్యారేజ్ విషయాన్ని చెప్పాడు. పెళ్లి పీతలపై కూర్చున్న ఫోటోను పోస్టు చేసి అందర్నీ స్టన్ చేశాడు. నీరజ్ చోప్రా భార్య పేరు హిమానీ మోర్. ఆమె గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం.

హిమానీ మోర్ వయసు 25 ఏళ్లు. ఆమె టెన్నిస్ క్రీడాకారిణి. సోనిపట్ ఆమె సొంతూరు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# షూటింగ్‌లో ప్రమాదం.. అర్జున్ కపూర్, రకుల్ ప్రీత్ సింగ్ భర్తకి గాయాలు

బాలీవుడ్ నటుడు అర్జున్ కపూర్ నిర్మాత రకుల్ ప్రీత్ సింగ్ భర్త జాకీ భగ్నానీషూటింగ్‌లో ప్రమాదం జరిగింది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ ఆలస్యంగా వెల్లడించింది.అర్జున్ కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మేరే హస్బెండ్‌కి బీవీ'. ఈ సినిమాను రకుల్ ప్రీత్ సింగ్ భర్త జాకీ భగ్నానీ నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుపుకుంటుండగా.. షూటింగ్‌లో సెట్ పైకప్పు కూలిపోవడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో అర్జున్ కపూర్‌తో పాటు నిర్మాత జాకీ భగ్నానీకి గాయలు అయినట్లు





సమాచారం.
ఈ ప్రమాదంపై ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయిస్ అధ్యక్షుడు తివారీ స్పందిస్తూ షూటింగ్‌లో సెట్ పైకప్పు కూలిపోవడంతో ఈ ఘటన జరిగినట్లు వెల్లడించాడు. ఈ ఘటన జరిగి రెండు రోజులు అయ్యిందని.. అదృష్టవశాత్తూ, ఎవరూ తీవ్రంగా గాయపడలేదని తెలిపాడు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చూసుకుంటామని భద్రతా కారణాల దృష్ట్యా ప్రస్తుతం ఆ ప్రదేశంలో షూటింగ్‌ను నిలిపివేసినట్లు తివారీ తెలిపాడు.

# మూవీ చూడండి.. ఆ తర్వాత మీరే తేల్చుకోండి..! పంజాబ్‌లో 'ఎమర్జెనీ' నిషేధంపై కంగనా స్పందన..!

బాటీవుడ్ క్వీన్ కంగనా రనౌత్ నటించిన చిత్రం ఎమర్జెన్సీ ప్రస్తుతం ఈ మూవీ ఈ నెల 17న విడుదల కాగా.. దేశవ్యాప్తంగా థియేటర్లలో ప్రదర్శితమవుతోంది. ఈ మూవీ మాత్రం పంజాబ్ బ్యాన్ చేశారు. ఎమర్జెన్సీ మూవీలో పంజాబ్‌లో నిషేధించడంపై కంగనా రనౌత్ స్పందించింది. పంజాబ్‌లో సినిమా విడుదలకాకపోవడంపై విచారం వ్యక్తం చేసింది. ఇన్‌స్టాగ్రామ్ వేదిక ఓ వీడియోను పోస్ట్ చేసింది. సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షకులను కృతజ్ఞతలు తెలిపింది. జీ స్టూడియోతో పాటు సినిమాలో నటించిన ప్రతి ఒక్కరి పేరిట ధన్యవాదాలు చెప్పింది. తనపై ప్రేమను చూపడంతో పాటు గౌరవం ఇచ్చారని.. చెప్పేందుకు తనకు మాటలు రావడం లేదని చెప్పుకొచ్చింది.అయితే, తన హృదయంలో కొంత బాధ ఉందని.. నా సినిమాలు పంజాబ్‌లో ఎక్కువగా ఆడుతాయని ఇండస్ట్రీలో టాక్ ఉందని కంగనా పేర్కొంది. పంజాబ్‌లో బ్యాన్ చేయగా.. కెనడా, బ్రిటన్‌లోనూ సినిమా ప్రదర్శనను అడ్డుకున్న నేపథ్యంలో స్పందిస్తూ.. కొందరు కావాలనే ఈ పని చేస్తున్నారని విమర్శించింది. తన సినిమా ఆలోచనలను దేశంపై తనకున్న అనుబంధాన్ని ప్రతిబింబిస్తుందని.. ఈ సినిమా మనల్ని ఏకం చేస్తుందా? విభజిస్తుందా? అనేది మూవీ చూసిన తర్వాతనే నిర్ణయించుకోవాలని కోరింది. ఇంతకన్నా తానేమీ చెప్పనని జై






హింద్.. ధన్యవాదాలు అంటూ ఇన్‌స్టా వీడియోలో ముగించింది.'ఎమర్జెన్సీ' చిత్రంలో కంగనా రనౌత్ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పాత్రను పోషించింది. ఈ మూవీకి డైరెక్టర్‌గానూ వ్యవహరించింది. దాదాపు రూ.25కోట్లతో బడ్జెట్ తెరకెక్కించగా.. ఇప్పటి వరకు ఈ మూవీకి రూ.10.45కోట్లు కలెక్షన్ వచ్చాయి. పంజాబ్‌లో పలువురు కాంగ్రెస్ నేతలు, రైతు సంఘాల నేతలు, సిక్కు మతాలకు చెందిన నేతలు కంగనా రనౌత్ సినిమాకు వ్యతిరేకంగా ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. దేశంలో సోదరభావాన్ని దెబ్బతీసేలా చిత్రం ఉందని ఆరోపించారు. 1984 నాటి సిక్కు మత చరిత్రను వక్రీకరించే రీతిలో 'ఎమర్జెన్సీ' మూవీని చిత్రీకరించారని శిరోమణి గురుద్వారా ఆరోపించింది.

# నా భార్యకు అన్ని పాస్‌వర్డ్‌లు తెలుసు.. వెంకటేశ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్

టాలీవుడ్‌లో సక్సెస్ రేట్ ఎక్కువగా ఉన్న సీనియర్ హీరోల్లో టాప్‌లో ఉంటాడు వెంకటేశ్ . తనదైన మ్యానరిజంతో వినోదాన్ని పంచే వెంకీ ఇటీవలే సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో తెరకెక్కిన ఈ మూవీలో ఐశ్వర్యా రాజేశ్, మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించాడు. భార్య, మాజీ ప్రియురాలి మధ్య చిక్కుకున్న భర్త పాత్రలో నటించాడు వెంకటేశ్. ఇందులో వెంకీ చెప్పే డైలాగ్స్ చాలా మంది ఫ్యామిలీ ఆడియెన్స్‌కు బాగా కనెక్ట్ అవుతున్నాయి.తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెంకటేశ్‌ను ఆసక్తికర ప్రశ్న అడిగింది యాంకర్ సుమ. మీ భార్యకు మీ మొబైల్ పాస్‌వర్డ్‌లు, ఇతర పాస్‌వర్డ్‌లు తెలుసా..? అని వెంకీని అడిగింది సుమ. దీనికి వెంకీ ఏ మాత్రం తడబడకుండా నా భార్యకు నా మొబైల్‌తోపాటు అన్ని ఖాతాలో పాస్‌వర్డ్‌లు తెలుసు. ఈ విషయంలో నేను చాలా పారదర్శకంగా ఉంటా. ఆమెకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చేశానంటూ చెప్పుకొచ్చాడు. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం సంక్రాంతి బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. కేవలం 6 రోజుల్లోనే రూ.100 కోట్ల షేర్‌ను రాబట్టి వెంకీ కెరీర్‌లో నయా బెంచ్ మార్క్ క్రియేట్ చేసింది.



# అమితాబ్ బచ్చన్ బిజినెస్ ప్లాన్ అదిరింది.. అపార్ట్‌మెంట్‌ను ఎంత లాభానికి అమ్మాడో తెలుసా..?

బాలీవుడ్ స్టార్ యాక్టర్ అమితాబ్ బచ్చన్ ఓ వైపు సినిమాలు చేస్తూనే.. మరోవైపు బిజినెస్‌లో కూడా తనదైన స్ట్రాటజీతో ముందుకెళ్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తుంటారని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా తన అపార్ట్‌మెంట్‌ను భారీ మొత్తానికి అమ్మి మంచి లాభాలు గడించి వార్తల్లో నిలిచాడు బిగ్ బీ. బిగ్ బీ గత జనవరిలో ముంబైలోని ఓషివారా ప్రాంతంలోని తన అపార్ట్‌మెంట్‌ను విక్రయించగా.. తన పెట్టుబడిలో భారీగా అప్రిషియేషన్ పొందారు. అమితాబ్ బచ్చన్ 2021లో ఈ డూప్లెక్స్ అపార్ట్‌మెంట్‌ను రూ.31 కోట్లకు కొనుగోలు చేసి.. ఇప్పుడు దాన్ని రూ.83 కోట్లకు విక్రయించాడు.ముంబైలోని రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ



స్క్వేర్ యార్డ్స్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ పత్రాలతో సహా ఈ వివరాలను పొందుపరిచింది. ఒషివారా పశ్చిమ ముంబై సమీపంలోని లోఖండ్‌వాలా కాంప్లెక్స్ లొకేషన్‌లో ఈ అపార్ట్‌మెంట్ ఉంది. ది అట్లాంటిస్ ఏరియాలో క్రిస్టల్ గ్రూప్ అభివృద్ధి చేసిన ఈ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌లో 4,5,6 బీహెచ్‌కే అపార్ట్‌మెంట్స్ ఉన్నాయి. ఐజీఆర్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ ప్రకారం ఈ డూప్లెక్స్ అపార్ట్ మెంట్‌ను 5,704 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించారు. ఇందులో 5,185.62 చదరపు అడుగులు కార్పెట్ ఏరియా, ఆరు కారు పార్కింగ్ స్థలాన్ని కలిగి ఉంది.ఈ అపార్ట్‌మెంట్ లావాదేవీలకు స్టాంప్ డ్యూటీ పేమెంట్ రూ.4.98 కోట్లుకాగా.. రిజిస్ట్రేషన్ ఛార్జీలు రూ.30 వేలుగా పేర్కొన్నారు.

# హోస్ట్‌గా 11 సీజన్లు.. బిగ్ బాస్ షోకి గుడ్ బై చెప్పిన కన్నడ స్టార్ హీరో



హాలీవుడ్ షో బిగ్ బ్రదర్ మాతృకగా వచ్చిన బుల్లితెర రియాలిటీ షో బిగ్ బాస్ ఇండియా అంతటా ఫ్యాన్స్ ఉన్న సంగతి తెలిసిందే. తెలుగు, హిందీలోనే కాకుండా తమిళం, కన్నడలోను ఈ షో టాప్ రియాలిటీ షోలలో ఒకటిగా నిలిచింది. అయితే కన్నడ బిగ్ బాస్ షోకి సంబంధించి హోస్ట్‌గా చేస్తున్న స్టార్ హీరో కిచ్చా సుదీప్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. ఈ షోకి తాను ఇకపై హోస్ట్‌గా చేయనని వెల్లడించాడు. ఈ సందర్భంగా ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు.కన్నడలో బిగ్‌బాస్ షో స్టార్ట్ అయినప్పటి నుంచి హోస్ట్‌గా కిచ్చా సుదీప్ ఉన్నాడు. 2013లో ఈ షో స్టార్ట్ అవ్వగా.. ఇప్పటివరకు 11 సీజన్‌లు విజయవంతంగా కంప్లీట్ చేసుకుంది. ఇందులో 11 సీజన్‌లకు సుదీప్ హోస్ట్‌గా వ్యవహరించి ప్రేక్షకులను అలరించాడు. అయితే ఈ స్టార్ నటుడు తాజాగా కన్నడ బిగ్ బాస్‌కి దూరమవుతున్నట్లు ప్రకటించాడు."గత 11 సీజన్ల నుంచి నేను ఇష్టంతో పాటు ఎంజాయ్ చేసిన కార్యక్రమం బిగ్‌బాస్. ఈ షోకి హోస్ట్‌గా చేసిన నాపై మీరు చూపించిన ప్రేమకి ధన్యవాదాలు. త్వరలో జరుగనున్న ఫినాలేతో బిగ్ బాస్‌తో నా ప్రయాణం ముగుస్తుంది. వ్యాఖ్యతగా నా శక్తి మేరకు మీ అందరినీ ఎంటర్‌టైన్ చేశానని ఆశిస్తున్నాను. ఇది మరపురాని ప్రయాణం, నాకు సాధ్యమైనంతవరకూ ఉన్నతంగా దీనిని కొనసాగించా. నాకు ఈ అవకాశాన్ని ఇచ్చిన కలర్స్ కన్నడ టీవీకి వారికి ధన్యవాదాలు. ప్రేమతో మీ కే" అంటూ రాసుకోచ్చాడు సుదీప్.

## మరో భాషలో నాగచైతన్య-సాయిపల్లవి తండేల్.. ఇక నిర్మాతలకు కాసులే..!



టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య - సాయిపల్లవి కాంబోలో సినిమా వస్తుందంటే క్రేజ్ ఎలా ఉంటుందో తెలిసిందే. ఇప్పటికే లవ్ స్టోరీతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ఈ స్టార్ యాక్టర్లు ప్రస్తుతం తండేల్ నటిస్తున్నారు. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రం చందూ మొండేటి డైరెక్షన్‌లో తెరకెక్కుతోంది. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు.ఈ మూవీ తెలుగు, తమిళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. అయితే తాజాగా మరో క్రేజీ నిర్ణయాన్ని తీసుకున్నారన్న వార్త ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. తండేల్ మలయాళం వెర్షన్‌ను రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తుండగా.. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన కూడా ఉండబోతుందట. సాయిపల్లవికి మలయాళంలో సూపర్ క్రేజ్ ఉంటుందని తెలిసిందే. ఒకవేళ ఇదే నిజమైతే తండేల్ లేదు.

# చిరంజీవి అడిగితే కథ లేదన్నాడు.. వెంకీ అట్లూరి సినిమాపై నిర్మాత నాగవంశీ



కథను నమ్మి సినిమాలు చేసే టాలీవుడ్ డైరెక్టర్ల జాబితాలో టాప్‌లో ఉంటాడు వెంకీ అట్లూరి. గతేడాది లక్కీ భాస్కర్ సినిమాతో పాన్ ఇండియా బాక్సాఫీస్‌ను షేక్ చేశాడు. సినిమా సినిమాకు ప్రేక్షకులకు ఇంప్రెస్ చేస్తూ ఫ్యాన్ బేస్ అంతకంతకూ పెంచేసుకుంటున్నాడు. ఇదిలా ఉంటే వెంకీ అట్లూరి మెగాస్టార్ చిరంజీవి సినిమా చేయబోతున్నాడని ఇప్పటికే ఇండస్ట్రీ సర్కిల్‌లో వార్తలు రౌండప్ చేస్తున్నాయని తెలిసిందే. ఇప్పటికే విశ్వంభరను పూర్తి చేసే పనిలో ఉన్న చిరు.. మరోవైపు శ్రీకాంత్ ఓదెల సినిమాకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడు.వెంకీ అట్లూరి -చిరంజీవి సినిమాపై ఆసక్తికర కామెంట్స్ చేసి వార్తల్లో నిలిచాడు నిర్మాత నాగవంశీ. ఓ ఇంటర్వ్యూలో ఈ ప్రాజెక్ట్ గురించి నాగవంశీ మాట్లాడుతూ.. అవును చిరంజీవి వెంకీ అట్లూరితో మాట్లాడారు. కానీ మనం సినిమా తీస్తే ప్రేక్షకులను సంతృప్తి పరచాలి. అందుకు తగ్గ నా దగ్గర లేదని వెంకీ అట్లూరి అన్నాడు. ఏడాదిలో కథ రెడీ చేసి మీ దగ్గరికొస్తానని చిరంజీవికి వెంకీ అట్లూరి చెప్పొచ్చాడన్నాడు నాగవంశీ. ఈ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. వెంకీ-చిరు సినిమా అప్‌డేట్ రావాలంటే ఖచ్చితంగా మరో ఏడాది పట్టొచ్చని నాగవంశీ కామెంట్స్ హింట్ ఇచ్చేస్తున్నాయి.ఇక సోషియో ఫాంటసీ నేపథ్యంలో వస్తోన్న విశ్వంభర చిత్రానికి బింబిసార ఫేం వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్నాడు.

# చిక్కుల్లో రిషబ్ షెట్టి 'కాంతార' మూవీ టీమ్.. కేసు నమోదు!



రిషబ్ షెట్టి నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం 'కాంతార' చిత్రం చిక్కుల్లో చిక్కుకుంది. ఈ సినిమాకు ప్రీక్వెల్ వస్తున్న విషయం తెలిసిందే. కాంతారకు ముందు ఏం జరిగిందనే కథాశంతో ఈ సినిమా రాబోతుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా.. కర్ణాటకలోని అటవీ ప్రాంతాల్లో ఈ సినిమాను షూట్ చేస్తున్నారు.అయితే అడవిలో షూటింగ్ చేయడం వలన అటవీ ప్రాంతం నాశనం అవుతుందని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ మూవీ షూటింగ్‌కి గ్రామ శివార్లలోని ఖాళీ మైదానాల్లో ప్రభుత్వం అనుమతినివ్వగా.. చిత్రబృందం మాత్రం అక్రమంగా అడవిలోకి వెళ్లి షూట్ చేస్తుందని తెలిపారు. అంతేగాకుండా.. ఈ సినిమా షూటింగ్ కోసం పేలుడు పదార్థాలు ఉపయోగిస్తున్నారని దీనివలన అడవిలో ఉన్న పక్షులతో పాటు మూగజీవాలు భయాందోళనకి గురవతున్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అలాగే ఈ షూటింగ్ వలన పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. అయితే ఈ విషయంలోనే గ్రామస్థులకు చిత్రబృందంకి గొడవ జరుగుగా.. గ్రామానికి చెందిన ఓ యువకుడిపై చిత్ర బృందం దాడి చేసిందని తెలిపారు. దీంతో స్థానిక గ్రామస్థులంతా యెసలూరు పోలీస్ స్టేషన్ కాంతార చిత్రబృందంపై కేసు నమోదు చేశారు

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861